దీపావళి కానుకగా
మహిళల సేవలో
దీపం-2

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 90 | విజయవాడ, శనివారం 2 నవంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 2 November 2024 | Rs

దీపావళి కానుకగా
మహిళల సేవలో
దీపం-2

సూపర్ 6

సంవత్సరానికి
3 సిలిండర్లు
ఉచితం

అక్టోబర్ 29వ తేదీ నుంచి గ్యాస్ బుకింగ్ ప్రారంభం

బుకింగ్ కన్ఫర్మ్ అయ్యాక పట్టణాల్లో 24 గంటలు, గ్రామాల్లో 48 గంటల్లో సిలిండర్ డెలివరీ అవుతుంది

గ్యాస్ సిలిండర్ ధరను లబ్ధిదారులు డెలివరీ సమయంలో చెల్లిస్తే.. ఆ సొమ్మును 48 గంటల్లో తిరిగి వారి బ్యాంక్ అకౌంట్‌లో జమ చేస్తారు

ప్రభుత్వానికి ఏటా సుమారు రూ. 2,684 కోట్ల ఖర్చు. ఐదేళ్లలో రూ. 13,423 కోట్లు.

లబ్ధిదారులు మార్చి 31, 2025లోపు ఎప్పుడైనా బుకింగ్ చేసుకుని మొదటి ఉచిత సిలిండర్ పొందవచ్చు.
5 నెలల సమయం ఉన్నందున లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా
టోల్ ఫ్రీ నెంబర్
1967కు
ఫోన్ చేయండి. లేదా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజావేదిక)
లేదా గ్రామ/ వార్డు సచివాలయాలలో సంప్రదించండి.

శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా డ్రగ్స్ సీజ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు శుక్రవారం భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా బ్యాంకాక్ నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికులను తనిఖీ చేయగా వారి వద్ద 7.096 కిలోల హైడ్రోఫోలిక్ వీడ్‌ను గుర్తించారు. దాని విలువ సుమారు రూ.ఏడు కోట్లకు పైగానే ఉంటుందని డిఆర్ఐ అధికారులు తెలిపారు. ఇరువురిపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐదుగురు పోలీసులకు మెడల్స్

- కేంద్ర హోం శాఖ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో
సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతియేటా కేంద్ర హోంశాఖ ప్రకటించే జాతీయ అవార్డుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు, తెలంగాణకు చెందిన 26 మంది పోలీస్ సిబ్బందిని మెడల్స్ వరించాయి. 2024 సంవత్సరానికి గాను దేశ వ్యాప్తంగా 463 మంది పోలీస్ సిబ్బందికి 'కేంద్ర గృహ మంత్రి దక్షతా పదక్' అవార్డులను కేంద్ర హోంశాఖ గురువారం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారితోపాటు తెలంగాణ, అస్సాం, బీహార్, చత్తీస్‌గఢ్, అరుణాచల్ ప్రదేశ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఇతర రాష్ట్రాలకు చెందిన పోలీస్ సిబ్బంది ఉన్నారు. తేదీల వారీగా... స్పెషల్ ఆపరేషన్లు, దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్, ఇతర విభాగాల్లో ప్రతిభ చూపిన వారిని ఇందుకు ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎస్‌పిలు ఎన్.శ్రీదేవి రావు, కె.కృష్ణ ప్రసన్న, డిఎస్‌పి యు.శ్రీనివాసరావు, ఆర్ఐ టి.జాన్ జోసఫ్, హెడ్ కానిస్టేబుల్ టి. స్టాన్లీలకు ఈ పతకాలను కేంద్రం ప్రకటించింది.

ఎపిలో రూ.3,815 కోట్ల జిఎస్‌టి వసూళ్లు

- తెలంగాణలో రూ.5,211 కోట్లు వసూలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో
ఆంధ్రప్రదేశ్‌లో రూ.3,815 కోట్లు, తెలంగాణలో రూ.5,211 కోట్లు జిఎస్‌టి వసూలైంది. ఈ మేరకు శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. 2024 అక్టోబర్ నెలకు సంబంధించి దేశవ్యాప్తంగా రూ.1,42,251 కోట్లు జిఎస్‌టి వసూలైందని, గతేడాది అక్టోబర్‌లో రూ.1,28,582 కోట్లు వసూలయ్యాయని తెలిపింది. ఈ ఏడాది ఏకంగా 10.63 శాతం వసూళ్లు పెరిగాయని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో గతేడాది అక్టోబర్ రూ.3,493 కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది అక్టోబర్‌లో రూ.3,815 కోట్లు పెరిగిందని, పెరుగుదల 12 శాతం నమోదైందని తెలిపింది. తెలంగాణలో గతేడాది అక్టోబర్‌లో రూ.4,868 కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది అక్టోబర్‌లో రూ.5,211 కోట్లు వసూలైందని, పెరుగుదల 7 శాతం నమోదైందని పేర్కొంది.

ఎపికి రూ.19,171 కోట్లు...తెలంగాణకు రూ.25,306 కోట్లు

ఈ ఏడాది అక్టోబర్ వరకు ఎస్‌జిఎస్‌టి నిధులు ఆంధ్రప్రదేశ్ రూ.19,171 కోట్లు ఇచ్చినట్లు, తెలంగాణకు రూ.25,306 కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఏపికి గతేడాది అక్టోబర్ వరకు రూ.18,488 కోట్లు ఎస్‌జిఎస్‌టి నిధులు ఇవ్వగా, ఈ ఏడాది నాలుగు శాతం నిధులు పెరిగాయి. తెలంగాణలకు గతేడాది అక్టోబర్ వరకు రూ.23,478 కోట్లు ఇవ్వగా, ఈ ఏడాది ఎనిమిది శాతం నిధులు పెరిగాయి.

క్లాసెన్‌కు రూ.23 కోట్లు

- వేలంలోకి పంత్, రాహుల్, అయ్యర్
- ఐపిఎల్ రిటెన్షన్ ఆటగాళ్ల జాబితా విడుదల

ముంబయి : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ ఆటగాళ్ల వేలానికి ముందు.. పది ఫ్రాంచైజీలు తమవద్ద ఉన్న ఆటగాళ్ల జాబితాను సమర్పించాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌లు కీలక ఆటగాళ్లను అట్టిపెట్టుకోగా.. ఇతర ఫ్రాంచైజీలు ఆశ్చర్యకర నిర్ణయాలు తీసుకున్నాయి.

రిటెన్షన్ జాబితా సమర్పించేందుకు గడువు అక్టోబర్ 31న ముగిసింది. అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు, దక్కించుకున్న ధర వివరాలను బిసిసిఐ శుక్రవారం విడుదల చేసింది. సఫారీ స్టార్ హెన్రిచ్ క్లాసెన్ రూ.23 కోట్లతో రిటెన్షన్ ధరలో రికార్డు నెలకొల్పగా.. విరాట్ కోహ్లి రూ.21 కోట్లతో తర్వాతి స్థానంలో ఉన్నాడు. ముంబయి ఇండియన్స్‌లో జస్‌ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్య, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య వంటి మేటి ఆటగాళ్లు ఉన్నప్పటికీ ఎవరికీ రూ.20 కోట్ల మార్క్ దక్కలేదు. ఎం.ఎస్ ధోని అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా రూ.4కోట్లకు చెన్నై సూపర్‌కింగ్స్ జాబితాలో నిలిచాడు. రిషబ్ పంత్, కెఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌లు ఈ ఏడాది వేలంలోకి రానున్నారు. ఐపీఎల్‌లో నిలకడగా రాణించిన తెలుగు తేజాలు తిలక్ వర్మ, నితీశ్ కుమార్‌లు రిటెన్షన్ జాబితాలో నిలువటం విశేషం. తిలక్ వర్మను రూ.8 కోట్లకు ముంబయి ఇండియన్స్ నిలుపుకోగా.. నితీశ్ కుమార్ రెడ్డిని రూ.6 కోట్లతో సన్‌రైజర్స్ హైదరాబాద్ అట్టిపెట్టుకుంది.

కెఎల్ రాహుల్‌ను వదులుకున్న లక్నో సూపర్‌జెయింట్స్ విండీస్ వికెట్ కీపర్ బ్యాటర్ నికోలస్ పూరన్ కోసం రూ.21 కోట్లు వెచ్చించటం గమనార్హం.

ఆడబిడ్డలను కించపరిస్తే ఊరుకోం

- సోషల్ మీడియా పోస్టులపై మోనిటరింగ్
- ఉచిత గ్యాస్ దీపం-2 కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్న పవన్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి
ఆడబిడ్డలను కించపరిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోబోమని, ఆడపిల్లలపై ఇష్టానురంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ఉచిత గ్యాస్ దీపం-2 పథకాన్ని ఆయన ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలో శుక్రవారం ప్రారంభించారు. ముందుగా గ్రామంలో కొండపై ఉన్న నరసింహాస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతియేటా డిఎస్‌సి ఇస్తామన్నారు. వైసిపి చేసిన దోపిడీ కారణంగా అనేక ఇబ్బందులు తలెత్తాయన్నారు. రోడ్లపై గుంతలకు తట్టుకోలేక కారు దిగి నడిచానని తెలిపారు. గుంతలు పూడ్చడానికి అధికారులకు ఏమిటి ఇబ్బందని ప్రశ్నించారు. వైసిపిని ప్రజలు తరిమికొట్టినా, కేవలం 11 సీట్లకు పరిమితమైనా వారి నోళ్లు ఆగడం లేదన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మాది మంచి ప్రభుత్వమేగానీ మెతక ప్రభుత్వం కాదన్నారు. సోషల్ మీడియాలో ఆడబిడ్డలను ఇబ్బందులు పెట్టేవిధంగా పోస్టులు పెడుతున్నారని, ఆడ పిల్లల భద్రత విషయంలో ఏమాత్రం తేడా వచ్చినా తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆలయాల భూపరిరక్షణ చేస్తామన్నారు. అన్ని మతాలను గౌరవిస్తానని, తన మతాన్ని ఆరాధిస్తానని తెలిపారు. సనాతన ధర్మాన్ని కాపాడటానికి జనసేనలో నరసింహ వారాహి గణం విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రూ.4.50 కోట్లు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు.

షర్మిలాకు రక్షణ కల్పిస్తాం

జగన్ సోదరి షర్మిల తన ప్రాణాలకు రక్షణ కావాలని, అదనంగా సెక్యూరిటీ పెంచాలని అడిగారని తెలిపారు. ఆమెకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానిదని పవన్ అన్నారు. షర్మిల తమపై రాజకీయ విమర్శలు చేసినా రక్షణ కల్పిస్తామని పేర్కొన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావుపై కేసు కొట్టివేత

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు కోర్టు వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా నేతలు కోట కళ్యాణ్, పి.వి.ఆంజనేయులు

ప్రజాశక్తి - తిరువూరు
నల్లి తెగులు వల్ల నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం చీమలపాడు సెంటర్‌లో రెండున్నరేళ్ల క్రితం ఆందోళన చేసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతోపాటు మరికొంత మంది పార్టీ నేతలపై పోలీసులు పెట్టిన కేసును కోర్టు కొట్టివేసింది. తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జరుగుతున్న ఈ కేసు విచారణకు శుక్రవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కల్యాణ్, పి.వి.ఆంజనేయులుతోపాటు 11 మంది హాజరయ్యారు. న్యాయం జరగనప్పుడు ప్రజలు న్యాయం కోసం ఆందోళన చేస్తే ప్రభుత్వాలు కేసులు బనాయించడం సరికాదని న్యాయవాది మేకల నాగేంద్రప్రసాద్ చేసిన వాదనలకు న్యాయమూర్తి ఏకీభవిస్తూ కేసు కొట్టి వేస్తూ తీర్పునిచ్చారు. 2022 జనవరి 4న మిర్చి రైతులను ఆదుకోవాలని చేసిన ఉద్యమ ఫలితంగా తెగుళ్లతో నష్టపోయిన రాష్ట్రంలోని వందలాది మంది రైతులకు నష్టపరిహారం వచ్చిందని సిపిఎం నాయకులు చెరుకు వీరా రెడ్డి, జెట్టి వెంకటేశ్వరరావు, పానెం ఆనందరావు, వి.నాగరా జు, చాట్ల సుధాకర్, మద్దిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పేర్కొన్నారు.

11న ఒంగోలులో ఎల్ఐసిఏఓఐ రాష్ట్ర కౌన్సిల్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్
'ఎల్ఐసిని కాపాడాలి, ఏజెంట్లను రక్షించాలి' అనే నినాదంతో ఏర్పడిన ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసిఏఓఐ) రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను ఈ నెల 11, 12న ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు యూనియన్ నెల్లూరు డివిజన్ అధ్యక్షులు బెజవాడ శివయ్య తెలిపారు. ఒంగోలు సిఐటియు జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో శివయ్య మాట్లాడుతూ... ఇటీవల కేంద్ర ప్రభుత్వం, ఐఆర్‌డిఐ ఇన్సూరెన్స్ రంగంలో అనేక మార్పులను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఈ మార్పులతో ఎల్ఐసికి, ఏజెంట్లకు అనేక నష్టాలు జరుగుతాయని పేర్కొన్నారు. వీటికి వ్యతిరేకంగా, ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన కార్యాచరణను రూపొందించడం కోసం ఈ నెల 11, 12న రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను ఒంగోలులో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశాల నిర్వహణకు ఏజెంట్లు, ఎల్ఐసి సిబ్బంది, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, పాలసీదారులు, శ్రేయోభిలాషులు, దాతలు వారి వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, యూనియన్ సీనియర్ నాయకులు కె.బాలచంద్రం, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకట్రావు, బ్రాంచ్ నాయకులు బి. వెంకట రమణయ్య, యం.తిరుపతినాయుడు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటో జర్నలిజం దినోత్సవ వేడుకలు

న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు నుండి అవార్డును అందుకుంటున్న ప్రజాశక్తి ఫొటో గ్రాఫర్ రాము

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్
విజయవాడలో ప్రపంచ ఫొటో జర్నలిజం దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బందరురోడ్డులోని బాలోత్సవ భవన్‌లో ప్రపంచ ఫొటో జర్నలిజం దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి సౌజన్యంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రాఫిక్ కౌన్సిల్ ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎపి సర్వోన్నత న్యాయస్థానం గౌరవ న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్స్ కార్యక్రమానికి రావడం ఇది రెండవసారి అని అన్నారు. వరదల ఫొటోలు చూస్తుంటే గతంలో తమ కుటుంబం వరద బాధితులుగా ఉన్న సంఘటన గుర్తుకు వస్తుందని తెలిపారు. పండుగలు, తిరునాళ్లు, ఉత్సవాలు ఫొటోల వలన సుమారు 30 సంవత్సరాల క్రితం జరిగిన స్మృతులను నెమరువేసు కున్నారు. ఈ ప్రాంతంలో ప్రపంచంలోనే రెండో వేదికగా జరుగుతున్న ప్రపంచ ఫొటో జర్నలిజం దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి ఫొటో గ్రాఫర్లకు మనోధైర్యాన్ని ఇచ్చి ప్రోత్సహిం చేలా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎవరి వృత్తిలో వారు నైపుణ్యం సాధించి విజయం దిశగా ప్రయాణించి తమ గమ్యాన్ని సాధించాలని సూచించారు. ఈ ఎగ్జిబిషన్‌లో వంద మంది పాల్గొనగా, 38 మంది అవార్డు గ్రహీతలుగా నిలిచారు. మొదటి, ద్వితీయ, తృతీయ అవార్డులు, మెమోరియల్ అవార్డులు కూడా అందజేశారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవం ఏమైంది ?

- దశాబ్దాల తరబడి నవంబరు 1న నిర్వహణ
- విభజన అనంతరం జూన్ 2
- ప్రస్తుతం ప్రస్తావన చేయని ప్రభుత్వం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని పాలకులు గందరగోళంలో పడేశారు. ఎప్పుడు జరుపుకోవాలనే విషయంలో వేర్వేరు తేదీలు ప్రకటిస్తూ, నిర్వహిస్తూ అసలు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు రోజు ఏదీ అని ప్రశ్నించుకునేలా పరిస్థితిని మార్చేశారు. తాజాగా నవంబర్ ఒకటిన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఎటువంటి కార్యక్రమం నిర్వహించకపోగా ఎక్కడా ఈ విషయాన్ని ప్రస్తావించలేదు. అయితే, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాత్రం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయితే ప్రభుత్వం తరపున డిసెంబరు 15న పొట్టిశ్రీరాములు వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై ఇటీవల క్యాబినెట్లోనూ చర్చ జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నంత వరకూ నవంబరు 1న అవతరణ దినోత్సవం అధికారికంగా నిర్వహించేవారు. 2014 తరువాత తెలంగాణా, ఎపి విభజన అనంతరం జూన్ రెండున రాష్ట్ర ఏర్పాటుగా ప్రకటించి అప్పటి నుండి వారం రోజులపాటు సంకల్పదీక్షలు చేపట్టారు. విభజిత రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడు బెంజిసర్కిల్ వేదికంగా కార్యక్రమాలు చేపట్టారు. దాన్నే ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నవంబరు ఒకటినే జరపాలని నిర్ణయించి దానికి అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టారు. పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించే కార్యక్రమాన్ని ఆయన క్యాంపు కార్యాలయంలోనే నిర్వహించారు. ఈ పదేళ్లలో రాష్ట్ర అవతరణ అంశాన్ని అటు తెలుగుదేశం, ఇటు వైసిపి రెండు పార్టీలూ గందరగోళంలో పడేశాయి. ప్రస్తుతం మరలా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అందరూ నవంబరు ఒకటిన రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకుంటారనే చర్చ జరుగుతున్న సమయంలో అసలు ప్రస్తావనే లేకుండా పోయింది. పాఠ్య పుస్తకాల్లో రాష్ట్ర అవతరణను ప్రత్యేక పాఠ్యాంశంగా చదువుకున్న వారికి ప్రస్తుతం అవతరణ ఎప్పుడు అనేది అర్థం కాకుండా పోయింది. రాష్ట్ర అవతరణపై ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది. దీనిపై తేదీల్లో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో డిసెంబర్ 15న పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా అధికారికంగా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై ఒకరిద్దరు మంత్రులు అడగ్గా ప్రస్తుతం దాని ప్రస్తావన వద్దని, డిసెంబర్ 15న వర్ధంతిని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

రాజధానిలో సామాజిక ప్రభావ నివేదిక తయారీ కోసం
నేడు సిఆర్‌డిఏ కన్సల్టేషన్ వర్కుషాపు

- ప్రపంచబ్యాంకు అప్పు కోసం నివేదిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
అమరావతి రాజధాని నిర్మాణం కోసం ప్రపంచబ్యాంకు అప్పు తీసుకుంటున్న సిఆర్‌డిఏ దానికి అవసరమైన సామాజిక ప్రభావ నివేదిక తయారీ కోసం కన్సల్టేషన్ వర్కుసాపును తుళ్లూరులోని ఓ కళ్యాణమండపంలో శనివారం సిఆర్‌డిఏ ఆధ్వర్యాన నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణం కోసం పొలాలు తీసుకున్నందున నిర్మాణాలు జరిగితే వచ్చే మార్పుల ప్రభావం ఎలా ఉంటుందనే అంశాలపై ప్రపంచబ్యాంకుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. గతంలో సర్వే చేసి ప్రపంచ బ్యాంకుకు నివేదిక ఇచ్చినా అప్పు ఇచ్చే సమయానికి ప్రభుత్వం మారడం, అంతకుముందే రైతులు కొంతమంది తమ అభ్యంతరాలను ప్రపంచబ్యాంకుకు పంపించడంతో, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఏడుసార్లు వచ్చి విచారణలు జరిపిన విషయం తెలిసిందే. 2019లో ప్రభుత్వం మారడం, అమరావతి తమ ప్రాధాన్యత కాదని కేంద్రం నుండి నివేదిక పంపించడంతో వరల్డ్ బ్యాంకు తన నిధుల కేటాయింపు ప్రతిపాదనలను విరమించుకుంది. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మరలా నిధుల కోసం ప్రపంచ బ్యాంకుకు ప్రతిపాదనలు పంపించారు. నిధులు ఇచ్చేందుకు అంగీకరించినా బ్యాంకు నిబంధనల ప్రకారం సామాజిక ప్రభావ సర్వే నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. అప్పటి నివేదికలన్నీ పక్కనపెట్టినందున కొత్తగా నివేదిక ఇవ్వాలని బ్యాంకు ప్రతినిధులు సూచించారు.

దీంతో సిఆర్‌డిఏ కమిషనర్ ఆధ్వర్యాన శరవేగంగా సామాజిక ప్రభావ సర్వే నివేదికను తయారు చేసేందుకు సిద్ధమయ్యారు. దీనిలో భాగంగా అమరావతి సమగ్ర సదుపాయాలు అభివృద్ధి ప్రాజెక్టు(ఎఎస్ఐఐడిపి) కోసం సామాజిక నిర్వహణ, రీసెటిల్‌మెంట్ పాలసీ, పర్యావరణ ప్రభావ అధ్యయనం, నిర్వహణ ప్రణాళిక, పునర్నిర్మాణ ప్రణాళిక వంటి అంశాలపై అభిప్రాయాలు సేకరించనున్నారు. సదుపాయాల కల్పనతోపాటు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపైనా నివేదిక కోరడంతో గ్రీనరీ ఏర్పాటు, సోలార్ విద్యుత్ వినియోగం, విద్యుత్ వాహనాల వాడకం వంటి అంశాలన్నిటిపైనా ఒక నివేదికను తయారు చేయాల్సి ఉంది. నిర్మాణాల సమయంలో వచ్చే కాలుష్యం, ఈ ప్రాంతంలో పరిస్థితులు మారిన తరువాత జరిగే పరిణామాలు తదితర అంశాలపైనా నివేదిక తయారు చేయనున్నారు.

కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

ఆదుకోవాలని పట్టు రైతుల ఆందోళన

- పట్టు పరిశ్రమ కార్యాలయానికి తాళం

ప్రజాశక్తి - గొల్లప్రోలు (కాకినాడ జిల్లా)
పట్టు గుడ్డు కాయ కట్టడం లేదని, నాసిరకం గుడ్డు వల్ల నష్టపోయిన తమను ఆదుకోవాలని పట్టు రైతులు శుక్రవారం ఆందోళన చేశారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలులో పట్టు పరిశ్రమ కార్యాలయానికి తాళాలు వేసి నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయం ఎదుట వంటా వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు ఓరిగంటి శివ నానాజీ మాట్లాడుతూ.. కర్ణాటకలోని రామ్న గర్స్ట్రల్ సెల్కార్డ్ సరఫరా చేసిన గుడ్డు గూడు కట్టడం లేదని తెలిపారు. దీనివల్ల రైతులు సుమారు కోటి రూపాయలకుపైగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకం గుడ్లు సరఫరా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి పరిహారాన్ని వారి నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. మల్బరీ ప్లాంటేషన్ సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలని, కకూన్ ఇన్సెంటివ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు రమేష్ మాట్లాడుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందించినా పట్టించుకోకపోవడంతో పట్టు పరిశ్రమ కార్యాలయానికి తాళాలు వేసినట్లు తెలిపారు. రైతులతో సెరికల్చర్ ఆఫీసర్ గీతారాణి, ఎస్ఐ రామకృష్ణ మాట్లాడారు. సోమవారం కలెక్టర్ సమక్షంలో సైంటిస్టులను పిలిపించి కకున్ ఇన్సెంటివ్‌కు సిఫార్సు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

సిపిఎం సీనియర్ నేత గణపతి కన్నుమూత

ప్రజాశక్తి-కావలి

సిపిఎం సీనియర్ నేత చిమటా గణపతి (87) వయోభారంతో మృతి చెందారు. విశాఖ కృష్ణా కాలేజీ సమీపంలో తన కుమారుడు విప్లవకుమార్ ఇంట్లో శుక్రవారం ఉదయం కన్నుమూశారు. విశాఖలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

చిమటా సుబ్బయ్య, రామసీతమ్మ దంపతులకు 1937 ఆగస్టు10న నెల్లూరు జిల్లా సాయిపేట గ్రామంలో గణపతి జన్మించారు. ప్రాథమిక విద్య, డిగ్రీ.. కావలి జవహర్ భారతిలో పూర్తి చేశారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో తొలితరం సాయిపేట నాయకులు దామాచెంచయ్య, పొందూరు వెంకటయ్యలతో పాటు యువజన సంఘం గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ సభ్యత్వం పొందారు. 1960లో జరిగిన భూమి శిస్తు, అధిక ధరల వ్యతిరేక పోరాటంలో మూడు నెలలు జైలు జీవితం గడిపారు. పార్టీ చీలికల అనంతరం మార్క్సిస్టు పార్టీ వైపు నిలిచారు. అనేక మంది కార్యకర్తలను ప్రోత్సహించారు. పార్థివదేహం వద్ద సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.గంగారావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్ నివాళ్లర్పించారు. నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పార్టీకి ఆయన చేసిన సేవలు మరువరానివని కొనియాడారు.

రాఘవులు వి.శ్రీనివాసరావు సంతాపం

కావలి పార్టీ సీనియర్ నాయకులు గణపతి మృతి పట్ల సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.గణపతి కుమారుడు విప్లవకుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి ఓదార్చారు.

అసాధ్యమైన ప్రాజెక్టులు ప్రస్తావిస్తున్నారు

- సిఎంకు మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు లేఖ
- ఆలోచన మార్చుకోవాలని సూచన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రస్తావి స్తున్న కొన్ని ప్రాజెక్టులు ఇప్పట్లో సాధ్యమయ్యేవి కావని, అభివృద్ధి విషయంలో చెబుతున్న మాటలు, ప్రచారాలు సరికాదని వ్యవసాయశాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. ఈ మేరకు సిఎంకు రాసిన లేఖను శుక్రవారం విజయవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మీడియాకు విడుదల చేశారు. గత ప్రభుత్వం చేసిన అరాచకాలతో విసిగిపోయిన ప్రజలు తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు.అయితే, టిడిపి ప్రభుత్వం రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ప్రజల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలేమీ కనిపించడం లేదని పేర్కొన్నారు. పారిశ్రామిక పాలసీని తీసుకురావడం అభినందనీయమని, రూ.30 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయని, ఐదులక్షల ఉద్యోగాలు వస్తాయని చెబుతున్నారని, ఇదే సమయంలో విశాఖపట్నం స్టీలు ప్లాంటును పరిరక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఇనుము, బొగ్గు గనుల కేటాయింపు లేనిది ఒక్క విశాఖపట్నం స్టీలు ప్లాంటు మాత్రమేనని, అవి ఉంటే భారీగా లాభాలు సంపాదించేందని, అనంతపురంలోని ఇనుప ఖనిజం గనులను ప్లాంటుకు కేటాయించాలని కోరారు.

విభజన సమయంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామన్న కేంద్రం హామీని నిలబెట్టుకుంటేనే తప్ప అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. టిడిపి మద్దతుతో కేంద్ర ప్రభుత్వం నడుస్తున్నందున, ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హోదా విభజన హామీలు అమలయ్యేలా చూడాలని సూచించారు. అదానీ సంస్థకు భూములు ఇస్తే ప్రజలు అంగీకరించరని పేర్కొన్నారు. బుల్లెట్ రైలు వేయాలన్న ఆలోచన అసమంజసం అన్నారు. అమరావతిలో భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలని సూచించారు. నదుల అనుసంధానం, ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. వైద్య సదుపాయాలు మెరుగుచేయాలని, పిహెచ్‌సిల సామర్థ్యాన్ని పెంచాలని, పొదిలి, దర్శి, ఉద్దానం వంటి ప్రాంతాలకు మంచినీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. రూ.75 వేల కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న పెట్రోలియం రిఫైనరీని మచిలీపట్నం సమీపంలో ఏర్పాటు చేయాలని కోరారు. అమెరికాలో కూడా లేని హైపర్‌లూప్ ప్రవేశపెట్టాలనడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఉన్నతాధికారి బి.శ్రీనివాసరావు, గోగినేని ధనశేఖర్, రంగారెడ్డి, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీని కమ్మేసిన పొగ

పండగ వేళ నిబంధనల ఉల్లంఘన

న్యూఢిల్లీ : దీపావళి వేళ ... అధికారుల నిబంధనలను ఉల్లంఘించి చాలామంది ఢిల్లీ వాసులు బాణసంచా కాల్చారు. దీంతో ఇప్పటికే కాలుష్యంతో నిండిన ఢిల్లీని పొగ చుట్టేసింది. శుక్రవారం తెల్లవారుజామున తీవ్రమైన పొగ ఢిల్లీని కమ్మేసింది. ఢిల్లీ ఎన్‌సిఆర్‌లోని నోయిడా, గురుగ్రామ్‌లో వాయు కాలుష్యం ఒక్కసారిగా పెరిగిపోయింది. రోడ్లపై విజిబిలిటీ తగ్గింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎక్యూఐ)పై వాయునాణ్యత శుక్రవారం ఉదయం ఆరు గంటలకు 395 (వెరీపూర్)గా నమోదైంది. ఈ గాలి పీల్చుకుంటే శ్వాసకోశ సమస్యలు వచ్చే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరించారు. ఢిల్లీతో పాటు పొరుగునే ఉన్న పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లోనూ వాయునాణ్యత ఒక్కసారిగా పడిపోయింది. ఢిల్లీ చుట్టుపక్కల ఉన్న పంజాబ్, హర్యానాలో రైతులు పంట వ్యర్థాలను కాల్చడం వల్ల ఢిల్లీ కాలుష్యం శీతాకాలం ప్రారంభమవగానే పెరిగిపోతోంది. పంట వ్యర్థాలకు తోడు ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చే డీజిల్ వాహనాలు కూడా కారణమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ ప్రభుత్వం దీపావళి రోజు టపాసులను కాల్చడాన్ని నిషేధించింది. ఢిల్లీ వాసులు ఈ నిషేధాన్ని పట్టించుకోకుండా టపాసులు కాల్చి పండుగ జరుపుకోవడంతో కాలుష్యం మరింత పెరిగిపోయింది.

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 90 | విజయవాడ, శనివారం 2 నవంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 2 November 2024 | Rs

దళిత యువకులపై దాడి

- పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా

6

తిప్పేసిన స్పిన్నర్లు

- తొలి రోజే 14 వికెట్లు పతనం
- జడేజాకు ఐదు వికెట్లు

8

ఆడబిడ్డలను కించపరిస్తే ఊరుకోం

- సోషల్ మీడియా పోస్టులపై మోనిటరింగ్
- ఉచిత గ్యాస్ దీపం-2 కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

2

రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

- ఎన్ఆర్ఐలకు లోకేష్ విజ్ఞప్తి
- ముగిసిన అమెరికా పర్యటన

6

అధిక ధరలు, ట్రూ అప్ చార్జీలపై ప్రజాపోరు : సిపిఎం

మరింత మెరుగ్గా దీపం-2

- కేంద్ర అడ్డంకుల వల్ల కొన్ని ఇబ్బందులు
- ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభోత్సవంలో సిఎం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి / ఇచ్ఛాపురం / కంచిలి

రాబోయే రోజుల్లో ఉచిత గ్యాసు సిలిండర్ల పథకం (దీపం-2)ను మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు బాబు వెళ్లారు. గ్యాస్ సిలిండర్లను, ఫించన్లును స్వయంగా అందచేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కేంద్రం అడ్డంకుల వల్లే ముందుగా డబ్బులు తీసుకున్న తర్వాత్త లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ పథకాన్ని మరింత మెరుగ్గా తీర్చి దిద్దుతామని, లబ్ధిదారులు ముందుగా చెల్లించాల్సిన అవసరం లేకుండా చూస్తామని

లబ్ధిదారు శాంతమ్మకు గ్యాస్ సిలిండర్‌ను అందజేసిన సిఎం చంద్రబాబు నాయుడు

చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.55 కోట్ల మందికి ఉచిత సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తామని, మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తామని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంటు విషయంలో తాము స్పష్టంగా ఉన్నామని అన్నారు. రెండో బ్లాస్ట్ ఫర్నీస్ సైతం ప్రారంభమైందన్నారు. విశాఖ రైల్వేజోన్‌కు గత ప్రభుత్వం స్థలం కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. తాము లైన్ క్లియర్ చేశామని, త్వరలో శంకుస్థాపన కూడా చేయనున్నట్లు తెలిపారు. ఇసుకను ఉచితంగా అందించేందుకు అన్ని ట్యాక్స్‌లను రద్దు చేశామని, ఎవరైనా స్వేచ్ఛగా తవ్వుకోవచ్చన్నారు. ఇకపై నాసిరకం మద్యం ఉండదని, అదే సమయంలో బెల్టుషాపులు తెరిస్తే బెల్టు తీస్తామన్నారు. మద్యం ధరలను పెంచితే వారిపై పిడి యాక్ట్‌ను నమోదు చేసి, అరెస్టు చేస్తామని హెచ్చరించారు. రాజకీయాల్లో కక్షసాధింపులకు పాల్పడబోమని, తప్పు చేసిన వారిని విడిచిపెడితే మాత్రం అది అసమర్థత అవుతుందన్నారు. పింఛను మొత్తాన్ని మూడు నెలలకోసారి తీసుకోవచ్చని స్పష్టం చేశారు. పింఛను ఎవరు ఆపినా నిలదీయాలని, అది హక్కు అని అన్నారు. పోలవరం కోసం రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మిస్తున్నామని, ఫేజ్-1 కింద కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చిందన్నారు. మెగా డిఎస్‌సి ద్వారా 16,347 ఉద్యోగాలు డిసెంబరు లోపు ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఉచిత సిలిండర్లపై ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు వైసిపి ప్రయత్నిస్తోందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు విమర్శించారు. చంద్రబాబు ఇచ్చిన దీపం వెలుగులను గత ప్రభుత్వం ఆర్పేసిందన్నారు. ఉద్దానం సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సిఎంను కోరారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖకు ఇచ్చిన రూ.42 వేల కోట్లను గత ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మిగతా 7లో

పూసపాటిరేగ పిహెచ్‌సిలో చికిత్స పొందుతున్న బాధితులు

ఎరుకొండలో డయేరియా

- ఒకరు మృతి
- పలువురికి అస్వస్థత

ప్రజాశక్తి - పూసపాటిరేగ (విజయనగరంజిల్లా)

విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం నడిపల్లిలో మూడు రోజుల క్రితం ప్రబలిన డయేరియా తాజాగా ఎరుకొండ గ్రామానికి పాకింది. గ్రామానికి చెందిన 13 మంది డయేరియా బారిన పడగా వారిలో ఓ వృద్ధుడు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. డయేరియా సోకిన వారిలో పూసర్ల ప్రసాద్, రెడ్డి తాతారావు, తాడివాడ రాంబాబు, తాడివాడ రమణ, అంగటి రమణ, అంగటి రాములు, గొంప మంగమ్మ, లెంక జగదీశ్వరి, ఎస్. పోలయ్య, తాడివాడ భాగ్యశ్రీ, తాడివాడ నారాయణమ్మ, బుత్తల అప్పన్న చికిత్స పొందుతున్నారు. తొమ్మిది మంది పూసపాటిరేగ పిహెచ్‌సిలో, ఒకరు విశాఖపట్నం కెజిహెచ్‌లో, మరికొంతమంది ప్రయివేటు ఆసుపత్రిల్లో వైద్యం చేయించుకుంటున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. వారం రోజుల క్రితం గ్రామంలో అమ్మవారి పండగలు జరిగాయని, ఆ పండుగలో ఆహారం కలుషితం కావడంతో డయేరియా వచ్చి ఉంటుందని వైద్యులు అనుమానిస్తున్నారు. మరోవైపు నడిపల్లిలో సూపర్ క్లోరినేషన్ నీరు తాగడం వల్ల ఏమైనా వచ్చిందా? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పారిశుధ్య పనులను చేపట్టారు.

అదుపులోనే ఉంది : వైద్యాధికారి

కలుషిత ఆహారంతో డయేరియా ప్రబలినట్టు అనుమానిస్తున్నాం. మృతుడు వెంకట రమణకు కిడ్నీ, బిపి, సుగర్ తదితర వ్యాధులు ఉన్నాయి. వీటితో పాటు డయేరియా సోకడంతో అతను మృతి చెందాడు. గ్రామంలో పది బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నాం. స్థానికంగా ఉన్న నీటి పథకాల నుంచి నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపాం. రిపోర్టులు వచ్చిన తరువాత కారణం తెలుస్తుంది. ప్రస్తుతానికి పరిస్థితి అదుపులోని ఉంది.

ఉక్కు ప్రైవేటీకరణ విరమించుకోకుంటే

రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

రాష్ట్ర విద్యార్థి కన్వెన్షన్ తీర్మానం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

నెల రోజుల్లో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువజనులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విశాఖలో శుక్రవారం జరిగిన రాష్ట్ర విద్యార్థి కన్వెన్షన్ హెచ్చరించింది. ఈ మేరకు తీర్మానం చేసింది. విశాఖ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, కడప ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యార్థి కన్వెన్షన్ తలపెట్టగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చారు. ఉక్కు రక్షణపై ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సదస్సులో పాల్గొన్న విద్యార్థులు, యువకులు ఆమోదం తెలిపారు. తొలుత అశోక్ మాట్లాడుతూ.. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు ప్రజలంతా పోరాడి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సాధించుకున్నారని, నేడు ఆ ప్లాంట్‌ను కాపాడుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలన్నారు. కన్వెన్షన్‌కు ముఖ్య వక్తగా హాజరైన ద్రవిడ

అభివాదం చేస్తున్న కెఎస్.చలం, కొల్లా రాజమోహన్, సిహెచ్.నర్సింగరావు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

యూనివర్సిటీ మాజీ విసి ప్రొఫెసర్ కెఎస్.చలం మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగంలో ఏర్పాటైన ఈ ప్లాంట్‌కు కేంద్రమే ముడిసరుకులు ఇవ్వాల్సి ఉందన్నారు. అలా ఇవ్వని పక్షంలో ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. కడపలో మైన్స్ ఉన్నాయని, విభజన చట్టం ప్రకారం అక్కడ స్టీల్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ నిర్మాణ ఉద్యమ నాయకులు కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ.. 1966 నవంబర్ 1న విశాఖపట్నంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కావాలనే ఉద్యమం ప్రారంభమైందని తెలిపారు. ఆనాడు తాను విశాఖలో మెడికల్ విద్యార్థిగా ఉండి ఉక్కు పోరాటంలో కీలక భూమిక పోషించానన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ మిగతా 7లో

వాణిజ్య సిలిండర్‌పై రూ.62 పెంపు

- ఐదు కేజీల సిలిండర్‌పై రూ.15 వడ్డింపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ వాడకం దారులకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. 19 కిలోల సిలిండర్ ధర రూ. 62 పెంచుతున్నట్లు చమురు, గ్యాస్ కంపెనీలు ప్రకటించాయి. అలాగే ఐదు కిలోల ఎల్‌పిజి సిలిండర్ల ధర రూ.15 పెరిగింది. పెరిగిన ధరలతో 19 కేజీల ఎల్‌పిజి సిలిండర్ ధర విజయవాడలో రూ.1962కు, ఢిల్లీలో రూ.1,802, ముంబయిలో రూ.1,754.50, కలకత్తాలో రూ.1,911.50, చెన్నైలో రూ.1,964.50కి పెరిగింది. అంతకుముందు అక్టోబర్‌లో రూ.48.50, సెప్టెంబర్‌లో రూ.39, ఆగస్టులో రూ.8.50 చొప్పున వాణిజ్య సిలిండర్ల ధర పెంచాయి. తాజా ధరల పెంపు వాణిజ్య సిలిండర్లను వినియోగించే రోడ్డుపై టీ, టిఫిన్లు అమ్మే స్టాల్స్ నుంచి రెస్టారెంట్లు, హోటళ్లు తదితర వాణిజ్య సంస్థలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అంతిమంగా వివిధ రంగాలలోని వినియోగదారులపై భారానికి దారితీస్తుంది.

ఫాసిజంపై సదస్సుకు వెళ్లేందుకు

శివదాసన్‌కు అనుమతి నిరాకరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఫాసిజానికి వ్యతిరేకంగా వెనిజులాలో జరిగే పార్లమెంటరీ సదస్సులో పాల్గొనేందుకు సిపిఎం రాజ్యసభ సభ్యులు వి శివదాసన్‌కు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ఈ నెల 4, 5 తేదీల్లో వెనిజులా రాజధాని కారకాస్‌లో జరిగే ఈ సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా 300 మంది ఎంపీలు హాజరుకానున్నారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సిఆర్ఎ) క్లియరెన్స్ తరువాత కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపినప్పటికీ, రాజకీయ అనుమతి నిరాకరించారు. ఎటువంటి కారణం చూపకుండానే విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అనుమతి నిరాకరించింది. కేంద్ర ప్రభుత్వ సంకుచిత రాజకీయానికి ఇదొక నిదర్శనమని శివదాసన్ విమర్శించారు. ప్రభుత్వ చర్యను నిరసిస్తూ శివదాసన్, విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్‌కు లేఖ రాశారు. వెనిజులాలో సదస్సులో పాల్గొనకుండా తనను అడ్డుకోవడం పార్లమెంటు సభ్యుని హక్కులపై దాడి అన్నారు.

భారత్, వెనిజులా అలీనోద్యమంలో సభ్య దేశాలని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రపంచానికి పెనుముప్పుగా పరిణమిస్తున్న ఫాసిజంపై వివిధ దేశాల పార్లమెంటేరియన్లు ఒక చోట చేరి అభిప్రాయాలు పంచుకోవడానికి వీలు కల్పించడమే ఈ సదస్సు ఉద్దేశమని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా

ఎంపి వి శివదాసన్

వచ్చి మితవాద, నయా-ఫాసిస్ట్ పార్టీల ఎదుగుదల ప్రజాస్వామ్య దేశాలకు ముప్పుగా ఎలా పరిణమిస్తున్నదీ చూస్తు న్నాం. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ఫాసిజానికి వ్యతిరేకంగా అనేక ప్రజాస్వామిక ప్రభుత్వాలు, పార్టీలు ముందు కొస్తున్నాయి. వామపక్ష రాజకీయ ఆలోచనలు, సిపిఎంకి ప్రాతినిధ్యం వహిస్తూ ఈ అంశంపై నా అభిప్రాయాలను తెలియజేయడానికి, మితవాద, నయా-ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాటాన్ని బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత గురించి తాను తెలియజేయాలనుకున్నాను. కానీ, ఆ అవకాశం లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎఐఎడబ్ల్యుయు ఖండన

ఫాసిజానికి వ్యతిరేకంగా వెనిజులాలో నిర్వహించే పార్లమెంటేరియన్ల సదస్సులో పాల్గొనేందుకు అఖిల భారత వ్యవసాయ కార్మికసంఘం (ఎఐఎడబ్ల్యుయు) సహాయ కార్యదర్శి, రాజ్యసభ ఎంపి వి.శివదాసన్‌ను వెనిజులాకు వెళ్లకుండా అడ్డుకుంటూ, ప్రభుత్వం రాజకీయ అనుమతి నిరాకరించడాన్ని ఆ సంఘం ఖండించింది. ఈ మేరకు ఎఐఎడబ్ల్యుయు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎ.విజయరాఘవన్, వి.వెంకట్ ప్రకటన విడుదల చేశారు.

పండుగ రోజు విషాదం

వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురు దుర్మరణం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, జి.కొండూరు

ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల్లో దీపావళి పండుగ రోజైన గురువారం జరిగిన మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణాజిల్లా పామర్రు-కత్తిపూడి జాతీయ రహదారిపై పామర్రు మండలం కొండాయపాలెం వద్ద కారు అదుపు తప్పి పంట కాల్వలోకి దూసుకెళ్లింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న కంకిపాడు మండలం దావులూరుకు చెందిన చలసాని శివరామకృష్ణ (48), ఆయన మిత్రుడు తుమ్మల వేణుగోపాలరావు అక్కడికక్కడే మరణించారు. అలాగే విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారిపై పామర్రు మండలం కురుమద్దాలి వద్ద కారు టైరు పంక్చర్ కావడంతో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామానికి చెందిన సింహాద్రి ప్రసాద్ (40) అక్కడికక్కడే మరణించారు.

ఎన్‌టిఆర్ జిల్లా జి.కొండూరు మండలం చెవుటూరు బైపాస్ రోడ్డులో లారీ, మినీ ట్రక్ ఢీకొని ముగ్గురు మృతి చెందగా, తొమ్మిది మంది గాయపడ్డారు. మైలవరం మండలం పుల్లూరుకు చెందిన వ్యవసాయ కార్మికుడు కొనకళ్ళ నాగరాజు (20) అక్కడికక్కడే మరణించగా, ఎ.కొండూరు మండలం రామచంద్రాపురానికి చెందిన ముఠా మేస్త్రి బొలగాని వెంకటేశ్వరరావు (40), మినీట్రక్ డ్రైవర్ సాయికుమార్ (28) విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

వ్యవసాయ కార్మిక సంఘం నేతల పరామర్శ

విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో బాధిత కుటుంబాలను ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్ పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, రెండెకరాల సాగు భూమి, గాయపడిన వారికి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి పథకంలో పని కల్పిస్తే వారు వలస వెళ్లాల్సిన అవసరం ఉండేది కాదన్నారు. బాధితులను పరామర్శించిన వారిలో సంఘం నాయకులు మేకల నాగరాజు, పొనెం ఆనందరావు, పంబి వెంకటేశ్వరరావు, మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.

'యురేనియం'పై పోరుకు జెఎసి

- కదిలిన 12 గ్రామాల ప్రజలు
- కౌలుట్ల స్వామి దేవాలయ ఆవరణలో సమావేశం
- ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కితీసుకునేంతవరకు పోరాడతామని ప్రకటన

ప్రజాశక్తి- దేవనకొండ

కర్నూలు జిల్లాలో యురేనియం తవ్వకాల వ్యతిరేక పోరాటం తీవ్రమౌతోంది. దేవనకొండ మండలం కప్పట్రాల రిజర్వు ఫారెస్ట్‌లో ప్రతిపాదించిన యురేనియం తవ్వకాలపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అనేక విధాలుగా నిరసన తెలిపినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరుల్లో మార్పు రాకపోవడంతో పరిసర ప్రాంతాలకు చెందిన 12 గ్రామాల ప్రజలు శుక్రవారం పెద్దఎత్తున కదిలారు. యురేనియం తవ్వకాలతో వచ్చే సమస్యలను చర్చించారు. భావి తరాలకు శాపంగా మారే ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించాలని నిర్ణయించారు. పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి)ని ఏర్పాటుచేశారు. కేంద్ర, రాష్ట్ర

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరశేఖర్, పక్కన టిడిపి నాయకులు, హాజరైన ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజలు

ప్రభుత్వాలు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంతవరకు జెఎసి ఆధ్వర్యంలో పోరాడతామని ప్రకటించారు. కౌలుట్ల స్వామి దేవాలయం ఆవరణలో శుక్రవారం ఉదయం ఈ సమావేశం జరిగింది. కప్పట్రాళ్ల, ఈదుల దేవరబండ, నెల్లిబండ, కోటకొండ దుప్పనగుర్తి, జిల్లేడు బుడకల, చెల్లెలచెలిమెల, బండపల్లి, బంటుపల్లి, బేతపల్లి గ్రామాల ప్రజలు వివిధ పార్టీల నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పార్టీలకతీతంగా యురేనియం తవ్వకాల జెఎసిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, ఆస్పరి మాజీ జడ్‌పిటిసి బొజ్జమ్మ, టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, టిడిపి నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, మల్లేపల్లి రంగడు, వెంకటస్వామిగౌడ్, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ రిజర్వ్ ఫారెస్టు పరిధిలో యురేనియం కోసం 68 బోర్ల తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. యురేనియం తవ్వకాల వల్ల భారీగా నష్టం వాటిల్లుతుందని, అడవి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రోగాల బారిన పడతారని చెప్పారు. పచ్చని పొలాలు బీళ్లుగా మారతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తవ్వకాలు ఆపకపోతే మిగతా 7లో

భారత్, చైనా బలగాల గస్తీ ప్రారంభం

న్యూఢిల్లీ : తూర్పు లడఖ్‌లోని డెమ్‌చాక్‌లో భారత్, చైనా బలగాలు సమన్వయ గస్తీని ఆరంభించాయని సైనిక వర్గాలు శుక్రవారం ధ్రువీకరించాయి. డెప్సాంగ్‌లో కూడా త్వరలోనే గస్తీ ప్రారంభమవుతుందని తెలిపాయి. ఇరు ప్రాంతాల్లో బుధవారం బలగాల ఉపసంహరణ పూర్తయిన నేపథ్యంలో ఈ గస్తీ చర్యలు ఆరంభించారు. దీంతో 2020 మేలో ప్రతిష్టంభన నెలకొన్న పాయింట్ల వద్ద నుండి పూర్తిగా బలగాలన్నీ వైదొలగినట్లైంది. దీపావళి సందర్భంగా గురువారం వాస్తవాధీన రేఖ (ఎల్‌ఎసి) పొడవునా పలు సరిహద్దు పాయింట్ల వద్ద ఇరు దేశాల బలగాలు మిఠాయిలు పంచుకున్నారు. నాలుగేళ్లకు పైగా ఇరు దేశాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించుతూ ఉభయ పక్షాల మధ్య ఒప్పందం కుదిరిందని గత నెల 21న ఢిల్లీలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రి చెప్పారు.

సంపాదకీయం

కరువు కనపడలేదా..!

ఖరీఫ్ పంట కాలంలో కీలకమైన జులై నుండి సెప్టెంబర్ నెలల్లో తీవ్ర వర్షాభావం నెలకొనగా రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమలోని ఐదు జిల్లాల్లో కేవలం 54 మండలాలను మాత్రమే కరువుగా ప్రకటించడం వాస్తవాన్ని చూడ నిరాకరించడమే అవుతుంది. బాధిత రైతు, వ్యవసాయ కార్మికులను ఆదుకునే దృష్టి సర్కారుకు కొరవడిందనిపిస్తోంది. నిరుడు ఖరీఫ్‌లో 300 మండలాలకు పైన కరువు పరిస్థితులుండగా గత వైసిపి సర్కారు 103 మండలాలనే ప్రకటించగా ఆ ప్రభుత్వం తక్కువ మండలాలను ప్రకటించిందని నాడు ప్రతిపక్షంలోని టిడిపి విమర్శించింది. నేడు గద్దెనెక్కాక గత ప్రభుత్వ విధానాన్నే టిడిపి కూటమి కూడా కొనసాగించడంతో మార్పు గురించి వారు చెప్పిన మాటలు ఆచరణలో అమలు కావడంలేదని విదితమవుతోంది. కరువు మాన్యువల్ ప్రకారం మండలాలను గుర్తించామని సర్కారు చెబుతున్నా వాస్తవంలో అదేమీ కనిపించట్లేదు. వర్షపాతం, డ్రైస్పెల్స్, పంటల సాగు, దిగుబడి తగ్గుదల, పశుగ్రాస లభ్యత, పనిలేక వలసలు పోవడం తదితర అంశాలను కరువు మండలాల గుర్తింపునకు పరిగణనలోకి తీసుకోవాలి. కానీ డ్రైస్పెల్స్(వర్షానికి వర్షానికి మధ్య అంతరం) ను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం. రాష్ట్రంలో 679 మండలాలుండగా ఖరీఫ్ ముగిసే సెప్టెంబర్ నెలాఖరు నాటికి 347 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉన్నాయని ప్రభుత్వ నివేదికలున్నాయి. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కిందికొస్తే బాపట్ల, పల్నాడు మొదలుకొని ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ వ్యాప్తంగా డ్రైస్పెల్ మండలాలు గణనీయ సంఖ్యలో ఉన్నాయి. జులై చివరికి 113 మండలాల్లో డ్రైస్పెల్స్ వచ్చాయి. ఆగస్టు ఆఖరికి 244, సెప్టెంబర్ చివరికి 347 మండలాల్లో డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. అప్పటికి 242 మండలాల్లో సింగిల్, 102 డబుల్, మూడు మండలాల్లో ట్రిపుల్ డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. రాయలసీమలో మొత్తం 249 మండలాలుండగా ఖరీఫ్ చివరికి 180 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉన్నాయి. కడప జిల్లాలో మొత్తం 36 మండలాలుండగా ఆ జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరువుగా ప్రకటించలేదు. నంద్యాల, తిరుపతి జిల్లాలదీ అదే తీరు. అనంతపురంలో 27 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉంటే కేవలం 7 ప్రకటించారు. ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం, పల్నాడు, విజయనగరం, అనకాపల్లిలో డ్రైస్పెల్ మండలాలున్నప్పటికీ ఒక్క మండలాన్ని కూడా గుర్తించలేదు. అలాగే వర్షపాతం వివరాలను నెలల వారీగా, మండలాల వారీగా పరిశీలిస్తేనే వాస్తవం బోధ పడుతుంది. జూన్‌లో 61, జులై 210, ఆగస్టు 196, సెప్టెంబర్ 217 మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షం కురిసింది. జులైలో 58, ఆగస్టు 35, సెప్టెంబర్ 68 మండలాల్లో అత్యల్ప (వర్షపు లోటు 60 శాతం పైన) వర్షం నమోదైంది. కానీ ప్రభుత్వం ఈ అంశాలను పరిశీలనలోకి తీసుకోలేదు. జూన్-సెప్టెంబర్ వరకు మూడు మాసాల్లో మొత్తం కురిసిన వర్షపాతాన్ని గుర్తించింది. ఆ ప్రకారం సెప్టెంబర్ చివరికి 54 మండలాల్లో తక్కువ వర్షం కురిసినట్లు పరిగణనలోకి తీసుకొని, ఆ మేరకే కరువు మండలాలను ప్రకటించడం అన్యాయం.

అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య జిల్లాలో అన్ని మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించాలని, కర్నూలు జిల్లాలో మరో మూడు మండలాలను కూడా ఈ జాబితాలో చేర్చాలని రైతులు, వివిధ సంఘాలూ కోరడం అత్యంత న్యాయసమ్మతం. అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, కర్నూలు జిల్లాల్లోని మరికొన్ని మండలాల్లో కనీసం 30 శాతం దిగుబడి కూడా రాలేదని, మొదటి పంటను తొలగించి మరో పంట వేసినా రెండో పంటలో కూడా దిగుబడి రాక రైతులు నష్టపోయారని వాపోతున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల అసలు పంటలు వేయకపోవడమో, వేసినా పూర్తిగా దెబ్బతిని రైతులు పెట్టిన పెట్టుబడులు కోల్పోవడమో జరిగింది. సాగయిన పంటలు పూర్తిగా ఎండిపోగా అదును తప్పి వర్షాలు పడటంతో రైతుల శ్రమ వృధా అయ్యింది. కరువు మండలాల ప్రకటనతోనే సరిపెట్టుకోకుండా నష్టపోయిన రైతులందరికీ తక్షణమే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని, పంటల బీమా అమలు చేయాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ వాస్తవాలన్నిటినీ పరిశీలించి ప్రభుత్వం పునస్సమీక్ష చేసి మిగతా కరువు మండలాలను చేర్చి ప్రకటించడం అవసరం.

మహనీయుల మాట

మన భావాలు మాటల వరకే పరిమితం కాకూడదు. వాటిని ఆచరణలో పెడితేనే ఫలితాలు సిద్ధిస్తాయి.

\- ఫ్లోరెన్స్ నైటింగేల్

Florence Nightingale

'ఉపాధి హామీ' ఊపిరి తీస్తున్న మోడీ ప్రభుత్వం

విశ్లేషణ

వి. రాంభూపాల్

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా ఉపాధి పొందుతున్న వారి శాతం...ఈ సంవత్సరం మొదటి అర్ధ భాగంలో 16.6 శాతం తగ్గింది. గత రెండేళ్లలో ఎనిమిది కోట్ల మంది 'ఉపాధి హామీ' నుండి తొలగించబడ్డారని ఈ చట్టం అమలుపై లిబ్ టెక్ ఇండియా, ఎన్.ఆర్.ఇ.జి.ఎ సంఘర్ష్ మోర్చా చేసిన సర్వే ప్రకటించింది. దేశాన్ని అగ్రభాగన నడుపుతున్నామని, 2047 నాటికి వికసిత్ భారత్‌గా మారుస్తానని దేశ ప్రధాని ఒకవైపు చెబుతుంటే, గ్రామీణ పేదలకు సంవత్సరానికి కనీసం వంద రోజుల పనిని గ్యారంటీగా కల్పించాల్సిన 'ఉపాధి హామీ' దినదిన గండం నూరేళ్ళ ఆయుష్షుగా మారిందని ఈ నివేదక నిర్ధారించింది. 20 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో చేసిన సర్వే 14 రాష్ట్రాల్లో గ్రామీణ ఉపాధి క్షీణించినట్లు తెలిపింది. ఈ పథకం కింద గత ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య పని చేసిన చురుకైన కార్మికుల సంఖ్య (యాక్టివ్ వర్కర్స్) ఈ సంవత్సరం అదే నెలలో 8 శాతం తగ్గింది. ఈ ఒక్క సంవత్సరమే దేశవ్యాప్తంగా 39 లక్షల మంది ఉపాధి హామీ కార్మికులు పనులు కోల్పోయారు. ఇప్పటికే వ్యవసాయ సంక్షోభంతో కునారిల్లుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఈ పరిణామంతో మరింత సంక్షోభంలో కూరుకుపోతుంది. పేదలకు పని లేకపోవడం వల్ల వారి కొనుగోలు శక్తి తగ్గిపోతుంది. ముఖ్యంగా పౌష్టికాహారం పొందలేకపోవడంతో పాటు, విద్య, వైద్యానికి దూరమవుతారు. గ్రామాల్లోని కోట్ల మంది పేదలు దారిద్ర్యపు కోరల్లో చిక్కుకుంటారు. పారిశ్రామిక ఉత్పత్తుల అమ్మకాలు మందగించి, పట్టణ పరిశ్రమల్లో ఉత్పత్తి తగ్గుతుంది. అందులో పని చేస్తున్న అనేక మంది ఉపాధి అవకాశాలను కోల్పోయి అప్పటికే ఉన్న పాత నిరుద్యోగులతో కలుస్తారు. ఈ విష వలయం దేశాన్ని వికసిత్ భారత్ వైపు ఎలా తీసుకుపోతుంది?

దేశంలో కోట్ల మందిగా వున్న గ్రామీణ కూలీలకు ఉపాధి గ్యారంటీ కల్పించడం కోసం స్వాతంత్ర్యానంతరం వచ్చిన ఒకే ఒక్క పథకం ఎన్.ఆర్.ఇ.జి.ఎ. మన్‌మోహన్ సింగ్ నాయకత్వంలోని యుపిఎ ప్రభుత్వానికి నాడు వామపక్షాల మద్దతు అనివార్యంగా అవసరమైంది. ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలంటే ఇతర రాజకీయ పార్టీల లాగా వామపక్షాలు వ్యక్తిగత కేసులు, ప్రయోజనాలు ఆశించవు కనుక గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకాన్ని చట్టబద్ధంగా అమలు చేయాల్సి వచ్చింది. 2005 ఆగస్టు 23న దేశ పార్లమెంట్ చారిత్రాత్మకమైన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ లోని అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలోని నార్పల మండలం బండమీదపల్లి గ్రామంలో నాటి ప్రధాని మన్‌మోహన్ సింగ్ 2006 ఫిబ్రవరి 2న ప్రారంభించారు. ఈ పథకం అమలు కావడం వల్ల పేదల కడుపులోకి నాలుగు మెతుకులు పోవడంతో పాటు ఆత్మగౌరవంతో బేరసారాల శక్తి పెరిగింది. ఇది పాలకులకు, వారి వెనుక వున్న భూస్వామ్య, పెట్టుబడిదారులకు, వారికి అండగా వున్న అంతర్జాతీయ పెట్టుబడికి ఇష్టంలేదు. అందుకే సందర్భం లేకపోయినా ఈ పథకాన్ని విమర్శించే వారు గ్రామం నుండి ఢిల్లీ వరకు వుంటారు. వ్యవసాయ సమస్యలన్నింటికీ ఉపాధి హామీ పథకమే కారణమైనట్లు ప్రచారం చేసే కార్పొరేట్ మీడియా వుండనే వుంది. ఈ ప్రభావానికి చిన్న, పేద రైతులు, పట్టణాల్లోని దిగువ మధ్యతరగతి వారు గురవుతున్నారు. ఉపాధిని హక్కుగా కాపాడుకోవలసినవారే అందుకు భిన్నంగా వ్యవహరిస్తుంటారు. ఇది పాలకుల కుట్రలో భాగం.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా 742 జిల్లాలు, 7,204 మండలాలు (లేదా బ్లాక్‌లు), 2,69,121 గ్రామ పంచాయితీల్లో ఉపాధి హామీ చట్టం అమలవుతుంది. ఈ సంవత్సరం ఏప్రిల్ నాటికి 12 కోట్ల 88 లక్షల మంది రూ.74,274 కోట్లను కూలీ రూపంలో పొందారు. ఇందులో క్రమంగా యంత్రాల వాటా పెరిగింది. మన రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల్లో 661 మండలాలు, 13,285 గ్రామ పంచాయితీలు, 47,115 నివాస ప్రాంతాల్లో ఈ పథకం అమలవుతుంది. 1,03,55,184 మంది కూలీలు ఈ చట్టం ద్వారా పనికి అర్హులు. ఉపాధి పనుల ద్వారా పొందిన వేతనాల్లో ఎక్కువ భాగం పని చేసిన గ్రామాల్లోనే రోజువారి కుటుంబ అవసరాలు, సామాజిక కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తారు. ఆ మేరకు గ్రామంల్లో డబ్బుల చెలామణి పెరిగింది. అన్నిటికంటే ముఖ్యంగా కూలీల్లో బేరమాడే శక్తి కొంత పెరిగింది. గ్రామాల్లో కొంత సామాజిక చైతన్యం పెరగడానికి ఇది తోడ్పడింది. మత రాజకీయాల చాటున కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్న బిజెపి ప్రభుత్వానికి ఈ పథకం నిధులపై కన్ను పడింది. గత పది సంవత్సరాల్లో క్రమంగా నిధులను తగ్గిస్తూ వచ్చింది. 2023 బడ్జెట్‌లో ఈ పథకానికి 33 శాతం నిధులు తగ్గించివేసింది. బడ్జెట్‌లో కేటాయింపులకు ఆచరణలో ఖర్చు చేసే దానికి చాలా వ్యత్యాసం వుంది.

డిఎంకె ఎంపీ కనిమొళి నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ ఉపాధి హామీ చట్టం పని దినాల సంఖ్యను 100 నుండి 150 రోజులకు పెంచాలని ఈ సంవత్సరం ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దాని గురించి 'హిందూ బంధువుల'మని చెప్పుకునే బిజెపి నేతలు మాట్లాడడంలేదు. సంవత్సరంలో కచ్చితంగా వంద రోజుల పని కల్పించాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ కూలీల కుటుంబాల్లో కేవలం 7.5 శాతం మందికి మాత్రమే వంద రోజుల పని దొరికింది. ఆధార్ బేస్డ్ పేమెంట్ సిస్టమ్ (ఎ.బి.పి.ఎస్) ద్వారా కూలీల వరుస హాజరును గుర్తించడం, వేతనాలను బ్యాంకుకు అనుసంధానం చేయడాన్ని 2017లో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2024 జనవరి 1 నుండి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వేతనాల చెల్లింపు కోసం ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేసింది. పని చేసిన తర్వాత నెలల తరబడి బిల్లులు చెల్లించకపోవడం లాంటి అనేక పద్ధతుల ద్వారా ఉపాధి పనికి వెళ్లాలనే ఉత్సాహాన్ని కూలీలలో తగ్గించివేసింది. బిజెపి పాలిత అస్సాంలో 59.2 శాతం మంది ఉపాధి కూలీలు మాత్రమే ఆధార్‌తో అనుసంధానించబడితే...వామపక్ష ప్రభుత్వం ఉన్న కేరళలో నూరు శాతం మంది కూలీలు అనుసంధానమయ్యారని లిబ్‌టెక్ ఇండియా మరియు ఎన్.ఆర్.ఇ.జి.ఎ సంఘర్ష్ మోర్చా నివేదిక బయటపెట్టింది. అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి అపర దేశభక్తునిగా, హిందూ మత పరిరక్షకుడిగా తనను తాను కీర్తించుకుంటుంటాడు. ఉపాధి కూలీలకు ఆధార్ కూడా అనుసంధానం చేయలేని ఈయన ఎవరి భక్తుడో అర్ధమవుతూనే వుంది.

ఈ సంవత్సరం ఏప్రిల్ నాటికి ఉపాధి చట్టం కింద పని చేసిన కూలీలకు రూ. 20,751 కోట్ల బిల్లులు పెండింగ్‌లో వున్నాయి. రోజూ పని చేస్తే తప్ప పూట గడవని కూలీలకు ఆరేడు నెలలుగా బిల్లులు ఎందుకు బకాయి వుంటున్నాయి? దీని వెనుక పాలక వర్గాల దుష్ట పన్నాగం వుంది. కూలీలకు సకాలంలో డబ్బు అందకపోతే అనివార్యంగా ఈ పని నుండి తప్పుకుంటారు. పని దినాలు కల్పించాలనే డిమాండ్ చేయడం తగ్గిపోతుంది. తిరిగి మరలా గ్రామీణ వేతన దోపిడికి గురికావలసి వస్తుంది. ఎన్నికల ముందు అనేక పథకాలు ప్రకటించి గద్దెనెక్కే పాలకులు చట్టబద్ధంగా అమలు చేయాల్సిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయకపోవడం వెనుక గ్రామీణ ప్రాంతాల నుండి పేదలను తరిమివేసే కుట్ర లేదని భావించగలమా!

ఈ సంవత్సరం ఏప్రిల్ నాటికి ఉపాధి చట్టం కింద పని చేసిన కూలీలకు రూ. 20,751 కోట్ల బిల్లులు పెండింగ్‌లో వున్నాయి. రోజూ పని చేస్తే తప్ప పూట గడవని కూలీలకు ఆరేడు నెలలుగా బిల్లులు ఎందుకు బకాయి వుంటున్నాయి? దీని వెనుక పాలక వర్గాల దుష్ట పన్నాగం వుంది. కూలీలకు సకాలంలో డబ్బులు అందకపోతే అనివార్యంగా ఈ పని నుండి తప్పుకుంటారు. పని దినాలు కల్పించాలనే డిమాండ్ చేయడం తగ్గిపోతుంది. తిరిగి మరలా గ్రామీణ వేతన దోపిడికి గురికావలసి వస్తుంది. ఎన్నికల ముందు అనేక పథకాలు ప్రకటించి గద్దెనెక్కే పాలకులు చట్టబద్ధంగా అమలు చేయాల్సిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయకపోవడం వెనుక గ్రామీణ ప్రాంతాల నుండి పేదలను తరిమివేసే కుట్ర లేదని భావించగలమా! ఈ కూలీలు ఇతర రాష్ట్రాల వ్యవసాయ పనులకు, మహా నగరాలకు పెద్ద ఎత్తున వలస వెళితే తప్ప అక్కడ చౌకగా శ్రమను అమ్ముకునే కార్మికులు దొరకరు. రాష్ట్రంలోని నేతలకు, మీడియాకు తిరుపతి లడ్డు మీద, కుటుంబ వ్యక్తిగత ఆస్థుల మీద వున్న శ్రద్ధలో ఒకటో వంతైనా కోట్ల మంది వ్యవసాయ కూలీల మీద పెట్టడంలేదు.

మా దేశంలో, రాష్ట్రంలో అన్నీ రాయితీలు ఇస్తాం పరిశ్రమలు పెట్టండి మహాప్రభో అని దేశ ప్రధాని నుండి రాష్ట్ర మంత్రుల వరకు దేశదేశాలు తిరుగుతున్నా పరిశ్రమలు ఎందుకు రావడంలేదు? ప్రజల కొనుగోలు శక్తి వుంటే ఎవరూ అడక్కపోయినా పెట్టుబడిదారులు వస్తారు, పరిశ్రమలు పెడతారు. కొనుగోలు శక్తి పెరగాలంటే గ్రామాల్లో ఉపాధి, పట్టణాల్లో ఉద్యోగాలు కల్పించాలి. ఆ రెండింటిని ధ్వంసం చేసే కార్పొరేట్ విధానాలు అనుసరిస్తూ పారిశ్రామికాభివృద్ధి సాధిస్తామని చెప్పే మాటలు కోటలు దాటతాయి కానీ కాలు గడప దాటదు. ప్రభుత్వ రంగం ద్వారానే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తద్వారా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగానికి, తగ్గుతున్న కొనుగోలు శక్తికి ఇది మాత్రమే విరుగుడు. అందుకు పాలకుల విధానాలే ఆటంకం. గ్రామాలతో పాటు పట్టణాల్లో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు కావాలని, ఉద్యోగం కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని పాలకులను నిలదీయాలి. అందుకు అడ్డుగా నిలుస్తున్న మతతత్వ రాజకీయాలను ద్వేషించాలి.

(వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)

వ్యాఖ్య

ఉక్రోషంతో అమెరికా మరిన్ని ఆంక్షలు

ఉక్రెయిన్‌పై రష్యా ప్రారంభించిన సైనిక చర్యకు 980 రోజులు నిండాయి. అది ఎప్పుడు ముగుస్తుందో ఎలా అంతం అవుతుందో తెలియని స్థితి. అమెరికా నాయకత్వంలోని నాటో కూటమి దేశాలు ఎన్ని ఆయుధాలు, డాలర్లు ఎన్ని కుమ్మరించినా రోజు రోజుకూ కొత్త ప్రాంతాల్లోకి రష్యా సేనలు చొచ్చుకుపోతున్నాయి. యుద్ధ రంగంలో విజయం మాట అటుంచి నిలదొక్కుకొనేందుకే ఇబ్బందులు పడుతున్నాయని జెలెన్‌స్కీ దళాల గురించి 'ఎకనమిస్ట్' వంటి పత్రికలు రాస్తున్నాయి. అయినప్పటికీ మరోసారి చూడవలె అన్నట్లుగా అమెరికా రంగంలోకి దిగింది. ఇప్పటికే వేలాది కంపెనీలు, వ్యక్తుల మీద, రష్యా మీద అనేక ఆంక్షలను ప్రకటించిన అమెరికన్లు బుధవారం నాడు చైనాతో సహ పన్నెండు దేశాలకు చెందిన మరో నాలుగు వందల కంపెనీలు, కొందరు వ్యక్తుల మీద కొత్తగా ఆంక్షలు విధించించారు. వీటిలో మనదేశానికి చెందిన పందొమ్మిది కంపెనీలు, ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. అటు ప్రజోపయోగానికి, దాన్నే మిలిటరీ అవసరాలకు వినియోగించే కీలక, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలను ఈ కంపెనీలు రష్యాకు సరఫరా చేస్తున్నాయన్నది అమెరికా ఆరోపణ. తమ సాంకేతిక పరిజ్ఞాన అపహరణ, దిగుమతి, కొన్ని రకాల పరికరాలను, ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకున్న వాటిని భారత కంపెనీలు రష్యాకు మళ్లించి అక్కడ డ్రోన్ల వంటి ఆయుధాల తయారీకి తోడ్పడుతున్నాయని అంటోంది. అలా జరుగుతోందో లేదో ఎలాంటి రుజువులు లేవు. అయితే ఏ నిబంధనల ప్రకారం అమెరికా వందల కోట్ల డాలర్ల ఆధునిక ఆయుధాలు, నగదు ఉక్రెయిన్‌కు అందిస్తున్నట్లు? అడ్డగోలు వ్యవహారం తప్ప మరొకటి కాదు. ఇది రాసిన సమయానికి ఈ పరిణామంపై మన దేశ స్పందనలేదు. ఉక్రెయిన్ వివాదంలో తటస్థ వైఖరితో ఉన్న సంగతి తెలిసిందే. ఎటూ మొగ్గక పోయినప్పటికీ అమెరికా ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి పెద్ద ఎత్తున ముడి చమురు, ఎరువులు, ఇతర వస్తువులు, మిలిటరీ సామగ్రి, ఆయుధాలను మన దేశం కొనుగోలు చేస్తున్నది.

అమెరికా ఎన్ని ఆంక్షలు విధించినా ఇప్పటి వరకు రష్యా ఆయుధ ఉత్పత్తికి ఎలాంటి అంతరాయమూ కలిగినట్లు వార్తలు లేవు. అదే విధంగా అంతకు ముందు కంటే ముడిచమురును కూడా ఎక్కువగా ఎగుమతి చేస్తోంది. ఈ కారణంగానే ఉక్రోషంతో మరిన్ని ఆంక్షలకు అమెరికా తెగబడుతోంది. ఉత్తర కొరియా నుంచి వచ్చిన సైనికులు రష్యా తరపున ఉక్రెయిన్‌లో దాడులు చేస్తున్నారని కూడా కొద్ది రోజులుగా కొత్త పల్లవి అందుకుంది. ఉక్రెయిన్‌లో నాటో దేశాలు వివిధ దేశాల నుంచి రప్పించిన కిరాయి మూకలు రష్యన్ల మీద దాడులకు వినియోగిస్తున్నారనే వార్తలు వెలువడిన పూర్వ రంగంలో రష్యా మీద ఎదురు దాడికి ఉత్తర కొరియాను లాగటం తప్ప ఇంతవరకు అలాంటి ఆధారాలున్నట్లు అమెరికా కూడా చెప్పటం లేదు. రానున్న వారాల్లో వస్తారని ఒకసారి, ఇప్పటికే పదివేల మందిని సిద్ధం చేశారు, శిక్షణ ఇప్పిస్తున్నారంటూ మరోసారి పెంటగన్, సిఐఏ కట్టుకథలను వ్యాపింపచేస్తున్నాయి.

అమెరికా రక్షణ మంత్రి లాయడ్ ఆస్టిన్ పైకి ఎన్ని కబుర్లు చెప్పినా, యుద్ధ రంగంలో ఉన్న ఉక్రెయిన్ మిలిటరీ కమాండర్లు, పశ్చిమ దేశాలకు చెందిన వారు రానున్న ఆరునెలల్లో రష్యా దళాలను అడ్డుకోవటం, అసలు పోరు ఎటుపోతున్నదో అర్థం కావటం లేదంటూ ప్రైవేటు సంభాషణల్లో చెబుతున్నారని 'ఎకనమిస్ట్' పత్రిక రాసింది. ఒకటి రెండు చోట్ల పుతిన్ సేనలను నిలువరించినా అనేక ప్రాంతాల్లో రష్యా చొచ్చుకుపోతున్నదని పేర్కొన్నది. కొన్ని సార్లు పెద్దగా సాధించిందేమీ లేకపోయినా మొత్తం మీద రష్యా సేనలు ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలో ముందుకు పోతున్నాయని అమెరికా అగ్రపత్రిక 'న్యూయార్క్ టైమ్స్' కూడా రాసింది. ఈ ఏడాది ఇప్పటి వరకు రష్యా అదుపులోకి వచ్చిన ఉక్రెయిన్ ప్రాంతాలలో సగం గత మూడు నెలల్లో సాధించినవే అని, ఉక్రెయిన్ సేనలు డాన్‌బాస్ ప్రాంతంలో నిలవటం కష్టమని నిపుణులను ఉటంకిస్తూ ఆ పత్రిక రాసింది. తాను నేరుగా రంగంలోకి దిగేందుకు నాటో కూటమి భయ పడుతున్నది. ఎన్ని ఆయుధాలిచ్చినా బూడిదలో పోసిన పన్నీరుగా మారుతున్నాయి. ఉక్రెయిన్‌లో రోజురోజుకూ శిక్షణ పొందిన సైనికుల సంఖ్య కూడా తగ్గుతున్నది, నాటో ఇచ్చిన ఆధునిక ఆయుధాలను జెలెన్‌స్కీ సేనలకు అందచేస్తే అవెక్కడ రష్యన్ల పరం అవుతాయోమోన్న భయం కూడా ఉంది. అందుకే వినియోగించేందుకు నిపుణుల పేరుతో అమెరికా, ఇతర దేశాల నుంచి పరిమితంగా మిలిటరీని దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. అక్కడ పరిస్థితి ఇలా ఉంది గనుకనే అమెరికా ఉక్రోషం రోజురోజుకూ పెరిగిపోతున్నట్లు కనిపిస్తోంది.

\- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

అప్రెంటిస్‌షిప్ మోసపూరితం

సమస్య

పాపం నిరుద్యోగులు!! అప్రెంటిస్‌షిప్ విధానంలో దాగిన మోసాన్ని పసిగట్టలేనంతగా కేంద్రం తన పాచికను విసిరింది. ఇది కార్పొరేట్ కంపెనీల దోపిడీకి అధికారిక రహదారి. అప్రెంటిస్‌షిప్ విధానాల ద్వారా నిరుద్యోగ సమస్యను ఎదుర్కోవాలని కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనల ద్వారా జరుగుతున్న ప్రయత్నాలు విషపూరిత ఫలితాలను ఇవ్వనున్నాయి. అప్రెంటిస్‌షిప్ ప్రతిపాదనలపై కనీసం మాట వరుసకైనా కేంద్ర కార్మిక సంఘాలతో చర్చించకపోవడం సంఘాలపై కేంద్రానికున్న నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం. అప్రెంటిస్‌షిప్ నియామకాలపై కేంద్రం మార్గదర్శకాలను విడుదల చేయడం, అనేక కంపెనీలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని అవకాశవాదానికి పాల్పడటం చకచకా జరిగిపోతున్నాయి. ఈ విధానం కొనసాగితే ఎగువ మధ్య తరగతి మధ్య తరగతిగా, మధ్య తరగతి పేదలుగా క్షీణించిపోయే ప్రమాదమున్నది.

కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం జులై 22న ప్రస్తుత ఆర్థిక ఏడాది పూర్తి కాలపు బడ్జెట్‌కు ముందస్తుగా అందించే ఆర్థిక సర్వేను పార్లమెంటుకు సమర్పించింది. ఆ సందర్భంగా దేశంలో నిరుద్యోగం పెరగడానికి ప్రధానంగా రెండు కారణాలను పేర్కొన్నది. అందులో ఒకటి, భారత యువత నైపుణ్యలేమితో బాధపడుతున్నదని, రెండవది పెరుగుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అని తెలిపింది. అయితే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను ఎదుర్కోవడానికి, నైపుణ్యలేమిని కూడా అధిగమించడానికి స్కిల్ ఇండియా పేరు మీద యువతలో నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టాలని, దానికోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసింది. జులై 23న ప్రవేశ పెట్టిన పూర్తి సమగ్ర బడ్జెట్‌లో ఈ నిరుద్యోగాన్ని ఎదుర్కోవడానికి కొన్ని ప్రతిపాదనలు చేశారు. అవి ఏమంటే, నైపుణ్యాభివృద్ధి కోసం గుర్తించిన 500 కంపెనీలలో ట్రైనింగ్ ఇచ్చి, ఆ తర్వాత నియామకాలు చేపట్టాలని. అంతేకాకుండా కంపెనీలు కొత్త నియామకాలు చేపడితే కేంద్రం ప్రోత్సాహకంగా ప్రతి నెలా రూ.3 వేల చొప్పున ప్రతి ఉద్యోగికి 24 నెలల పాటు చెల్లిస్తుంది. ఇలా చెల్లించడానికి కొలమానంగా పి.ఎఫ్ అకౌంట్‌లో నమోదు కానటువంటి పేర్లను ఆధారం చేసుకుంటారు. ఈ దేశంలో నిరుద్యోగానికి కారణం యువతలో కొరబడిన నైపుణ్యమేనని గతేడాది పారిశ్రామికవేత్తలందరూ పేర్కొన్నారు. ఇదే సందర్భంగా "దేశంలోని 14 నుండి 18 ఏళ్ల వయసు కలిగిన విద్యార్థులలో 42 శాతం మంది కనీసం రెండో తరగతికి సంబంధించిన సాధారణ లెక్కలు కూడా చేసే స్థితిలో లేర"ని అనేక స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన నివేదిక తెలిపింది. ఇది భారత విద్యా విధానంలోని లోపాల్ని స్పష్టం చేసింది. విద్యా విధానాల్లో జరగవలసిన మార్పులకు ఇవి హెచ్చరికగా కూడా గుర్తుచేసింది.

దీని ద్వారా ఏడాది కాలం పాటు ఆ నిరుద్యోగి గొడ్డు చాకిరి చేసి ఆ తర్వాత తిరిగి ఇంటికెళ్లాల్సిందే. మళ్లీ సదరు అప్రెంటిస్‌లను కొనసాగిస్తారా, కొనసాగించరా? లాంటి వివరాలు లేవు. గత రెండేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకొచ్చిన 'అగ్నివీర్' అనే మిలిటరీ నియామకాల పథకానికన్నా ఇది అత్యంత దుర్మార్గమైనది. పర్మినెంట్ ఉద్యోగాల కల్పనకు చరమగీతం పాడి కేవలం అప్రెంటిస్‌షిప్‌ల ద్వారా అత్యధిక పని చేయించుకోవాలనే ప్రైవేటు రంగ పెట్టుబడిదారులకు ఇది మంచి అవకాశాన్ని కూడా ఇస్తోంది.

పర్మినెంట్ ఉద్యోగాలు హుష్ కాకి!

పై విషయాల నుంచి మనం అర్థం చేసుకున్నది ఏమంటే...నిరుద్యోగం హెచ్చు స్థాయిలో ఉన్నది. అదే సందర్భంలో నైపుణ్యం కలిగిన యువత కొరత కూడా ఉన్నది. ఈ రెండింటిని తదనుగుణంగా మనం పరిష్కరించాలి. అయితే రోగ నిర్ధారణకు కేంద్రం చేసిన పరిష్కారం మాత్రం తిరోగమన ఫలితం ఇచ్చేలా కనిపిస్తున్నది. నైపుణ్యాభివృద్ధి జరిగిన తర్వాత ఉద్యోగ కల్పన చేయాలన్న ఆలోచన నుంచి పుట్టినదే అప్రెంటిస్‌షిప్. దీని ద్వారా కంపెనీలు నిరుద్యోగులను చేర్చుకోవాలనే ప్రతిపాదన. ఈ ప్రతిపాదనకు అంకురార్పణ చేసి కేంద్రం సరాసరి కంపెనీలను ఆదేశించడంతో ఇప్పుడు కంపెనీలన్నీ ఉద్యోగాల కల్పన పక్కన పెట్టేసి అప్రెంటిస్‌షిప్ పేరుపైన నిరుద్యోగులను ఏడాది కాలానికి కేవలం రూ.11,500తో నియమించుకుంటున్నాయి. దీని ద్వారా ఏడాది కాలం పాటు ఆ నిరుద్యోగి గొడ్డు చాకిరి చేసి ఆ తర్వాత తిరిగి ఇంటికెళ్లాల్సిందే. మళ్లీ సదరు అప్రెంటిస్‌లను కొనసాగిస్తారా, కొనసాగించరా? లాంటి వివరాలు లేవు. గత రెండేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకొచ్చిన 'అగ్నివీర్' అనే మిలిటరీ నియామకాల పథకానికన్నా ఇది అత్యంత దుర్మార్గమైనది. పర్మినెంట్ ఉద్యోగాల కల్పనకు చరమగీతం పాడి కేవలం అప్రెంటిస్‌షిప్‌ల ద్వారా అత్యధిక పని చేయించుకోవాలనే ప్రైవేటు రంగ పెట్టుబడిదారులకు ఇది మంచి అవకాశాన్ని కూడా ఇస్తోంది.

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కన్నా ప్రమాదం

అప్రెంటిస్‌షిప్ చట్టం 1961ను ఉటంకిస్తూ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వమే సరాసరి కంపెనీలకు అవకాశం కల్పించడంతో కంపెనీలన్నీ ఎగిరి గంతేసి వేలమందిని అప్రెంటిస్‌లుగా నియమించుకోవడానికి సిద్ధమయ్యాయి. సదరు చట్టం ప్రకారం అప్రెంటిస్‌లందరికీ పర్మినెంట్ ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుంది. కానీ ఇప్పుడు ప్రతిపాదించిన ఈ అప్రెంటిస్‌షిప్ నియామకాలలో అలాంటి వెసులుబాటు గాని లేదా నిర్బంధంగాని ఎక్కడా పేర్కొనలేదు. ఈ ఏడాది అక్టోబర్ మూడు నుండి అక్టోబర్ 13 వరకు గడువు విధిస్తూ కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా దాదాపు 300కు పైగా కంపెనీలు వేల మందిని అప్రెంటిస్‌లుగా చేర్చుకోవడానికి ఆహ్వానాలు పలికాయి. ఈ అప్రెంటిస్‌లకు ఇచ్చే శిక్షణ కన్నా వారి ద్వారా చేయించుకునే పని కచ్చితంగా ఎక్కువ మోతాదులోనే ఉంటుంది. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాల కన్నా అప్రెంటిస్‌షిప్ విధానం అత్యంత ప్రమాదకరమైనది. అంతేకాక నష్టదాయకమైనది కూడా. ప్రభుత్వ రంగానికి చెందిన కెనరా బ్యాంకు 3 వేల మందిని అప్రెంటిస్‌లుగా తీసుకోవడానికి జాతీయ స్థాయిలో నోటిఫికేషన్ జారీ చేసింది. వారికి నెలకు రూ.15 వేల పారితోషికాన్ని ప్రకటించింది. ఇందులో కేంద్రం నుండి నెలకు రూ.4500 నేరుగా అప్రెంటిస్ ఖాతాకి జమ అవగా, మిగతా రూ.10,500 బ్యాంకు చెల్లిస్తుంది.

పెట్టుబడిదారుల ప్రయోజనాలకోసమేనా?

ఒక ప్రభుత్వ రంగ బ్యాంకు ఇలా నిరుద్యోగులను వినియోగించుకుంటే ఇక ప్రయివేటు వారి సంగతేంటి? సాధారణంగా సేవారంగాల్లో అప్రెంటిస్‌షిప్ దాదాపు శూన్యమనే చెప్పాలి. ఇవన్నీ పారిశ్రామిక రంగం, నిర్మాణాల కేంద్రాల్లో జరుగుతుంటాయి. అలా కాకుండా నిరుద్యోగులకు ఉపాధి పేరున అప్రెంటిస్‌షిప్ అవకాశాలను అంటగట్టడ మంటే వారి ఎదుగుదలను ట్రైనింగుతో సరిపెట్టినట్టే! గుర్తించిన టాప్ 500 కంపెనీలు అప్రెంటిస్‌లకు రూ. 11,500 చెల్లించే విధంగా విధానాలు రూపొందించారు. వీరందరూ ప్రస్తుతం కేంద్ర పెద్దలను సంతృప్తి పరిచే ఆ పనిలో నిమగమయ్యారు. అయితే ఈ కంపెనీలు అప్రెంటిస్‌షిప్ విధానాన్ని అమలు పరిచేందుకు కేంద్రం మరో బొనాంజా కూడా ప్రకటించింది. ప్రతి కంపెనీ కూడా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సి.ఎస్.ఆర్) కింద సాలీనా తమ లాభాలలో రెండు శాతం సామాజికాభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందులో భాగంగానే వైద్య విద్యాలయాలు, స్వచ్ఛంద సేవా సంస్థల్లో అలాంటి కార్యక్రమాలు కనిపిస్తుంటాయి. అప్రెంటిస్‌షిప్‌లను నియమించుకునే కంపెనీలు ఈ నిబంధనను పాటించనక్కర్లేదని కేంద్రం మార్గదర్శకాలను విడుదల చేసింది. నామమాత్రంగానైనా కడు పేదలకందే వెసులుబాటు కూడా లేకుండా పోయింది. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో కనీసం స్థిరమైన ఉపాధి అయినా కనిపించేది. అయితే ఇందులో సెమీ స్కిల్డ్ ఉపాధిలో నియమితులైన వారు జీవితాంతం అదే పనిలో ప్రమోషన్లు కూడా లేకుండా మగ్గిపోవడం విచారకరం. అయితే ఈ అప్రెంటిస్‌షిప్ విధానంలో అది కూడా లేదు. ఇది ఒక రకంగా నిరుద్యోగ, కార్మికుల శ్రమను దోచి పెట్టుబడిదారులకు లాభాలు కట్టబెట్టేలా కేంద్రం చేసిన కుట్ర!

\- జి. తిరుపతయ్య

సెల్ : 9951300016

వివేక్ దేవ్‌రాయ్ మృతి

న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి ఆర్థిక సలహామండలి మాజీ చీఫ్ వివేక్ దేవ్‌రాయ్ (69) మరణించారు. అనారోగ్యంతో గత కొన్ని రోజులుగా ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారు. నరేంద్ర మోడీ ప్రభుత్వంలో కొంతకాలం పాటు ఆర్థిక సలహాదారుగా ఆయన పనిచేశారు. దేవ్‌రాయ్ మృతి పట్ల రాష్ట్రపతి దౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం వ్యక్తం చేశారు.

ఇది కాశ్మీర్ ప్రజలను అవమానించడమే

- కేంద్ర పాలిత ప్రాంత అవతరణ వేడుకపై తరిగామి



శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌కు వున్న రాష్ట్ర హోదాను తొలగించి, కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చడం ద్వారా కాశ్మీర్ ప్రజల మనసుల్ని గాయపరచిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర పాలిత ప్రాంత స్థాపన దినోత్సవాల పేరుతో నిర్వహిస్తున్న తతంగం ద్వారా ఈ ప్రాంత ప్రజలను అవమానిస్తున్నదని సిపిఎం నేత, కుల్గావ్ నుంచి అయిదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన యూసఫ్ తరిగామి విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఒక చారిత్రిక రాష్ట్రాన్ని మున్సిపాలిటీ స్థాయికి దిగజార్చి జమ్మూ కాశ్మీర్, లడఖ్ వాసులను కేంద్రం అవమానించిందని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించడానికి బిజెపి పూర్తి వ్యతిరేక మార్గంలో నడుస్తోందని అన్నారు. కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం హామీ ఇచ్చినట్టుగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై సుప్రీం కోర్టుకు కేంద్రం ఇచ్చిన హామీని గౌరవించాలని ఆయన కోరారు. జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేయడం ద్వారా ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీసిన కేంద్రం, ఇప్పుడు ఆ పేరుతో అయిదవ వార్షికోత్సవం జరపాలన్న లెఫ్టినెంట్ గవర్నర్ కార్యక్రమం నిర్వహించడాన్ని జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దులా, ఆయన మంత్రివర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఆ కార్యక్రమాన్ని బహిష్కరించారు. పిడిపి నాయకురాలు మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ, కేంద్ర పాలిత ప్రాంతానికి రాష్ట్ర హోదా కల్పించడం చూశాం. కానీ, రాష్ట్రంగా ఉన్న జమ్మూకాశ్మీర్‌ను ముక్కలు చేసి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చడం దేశంలో ఎక్కడూ చూసి ఎరుగం. ఇది వేడుక జరుపుకునే సందర్భం కాదు, చీకటి రోజు అని ఆమె పేర్కొన్నారు.

జమ్ముకాశ్మీర్ యుటి అవతరణ వేడుకలకు పార్టీలు దూరం

జమ్ముకాశ్మీర్‌కు వున్న రాష్ట్ర హోదాను తొలగించి, కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చిన కేంద్రం ఇప్పుడు కేంద్ర పాలిత ప్రాంత స్థాపన దినోత్సవాలను నిర్వహించడాన్ని రాజకీయ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. లెఫ్టినెంట్ గవర్నర్ నిర్వహించిన ఈ వేడుకలను జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దులా, ఆయన మంత్రులు, అక్కడి అన్ని పార్టీలు బహిష్కరించాయి. ఎన్‌సి, సిపిఎం, కాంగ్రెస్‌తోపాటు జమ్ముకాశ్మీర్‌లో అన్ని రాజకీయపార్టీలు కూడా ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకించాయి. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని ఒకవైపు చెబుతూనే మరోవైపు ఈ కార్యక్రమాన్ని కేంద్రం నిర్వహించడం పట్ల తీవ్రంగా వ్యతిరేకించాయి. బిజెపి ద్వంద్వ ప్రమాణాలకు ఈ ఘటన నిదర్శనమని విమర్శించాయి. ఇది ఒక చీకటి రోజు అని పిడిపి నాయకురాలు మెహబూబా ముఫ్తీ పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ పార్టీ కార్యాలయానికి నిప్పు

ఢాకా : దేశం నుండి బహిష్కరణకు గురైన మాజీ అధ్యక్షురాలు షేక్ హసీనాకి మద్దతు ఇచ్చిన బంగ్లాదేశ్ పార్టీ ప్రధాన కార్యాలయానికి ఆందోళనకారులు నిప్పుపెట్టారు. ఢాకాలోని బిజాయ్ నగర్ ప్రాంతంలో ఉన్న జాతీయ పార్టీ కార్యాలయంపై గురువారం రాత్రి ఈ దాడి జరిగినట్లు మీడియా వెల్లడించింది. ఆందోళనకారులు ముందుగా పార్టీ కార్యకర్తలతో ఘర్షణ పడ్డారని, అనంతరం కార్యాలయానికి నిప్పు పెట్టారని తెలిపింది.

दिल्ली विश्वविद्यालय
ఢిల్లీ విశ్వవిద్యాలయం

ప్రకటన నెం.ఆర్& పి/308/2024 **తేదీ: 03.10.2024**

ఢిల్లీ యూనివర్సిటీలోని వివిధ శాఖల్లో 7వ సెంట్రల్ పే కమిషన్ పే మ్యాట్రిక్స్‌లోని అకాడమిక్ పే లెవల్ 13ఏ లో అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుకు నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి సూచించిన దరఖాస్తు ఫారమ్‌లో ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. దరఖాస్తును స్వీకరించడానికి చివరి తేదీ ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణ తేదీ నుండి రెండు వారాల వరకు ఉంటుంది. వివరాల కోసం, దయచేసి యూనివర్సిటీ వెబ్‌సైట్: **www.du.ac.in** ని సందర్శించండి మరియు **"జాబ్స్ అండ్ అఫార్చునిటీస్"** అండర్ ది హెడ్ **"వర్క్ విత్ డియు"** పై క్లిక్ చేయండి.

ఏదైనా అనుబంధం/ సవరణను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో మాత్రమే పోస్ట్ చేయబడుతుంది.

CBC:21231/12/0015/2425 **రిజిస్ట్రార్**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

UMFB గుడివాడ బ్రాంచి - 01461
డి.నెం. 10/52-1, గౌరిశంకరపురం, గుడివాడ-521301, కృష్ణా జిల్లా, ఎపి.

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీతలు/కో-ఆబ్లిగెంట్స్ / హామీదారులు : 1) శ్రీ పోలవరపు జనార్ధన్, తండ్రి : పోలవరపు జగదీశ్వరరావు, డి.నెం. 54-20/8-10సి, ప్లాట్ నెం. 48, రోడ్డు నెం. 3, కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి - 520008. **2) శ్రీమతి పోలవరపు శ్రీదేవి,** డి.నెం. 54-20/8-10సి, ప్లాట్ నెం. 48, రోడ్డు నెం. 3, కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి - 520008. **3) శ్రీ పొట్లూరి వేంకట అప్పారావు,** తండ్రి : సూర్యనారాయణరావు, డి.నెం. 10/154-హెచ్-5, 4వ లైన్, రాజేంద్రనగర్, గుడివాడ, కృష్ణాజిల్లా, ఎపి-521301.

నేచర్ ఆఫ్ లిమిట్	ఋణగ్రహీత పేర్లు	శాంక్షన్ అమౌంట్	బకాయి మొత్తము (రూ.)
AGRCC Loan 014613100016345	శ్రీ పోలవరపు జనార్ధన్	49,50,000/-	Rs. 1,02,82,931.33/-

ప్రాథమిక హామీ : శ్రీ పోలవరపు జనార్ధన్, తండ్రి : జగదీశ్వరరావు గారి పేరిట తూర్పు గోదావరి జిల్లా, సామర్లకోట సబ్ రిజిస్ట్రార్, సామర్లకోట మండలం, భీమవరం గ్రామం, పాత ఆర్.ఎస్.నెం. 89/1, కొత్త ఆర్.ఎస్. నెం. 96/3 వద్ద ఎకరా 1.00 సెంట్లు లేదా 4840 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ భూమి. **ఆస్తికి హద్దులు : తూర్పు :** దొండపాడు పంట కాలువ, **దక్షిణం :** కల్లూరి సీతారత్నం గారి భూమి, **పడమర :** సర్పవరం పంట కాలువ, **ఉత్తరం :** మేకా వరలక్ష్మి గారి భూమి.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.

[illegible]

2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 26-09-2024 **సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

పాక్‌లో ఉగ్రదాడి : తొమ్మిదిమంది బలి

- మరో 27 మందికి గాయాలు

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లోని బలోచిస్తాన్ ప్రావిన్సులో రిమోట్ కంట్రోల్‌తో బాంబును పేల్చిన ఘటనలో తొమ్మిదిమంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఐదుగురు విద్యార్థినులు, ఒక విద్యార్థి, ఒక పోలీసు అధికారి, ఇద్దరు పౌరులు ఉన్నారు. ఈ ఘటనలో 27 మంది గాయపడ్డారు. పోలీసు వ్యాన్‌ను టార్గెట్ చేస్తూ రిమోట్ కంట్రోల్ బ్లాస్ట్‌కు పాల్పడ్డారు. శుక్రవారం ఉదయం 8.35 నిమిషాలకు ఈ ఘటన జరిగింది. మస్తాంగ్ జిల్లాలోని సివిల్ హాస్పిటల్ చౌక్ వద్ద ఉన్న ఓ గర్ల్స్ హై స్కూల్ సమీపంలో పేలుడు సంభవించింది. పార్కింగ్ చేసి ఉన్న మోటర్‌బైక్‌లో పేలుడు పదార్థాన్ని దాచిపెట్టి.. రిమోట్ కంట్రోల్ ద్వారా ఉగ్రవాదులు ఆ బాంబును పేల్చినట్లు అధికారులు తెలిపారు. పోలీసు మొబైల్ వ్యాన్.. పార్కింగ్ బైక్ వద్దకు రాగానే ఐఇడిని పేల్చారు. ఆ పేలుడులో స్కూల్ వ్యాన్ కూడా చిక్కుకున్నది.

శక్తివంతమైన పేలుడు ధాటికి స్కూల్ పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 8 నుంచి 13 ఏళ్ల మధ్య వయసున్న విద్యార్థినులు గాయపడ్డారు. వారిని సమీప ఆస్పత్రికి తీసుకెళ్లారు. తీవ్రంగా గాయపడ్డవారిని క్వెట్టా హాస్పిటల్‌కు తీసుకెళ్లారు.

SWARNA SECURITIES LIMITED
CIN: L52520AP1990PLC011031 Regd.
Off : 27-1-102, II Floor, Swarnalok Complex, Governorpet, Eluru Road, Vijayawada – 520 002, AP.
Phone: +91-0866-2575928, E-Mail: swarnasecurities@rediffmail.com Website: https://www.swarnasecurities.com

30 సెప్టెంబర్ 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని స్టాండలోన్ ఆర్థిక ఫలితాల సంగ్రహం (రూ. లక్షలలో మొత్తం)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-9-2024 ఆడిట్ కానివి	ముగిసిన త్రైమాసికం 30-6-2024 ఆడిట్ కానివి	ముగిసిన త్రైమాసికం 30-9-2023 ఆడిట్ కానివి	ముగిసిన వార్షికం 31-3-2024 ఆడిట్ అయినవి
1	కార్యకలపాల నుండి మొత్తం ఆదాయం (నికరం)	35.74	33.89	31.38	127.33
2	కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను ముందు, మినహాయించిన మరియు/లేదా అసాధారణ అంశములు)	26.95	16.52	23.37	87.51
3	పన్ను ముందు కాలానికి నికర లాభం/(నష్టం) (మినహాయించిన మరియు/లేదా అసాధారణ అంశములు తరువాత)	26.95	16.52	23.37	87.51
4	పన్ను తరువాత కాలానికి నికర లాభం/(నష్టం) (మినహాయించిన మరియు/లేదా అసాధారణ అంశములు తరువాత)	21.95	13.52	18.37	71.51
5	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం	21.95	13.52	18.37	71.51
6	ఈక్విటీ వాటా మూలధనం	300.00	300.00	300.00	300.00
7	రిజర్వులు (ఇంతకుముందు సంవత్సరం బ్యాలన్స్‌షీట్‌లో చూపించిన పునర్మదింపు రిజర్వులు మినహాయించినవి)				29.96
8	వాటా ప్రకారం ఆదాయాలు (ప్రతిది రూ. 10/-) (కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు)				
	బేసిక్ :	0.73	0.45	0.61	2.38
	డైల్యూటెడ్ :	0.73	0.45	0.61	2.38

గమనిక : సెబి (లిస్టింగ్ మరియు ఇతర బహిర్గత అవసరాలు) రెగ్యులేషన్స్, 2015, యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్‌లతో ముగిసిన త్రైమాసికం ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మేట్ ఎగువన ఉంది. ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మేట్ స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ (www.bseindia.com), మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.swarnasecurities.com) అందుబాటులో ఉంటుంది.

స్వర్ణ సెక్యూరిటీస్ లిమిటెడ్ తరపున
సం/-
ఎమ్. మురళీకృష్ణ
చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్ : 01889812

ప్రదేశం : విజయవాడ
తేది : 30.10.2024

కీలక రాష్ట్రాల్లో హారిస్, ట్రంప్ ప్రచారం

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఫలితాలను ప్రభావితం చేయగల కీలక రాష్ట్రాలుగా భావించే అరిజోనా, నెవడా రాష్ట్రాల్లో డెమోక్రాట్, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థులు కమలా హారిస్, డొనాల్డ్ ట్రంప్ ప్రచారం ముమ్మరం చేశారు. ప్రధానంగా మధ్య తరగతి వర్గాల ప్రజల ప్రయోజనాల కోసమే తాను పోరాడుతున్నానని హారిస్ పునరుద్ఘాటించారు. గృహ నిర్మాణ వ్యయాన్ని తగ్గించడం, వైద్యానికయ్యే ఖర్చులను, ఆహార ధరలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గురువారం అరిజోనాలో ఆమె పర్యటించారు నెవడాలోని లాస్ వేగాస్‌లో కూడా ఆమె పర్యటించారు. ఆమెకు మెక్సికన్ రాక్ బాండ్ మనా, ప్యుర్టెరికాన్ పాప్ స్టార్ జెన్నిఫర్ లోపెజ్‌లు మద్దతిస్తున్నారు. కమలాహారిస్‌కే ఓటు వేయాలని వారు లాటిన్ కమ్యూనిటీకి విజ్ఞప్తి చేస్తున్నారు. దేశంలో గర్భస్రావ హక్కులకు హామీ కల్పిస్తామని చెప్పారు. మహిళల స్వేచ్ఛను ట్రంప్ గౌరవించడం లేదని మండిపడ్డారు. మహిళలకు ఇష్టమున్నా లేకపోయినా తాను చేయాలనుకున్నది చేస్తానని ట్రంప్ గురువారం వ్యాఖ్యానించారు. ఆయన గనక మళ్లీ ఎన్నికైతే గర్భస్రావాన్ని నిషేధిస్తారని ఆమె హెచ్చరించారు. తాను గనక అధికారంలోకి వస్తే తమ శరీరాలకు సంబంధించిన నిర్ణయాలను తామే తీసుకునేలా మహిళా హక్కును పరిరక్షిస్తూ చట్టాన్ని తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు నెవడాలోని హెండార్సన్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ట్రంప్ తన ప్రత్యర్థి హారిస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శించారు. అధ్యక్షురాలిగా పోటీ చేసేంత సామర్థ్యం ఆమెకు లేదని, ఆమె ఒక పిల్లని వ్యాఖ్యానించారు. అధ్యక్ష బాధ్యతలను ఆమె నిర్వహించలేదన్నారు. ఆమె బాధ్యతలు నిర్వహించలేకపోతే లక్షలాదిమంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. ఒక చిన్న పిల్లకు వుండే ఆర్థికాంశాల అవగాహన వల్ల మీరు ఉద్యోగాలు కోల్పోవాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్ చిరునామా: చోళాక్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరువికా ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032

స్వాధీనతా ప్రకటన (అనుబంధం 4) (రూల్ 8(1) క్రింద)

ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించమని రుణగ్రహీతలు **(దిగువ పేర్కొన్న పేర్లు మరియు చిరునామాలకు)** మిమ్మల్ని కోరుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదినాటి డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్13 యొక్క ఉప-సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రధానంగా పై పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులతో ఎవరైనా ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారికి పేర్కొన్న మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది. సెక్యూర్డు అసెట్స్ విమోచనానికి అందుబాటులో వున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాలను రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

క్ర. సం.	రుణగ్రహీతల పేరు మరియు చిరునామా & రుణ ఖాతా నెంబరు	డిమాండ్ నోటీసు తేది	బాకీపడిన మొత్తం	స్వాధీనతా ఆస్తి వివరాలు	స్వాధీనతా తేది
1.	రుణ ఖాతా నెంలు: HL01VJ1000007624 దేదీప్య సాయి ప్రదీప్ ద్రాక్షాయణి దొడ్డ **ఇరువురి నివాసం:** ఇ.నెం.5-7/8-56/10, కెబి రావు నగర్, చిట్టినగర్, రాకేష్ పబ్లిక్ స్కూల్ వెనుక, కృష్ణ, 520001. **ఇంకా ఇక్కడ:** ఫ్లాట్ నెం.జి-1, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్ఎస్ నెం.561, ప్లాట్ నెం.40, గొల్లపూడి, విజయవాడ, పోస్ట్ ఆఫీస్ రోడ్, కృష్ణా-521225	22-08-2024	14.08.2024 నాటికి రూ. 23,82,894/- (రూపాయలు ఇరవైమూడు లక్షల ఎనభైరెండు వేల ఎనిమిది వందల తొంభై నాలుగు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	గొల్లపూడి గ్రామం, అదే పంచాయితీ, విజయవాడ రూరల్ మండలం, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లాలోని ప్లాట్ నెం.40, ఎల్‌పి నెం. 63/1982, ఆర్ఎస్ నెం.561, డోర్ నెం.4-153 టు వీలర్ కొరకు 20చ.అ.ల పార్కింగ్ ఏరియా, 130చ.అ.ల ఉమ్మడి ఏరియా, 750 చ.అ.ల ప్లింత్ ఏరియాతో శ్రీ సుబ్రమణేశ్వర రెసిడెన్సీ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.జిఎఫ్-1 కలిగిన అసంపూర్తి ఫ్లాట్‌తో పాటుగా సైటు యొక్క 303.2 చ.గ.లు (253.51 చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలోని 25 చ.గ.లు (20.9 చ.మీ.ల) విస్తీర్ణపు విడదీయలేని భాగం మొత్తం. సరిహద్దులుగా: స్థలానికి సరిహద్దులు: తూర్పు: కాకర్ల చంద్రశేఖర్ రావు ఆస్తి 42.0 అ.లు, దక్షిణం: నూతలపాటి తాతయ్య ఇతరులకు విక్రయించిన ఆస్తి 65.0 అ.లు, పడమర: రోడ్డు 42.0అ.లు, ఉత్తరం: పంచాయతీకి చెందిన ఆస్తి-65.0.లు. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్, మెట్లు, దక్షిణం: నూతలపాటి తాతయ్య ఇతరులకు విక్రయించిన ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: పార్కింగ్ ఏరియా.	స్వాధీనతా తేది: 28-10-2024

తేది: 28 అక్టోబర్, 2024
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ట్రంప్ ఓడిపోతే?

- మళ్లీ ఫలితాలను సవాలు చేస్తాడా?

వాషింగ్టన్ : సెప్టెంబర్‌లో మిచిగాన్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి రిపబ్లికన్ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ నవంబర్ 5న జరిగే అధ్యక్ష ఎన్నికల్లో తన ప్రత్యర్థి డెమొక్రాట్ కమలా హారిస్‌పై గెలవకపోతే ఫలితాలను అంగీకరించబోమని చెప్పారు. "నేను ఓడిపోతే - నేను మీకు చెప్తాను, అది సాధ్యమే. ఎందుకంటే వారు మోసం చేస్తారు. వాళ్లు మోసం చేయడం వల్ల మనం ఓడిపోతాం" అని సెప్టెంబర్‌లో జరిగిన ర్యాలీలో ట్రంప్ అన్నారు. ఈ నెల తొలి మంగళవారంలో నువ్వానేనా అన్నట్టుగా జరుగుతున్న పోటీలో ఇరువురు అభ్యర్థులు తమ ప్రచారాన్ని ఉధృతం చేశారు.

హారిస్ తన ప్రత్యర్థి ట్రంప్‌పై అస్త్రాలు సంధిస్తూ, 'అపరిమిత అధికారాన్ని' హస్తగతం చేసుకునేందుకు యత్నిస్తున్న ఆయనను మరోసారి తిరస్కరిం చాలని హారిస్ అమెరికన్ ఓటర్లను కోరారు.. "అస్థిరమైన, ప్రతీకారంతో రగిలిపోతున్న వ్యక్తి, అపరిమిత అధికారం కోసం ఏమైనా చెయ్యటానికి సిద్ధంగా వున్న వ్యక్తి" ట్రంప్ అని వాషింగ్టన్‌లోని ఎలిప్స్ పార్క్ లో చేసిన ప్రచారంలో ఆమె పేర్కొన్నారు.

ఫలితాలను సవాలు చేస్తారా?

2020 అమెరికా ఎన్నికలలో ట్రంప్ డెమొక్రాట్ బైడెన్ చేతిలో ఓడిపోయిన తర్వాత తనను మోసపూరితంగా ఓడించారని, దానికి వ్యతిరేకంగా పోరాడాలని వైట్ హౌస్ సమీపంలోని ఎలిపిస్ పార్క్ వద్ద మద్దతుదారులను కోరాడు. జనవరి 6,2021న అంటే అధ్యక్ష ఎన్నికలలో ట్రంప్ ఓడిపోయిన రెండు నెలల తర్వాత అతని అనుచర మూకలు కేపిటల్ హిల్స్ (అమెరికన్ పార్లమెంటు)పై దాడి చేశాయి. ఈసారి ట్రంప్ ఓడిపోతే ఫలితాలపై సవాల్ విసురుతారనే భయం పెరుగుతోంది.

అయితే గతసారికి ఈ సారికి తేడా ఏమిటంటే, ట్రంప్ ప్రస్తుతం అధ్యక్షుడు కాదు. అధ్యక్ష ఎన్నికల ఫలితాలను వివాదాస్పదం చేసేందుకు ట్రంప్ శిబిరం ముందస్తుగానే రంగం సిద్ధం చేసుకుంటోంది. దీనికి రిపబ్లికన్ అధికారుల నుంచి మద్దతు కూడా ఉందని గార్డియన్ పత్రిక పేర్కొంది. హారిస్ గనుక విజయం సాధిస్తే దానిపై రాద్ధాంతం చేసేందుకు ట్రంప్ ఇప్పటి నుంచే రంగం సిద్ధం చేస్తున్నాడని పరిశీలకులు పేర్కొంటున్నారు.

మస్క్ మద్దతు

రిపబ్లికన్లు ముందస్తుగా కీలకమైన స్వింగ్ రాష్ట్రాలో 100 కంటే ఎక్కువ వ్యాజ్యాలను దాఖలు చేశారు. పౌరులు కానివారు పెద్ద సంఖ్యలో ఓటు వేస్తారనే నిరాధారమైన వాదనలతో సహా ఎన్నికల అనంతర సవాళ్లకు పునాది వేశారు. ట్రంప్‌కు బహిరంగంగా మద్దతు ఇస్తున్న బిలియనీర్ ఎలోన్ మస్క్ సోషల్ మీడియాలో 'పౌరులు కానివారు' ఓట్లు వేస్తున్నారని చేసిన ప్రచారం విపరీతంగా ప్రజల్లోకి పోయిందని వాషింగ్టన్ పోస్ట్ విశ్లేషించింది. రెండు పార్టీలు - రిపబ్లిక్ మరియు డెమొక్రాట్ - ఓట్ల లెక్కింపును పర్యవేక్షించడానికి , అవకతవకలను నివేదించడానికి వేలాది మంది శిక్షణ పొందిన వాలంటీర్లను పంపాలని ప్లాన్ చేస్తున్నాయి.

ఓట్ల లెక్కింపు సజావుగా జరగటానికి కొత్త చర్యలు

2020నాటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడానికి, ఎన్నికల ఫలితాన్ని తారుమారు చేయకుండా ఉండటానికి అనేక కొత్త రక్షణ చర్యలను తీసుకోవటం జరిగింది.

2022లో ఆమోదించబడిన చట్టం - ఎలక్టోరల్ కౌంట్ రిఫార్మ్ యాక్ట్ - ఎన్నికల ఓటుపై అభ్యంతరాలను పరిమితం చేస్తుంది. ఉపాధ్యక్షుడు ఓట్ల గణనలను మార్చలేరని స్పష్టం చేసింది. రాష్ట్ర గవర్నర్లు మాత్రమే ఓటర్లను ధ్రువీకరించగలరని చట్టం నిర్దేశిస్తుంది. జనవరి 6 తిరుగుబాటు తరువాత కాంగ్రెస్ ఈ చట్టాన్ని రూపొందించింది.

ఎఫ్.నెం.ఏ.12043/2/2024-అడ్మిన్-1
ది నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్
బాబా గంగ్నాథ్ మార్గ్, మునిర్కా, న్యూఢిల్లీ-110 067

ఖాళీల ప్రకటన

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్త సంస్థ, విద్య మరియు శిక్షణ, పరిశోధన మరియు మూల్యాంకనం, కన్సల్టెన్సీ, సలహా మరియు ప్రత్యేకత సేవలు ద్వారా దేశంలో ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను ప్రోత్సహించడానికి ఒక అత్యున్నత సాంకేతిక సంస్థ.
NIHFWలో కింది రెగ్యులర్ పోస్టుల కోసం భారత పౌరుల నుండి డైరెక్టర్, **NIHFW** ద్వారా దరఖాస్తులను ఆహ్వానించారు:

క్ర. నెం.	పోస్ట్ పేరు	మ్యాట్రిక్స్ స్థాయి	పోస్ట్(ల) సంఖ్య	కెటగిరి	రిక్రూట్‌మెంట్ పద్ధతి
1	ప్రొఫెసర్ (ఎపిడెమియాలజీ) (మెడికల్)	అకడమిక్ పే లెవెల్-14 రూ.1,44,200/- నుండి రూ.2,18,200/- + ఎన్‌పిఎ	01	UR	డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విఫలమైతే డిప్యూటేషన్ ద్వారా
2	రీడర్ (కమ్యూనిటీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్)	అకడమిక్ పే లెవెల్- 12 (రూ.79,800/- రూ.2,11,500/-)	01	UR	డైరెక్ట్

దరఖాస్తు ఫారమ్ & ఈ ప్రకటన యొక్క హిందీ వెర్షన్‌తో సహా ఇతర వివరాల కోసం, దయచేసి ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్: **www.nihfw.ac.in** ను సందర్శించండి. దరఖాస్తును స్వీకరించడానికి చివరి తేదీ ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 2 వారాల వరకు ఉంటుంది.

CBC:-17153/11/0002/2425 **డైరెక్టర్, NIHFW**

HDFC BANK We understand your world
డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్
నెం.50-96-5, ప్లాటు నెం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

ముందస్తు అమ్మకం ప్రకటన

Ref. No.HDFC/DFSO/2024-25/4 **తేది.30.10.2024**
టు,
1) మెస్సర్స్ శ్రీ సాయి బాలాజీ ఏజెన్సీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీ గూడె రాంబాబు, ప్లాట్ నెం.184 & 185, ఆర్ ఎస్ నెం.490/1, శ్రీశైలం కాలనీ రోడ్డు, గొల్లపూడి, విజయవాడ-521225.
2) శ్రీ గూడె రాంబాబు, తండ్రి. శ్రీ నరసింహారావు గూడె, డోర్ నెం.1-48, దుగ్గిరాలపాడు, జి. కొందూరు, విజయవాడ, కృష్ణా జిల్లా-521229.
3) శ్రీమతి గూడె రాధా రాణి, భర్త. గూడె రాంబాబు, డోర్ నెం.1-48, దుగ్గిరాలపాడు, జి. కొందూరు, విజయవాడ, కృష్ణా జిల్లా-521229
శ్రీ/శ్రీమతి,
Ref : తేది.18.03.2024 నాటి సర్ఫేసి యాక్ట్, 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద నోటీసు
Ref : స్వాధీనత నోటీసు తేది : 31.05.2024
Ref : మెస్సర్స్ శ్రీ సాయి బాలాజీ ఏజెన్సీస్ ద్వారా పొందిన క్రెడిట్ సౌకర్యాలు
విషయం : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తి యొక్క అమ్మకం ప్రకటన

మేము, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్‌గా, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ యొక్క సెక్షన్ 13(2) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ - 2002 (సర్ఫేసి యాక్ట్ - 2002) ప్రకారం సెక్షన్ 13 క్రింద పైన పేర్కొన్న చట్టంలోని అధికారాలను నియమాలను మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 రూల్ 3 ప్రకారం సంబంధిత అధీకృత అధికారి ద్వారా సెక్షన్ 13(2) ప్రకారం మీకు మా ఖాతాలో ఉన్న బకాయి మొత్తంచెల్లించమని **తేది.18.03.2024** డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున చిరునామాదారులు మా ఖాతాలో ఉన్న ఋణం మొత్తం వడ్డీతో సహా 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

ఖాతాలో పేర్కొన్న చిరునామాదారులైన మీరు పలుమార్లు నోటీసు పంపిన మీరు నోటీసు నిర్లక్ష్యం చేసి చెల్లించడంలో విఫలమయ్యారు. కావున మీరు ఋణం తీసుకున్నప్పుడు మీరు సంతకం చేసిన నియమ నిబంధనలు సర్ఫేసి చట్టం రూల్ 13(4) సెక్షన్ ప్రకారం నోటీసును ఇచ్చ ఉన్నారు [illegible]

స్థిరాస్తుల యొక్క వివరములు

[illegible]

మీరు ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించని పక్షంలో బ్యాంక్ పైన పేర్కొన్న పద్ధతిలో ఆస్తిని విక్రయించబడును.
బ్యాంకుకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు & ఆక్షేపణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడుతుందని దయచేసి గమనించగలరు.

స్థలం : విశాఖపట్నం **సం/- అధీకృత అధికారి, హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లి.,**

HDFC BANK We understand your world
డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్
నెం.50-96-5, ప్లాటు నెం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

ముందస్తు అమ్మకం ప్రకటన

Ref. No.HDFC/DFSO/2024-25/4 3 **తేది.30.10.2024**
టు,
1) మెస్సర్స్ పరిమల ఏజెన్సీస్ (ఋణగ్రహీత), షాప్ నెం.3, మయూరి హైట్స్, కింగ్ మార్కెట్ రోడ్డు ఎదురుగా, కర్నూలు-518001, ఆంధ్రప్రదేశ్.
2) శ్రీ బొగ్గరుపు శరత్ (పార్ట్‌నర్), తండ్రి. బొగ్గరపు సుబ్రహ్మణ్యం, డి.నెం.52/140ఎ, మేడపైన, పెద్దమార్కెట్, కర్నూలు-518001, ఆంధ్రప్రదేశ్.
3) శ్రీ అట్టులూరు విజయ్ కుమార్ (పార్ట్‌నర్), తండ్రి. అట్టులూరు రామస్వామి, డి.నెం.56-10-ఎఫ్, కొండయ్య గేట్, కర్నూలు-518001, ఆంధ్రప్రదేశ్.
4) శ్రీ అట్టులూరు రామస్వామి (హామీదారు), తండ్రి. అట్టులూరు తిరుపతయ్య (లేటు), డి.నెం.56-10-ఎఫ్, కొండయ్య గేట్, కర్నూలు-518001, ఆంధ్రప్రదేశ్.
శ్రీ/శ్రీమతి,
Ref : తేది.12.04.2023 నాటి సర్ఫేసి యాక్ట్, 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద నోటీసు
Ref : స్వాధీనత నోటీసు తేది : 10.07.2023
Ref : మెస్సర్స్ పరిమల ఏజెన్సీస్ ద్వారా పొందిన క్రెడిట్ సౌకర్యాలు
విషయం : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తి యొక్క అమ్మకం ప్రకటన

మేము, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్‌గా, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ యొక్క సెక్షన్ 13(2) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ - 2002 (సర్ఫేసి యాక్ట్ - 2002) ప్రకారం సెక్షన్ 13 క్రింద పైన పేర్కొన్న చట్టంలోని అధికారాలను నియమాలను మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 రూల్ 3 ప్రకారం సంబంధిత అధీకృత అధికారి ద్వారా సెక్షన్ 13(2) ప్రకారం మీకు మా ఖాతాలో ఉన్న బకాయి మొత్తంచెల్లించమని **తేది.12.04.2023** డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున చిరునామాదారులు మా ఖాతాలో ఉన్న ఋణం మొత్తం వడ్డీతో సహా 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

[illegible]

బ్యాంకుకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు & ఆక్షేపణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడుతుందని దయచేసి గమనించగలరు.

స్థలం : విశాఖపట్నం **సం/- అధీకృత అధికారి, హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లి.,**

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- పాఠశాల, కళాశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పెండింగ్‌లో ఉన్న స్కూల్ శానిటేషన్(ఆయా) కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కోరింది. మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల పారిశుద్ధ్య జాయింట్ డైరెక్టర్ గంగాభవానీని యూనియన్ ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి, కార్మికురాలు వి సుజాత శుక్రవారం కలిసి వినతిపత్రం అందించారు. కార్మికులకు నాలుగు నెలల నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. జులై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలను పరిశుభ్రంగా ఉంచుతున్న వర్కర్లు కేవలం రూ.6వేలకు అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని, వీరికి వేతనాలు పెంచాలని కోరారు. ప్రతి నెల 5వ తేదిలోపు వేతనాలు చెల్లించి గుర్తింపు కార్డులు, శానిటేషన్ పరికరాలు, రెండు జతల యునిఫాం ప్రభుత్వమే సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాద బీమా, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. రాజకీయ కక్షసాధింపులతో వర్కర్ల తొలగించొద్దని తెలిపారు. 300 మంది విద్యార్థులకు ఒక ఆయా ఉండటం వల్ల విపరీతమైన పనిభారం పెరుగుతోందని, 50 మంది ఒకరు ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు.

కల్తీ విత్తన సరఫరా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతులకు కల్తీ విత్తనాలు సరఫరా చేసిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, వీటి వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడికి సంఘం అధ్యక్షకార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకరరెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ప్రైవేటు విత్తన సంస్థల స్వార్థప్రయోజనాల కోసం రైతులు బలి కావాల్సి వస్తోందని లేఖలో పేర్కొన్నారు. నెల్లూరు, నంద్యాల జిల్లాల్లో వరి పంటను అధికంగా సాగు చేస్తున్నారని, నెల్లూరు జిల్లా కొండాపురం, నంద్యాల జిల్లా కంబలూరు గ్రామాలలో రైతులు ప్రైవేటు విత్తన సంస్థలు తమకు సరఫరా చేసిన విత్తనాలలో, కల్తీ విత్తనాలు ఉండటంతో నష్టపోయినట్లు గుర్తించి వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. నెల్లూరు జిల్లా అధికారులు విత్తనాల షాపులను తనిఖీ చేసి విత్తన నమూనాలు సేకరించి పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపినట్లు చెప్పారు. ఈ సమస్య వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రిని రైతు సంఘం కోరింది.

ఫిర్యాదుదారుల రక్షణకు నోడల్ అధికారిగా లడ్డా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ ఉద్యోగులపై ఫిర్యాదు చేసే వారికి రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకు సంబంధించి అదనపు డిజిపి, ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్‌చంద్ర లడ్డాను నోడల్ అధికారిగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిరభ్‌కుమార్ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, కార్పొరేషన్లు తదితర ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులపై అవినీతి, అధికార దుర్వినియోగం తదితర ఆరోపణలపై ఫిర్యాదు చేసిన వారికి నోడల్ అధికారి భద్రతను అందిస్తారన్నారు. నోడల్ అధికారి నుంచి సహాయం కోరేవారెవరైనా విజయవాడలోని ఎల్ఐసి కాలనీ, 2వ లైన్‌లో ఉన్న పాపులర్ టవర్స్‌లో ఆయన కార్యాలయంలో కాని, ఫోన్ నంబరు 0866-2428400/2974075 నంబర్లకు ఫోన్‌లోను సంప్రదించవచ్చని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

పోలవరం ప్రాజెక్టును డ్యామ్‌గా మార్చే కుట్ర : అంబటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రత్యేక హోదా రాకుండా ప్రత్యేక ప్యాకేజి పేరుతో రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన టిడిపి కూటమి పార్టీలు ఇప్పుడు పోలవరం ప్రాజెక్టు ఉనికిని దెబ్బతీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని మాజీ జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టు స్థాయి నుంచి దాన్ని డ్యామ్ స్థాయికి తగ్గించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలిపారు. గుంటూరులోని తన నివాసంలో శుక్రవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు జలాశయం 45.72 మీటర్ల ఎత్తులో నిర్మించాల్సి ఉండగా దానిని 41.15 మీటర్ల స్థాయికి తగ్గిస్తున్నారని అన్నారు. 41.15 ఎత్తులో నిర్మిస్తే కేవలం 115.5 టిఎంసిల నీటి నిల్వకు పరిమితం అవుతుందని తెలిపారు. 45.72 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే 194.6 టిఎంసిల నీటిని నిల్వ చేయొచ్చని చెప్పారు. తాము మొదటి దశలో 41.15 మీటర్లు, రెండో దశలో 45.72 మీటర్ల ఎత్తులో నిర్మించాలని ప్రతిపాదిస్తే ఇప్పుడు ఒక దశలోనే 41.15 మీటర్లకు పరిమితం చేస్తున్నట్టు మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించడం సరికాదన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో చంద్రబాబు చేసిన తప్పిదాల వల్ల ఇప్పటి వరకు నిర్మాణం పూర్తి కాలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నందువల్ల పునరావాసం సొమ్ము కేంద్రమే భరించాలని తెలిపారు. పునరావాసం నుంచి తప్పించుకునేందుకు 41.15 మీటర్లకు ప్రాజెక్టును పరిమితం చేసేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీంతో ప్రాజెక్టు భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతోందని తెలిపారు.

అధిక ధరలు, ట్రూ అప్ చార్జీలపై ప్రజాపోరు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - తిరువూరు

అధిక ధరలు, విద్యుత్ ట్రూ అప్ (ఎఫ్ఎపిపిసి) చార్జీల విధింపు, మహిళలపై అఘాయిత్యాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యాన ఈ నెల ఎనిమిది నుంచి 15 వరకు ప్రజాపోరు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పెరిగిన నిత్యావసరాల ధరలు, విద్యుత్ ఛార్జీలు, మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వ వివక్ష, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ, పోలవరం నిర్వాసితుల సమస్యలు, ఇసుక కొరతతో పనుల్లేక కార్మికులు పడుతున్న ఇబ్బందులపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. ఆయా సమస్యలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల ఎనిమిదిన ప్రజాపోరు ప్రారంభమవుతుందని, దీనిలో భాగంగా 15న జిల్లా కలెక్టరేట్లు, తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ విధానాలనే టిడిపి కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శించారు. దీనికితోడు అదనంగా భారాలు వేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో కేవలం పెన్షన్ల పెంపుదల తప్ప మిగిలిన ఏ హామీలనూ అమలు చేయలేదన్నారు. విద్యాదీవెన (ఉపకార వేతనాలు), అమ్మఒడిని కొనసాగించకపోవడంతో విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితి ఎదురవుతోందని, విద్యా సంస్థల యాజమాన్యాలు వారిని పరీక్షలు రాయనివ్వటంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించిన స్మార్ట్ మీటర్లను పగలగొట్టండని ప్రజలకు పిలుపునిచ్చిన మంత్రి నారా లోకేష్ నేడు స్మార్ట్ మీటర్లను ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ఉపాధి లేక యువత ఇబ్బందులు పడుతోందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగాలిస్తామని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక విస్మరించారని చెప్పారు. పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెడుతున్న ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మాత్రం నష్టపరిహారం ఇవ్వడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పక్క కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని గాలికి వదిలేసిన ప్రభుత్వం...పారిశ్రామికవేత్తలతో అనకాపల్లిలో మరో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. కేంద్రం చేపట్టిన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు రాష్ట్ర ప్రభుత్వం తల ఊపినట్లేనా అని ప్రశ్నించారు. విలేకర్ల సమావేశంలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్, కోట కళ్యాణ్, సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

- ఎన్ఆర్ఐలకు లోకేష్ విజ్ఞప్తి
- ముగిసిన అమెరికా పర్యటన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఎన్ఆర్ఐలక్కు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. లోకేష్ అమెరికా పర్యటన శుక్రవారంతో ముగిసింది. చివరి రోజు అట్లాంటా సమీపంలోని కుమ్మింగ్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు ఎన్టీఆర్ అని, దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి అని చెప్పారు. వారం రోజుల అమెరికా పర్యటనలో రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి అవిశ్రాంతంగా పెట్టుబడిదారులను కలిశానని చెప్పారు. మొత్తం 500 కంపెనీలతో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి నుండి సానుకల స్పందన వచ్చిందని తెలిపారు. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపేందుకు సంస్కరణలు తేవాల్సి ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం యువతకు ఉద్యోగాలిస్తే ప్రజాక్షేత్రంలో మరలా నిలబడతామని, దీనికి ఎన్ఆర్ఐలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఎన్ఆర్ఐల్లో కూడా పెద్ద సంఖ్యలో జగన్ బాధితులు ఉన్నట్లు తెలిపారు. విజిలెన్స్ వాళ్లను పంపి వైసిపి ప్రభుత్వం ఇబ్బందులు పెట్టి అడుగడుగునా అవమానించిందని పేర్కొన్నారు. తన రెడ్‌బుక్‌లో ఒక చాప్టర్ ముగిసిందని, రెండో చాప్టర్ ఓపెన్ అయిందన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు త్వరలో మూడో చాప్టర్ కూడా తెరవబోతున్నట్లు తెలిపారు. తప్పు చేసిన వారెవ్వరిని వదిలిపెట్టేది లేదని చెప్పారు. గుడివాడ, గన్నవరం ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్రం కోసం కష్టపడుతున్న సిఎం చంద్రబాబు, లోకేష్ ప్రయత్నాలకు అండగా నిలవాలని కోరారు. ఎన్ఆర్ఐలు వారి నియోజకవర్గాలకు వచ్చిన సమయంలో స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వానికి తాము అండగా ఉంటామని యుఎస్ఎ ఎన్ఆర్ఐ టిడిపి అధ్యక్షులు కోమటి జయరాం అన్నారు.

కర్పూరం ఫ్యాక్టరీలో గ్యాస్‌లీక్

- ఆరుగురు కార్మికులకు అస్వస్థత
- ఇద్దరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి-శింగనమల (అనంతపురం జిల్లా)

అనంతపురం జిల్లా శింగనమల మండలం లోలూరు గ్రామంలోని సప్తగిరి క్యాంపస్ ప్రైవేట్ లిమిటెడ్ కర్పూరం ఫ్యాక్టరీలో శుక్రవారం గ్యాస్ లీకై ఆరుగురు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. లోలూరు గ్రామంలోని కర్పూరం ఫ్యాక్టరీలో ఒక్కసారిగా గ్యాస్ లీకైంది. అదే సమయంలో ఫ్యాక్టరీలో కష్ణ, సుహారాయ్, హరినాథ్ బాబు, లక్ష్మీనారాయణ, నాగేంద్రప్రసాద్, ఓబులేసు పని చేస్తున్నారు. వారిలో ఇద్దరు కార్మికులు అస్వస్థతకు గురై కుప్పకూలి కిందపడిపోయారు. అక్కడికి దగ్గర్లో ఉన్న మరో నలుగురు కార్మికులు వారిని కాపాడేందుకు వెళ్లడంతో వారూ అస్వస్థతకు గురయ్యారు. పరిశ్రమ సిబ్బంది స్పందించి వారిని చికిత్స నిమిత్తం అనంతపురంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ఈ విషయాన్ని బయటకు పొక్కనివ్వకుండా రహస్యంగా పరిశ్రమ యాజమాన్యం వైద్య చికిత్సలు చేయిస్తుంది. బాధిత కుటుంబ సభ్యులు ఎవరూ మీడియాతో మాట్లాడకుండా నియంత్రించినట్లు తెలుస్తోంది. చికిత్స పొందుతున్న ఆరుగురిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సంబంధిత అధికారులు ఈ ఘటనపై ఆరా తీస్తున్నారు.

500 ఎకరాల్లో విమానాశ్రయ అనుబంధ కంపెనీలు

- ఇందులోనే ప్రపంచస్థాయి ఎయిర్ సర్వీస్ యూనివర్శిటీ
- భోగపురం ఎయిర్‌పోర్టు మిగులు భూములపై స్పష్టత ఇచ్చిన ప్రభుత్వం

ప్రజాశక్తి-భోగాపురం

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కోసం సేకరించిన భూమిలో గత ప్రభుత్వం ఖాళీగా ఉంచిన 500 ఎకరాలను ఏం చేయాలనే దానిపై టిడిపి కూటమి ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చింది. ఇందులో విమానాశ్రయానికి సంబంధించి మౌలిక సదుపాయాలు, కంపెనీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవలి ఓ సమావేశంలో కేంద్ర పౌరవిమానాయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు ఈ ఐదువందల ఎకరాలపై ఓ ప్రకటన చేశారు. భోగాపురం విమానాశ్రయమే కాకుండా దానికి సంబంధించిన అనుబంధ కంపెనీలు, యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విమానాశ్రయం నిర్మాణానికి సుమారు 2700 ఎకరాలను భూసేకరణ చేశారు. గత ప్రభుత్వం హయాంలో సేకరించిన భూమిలోని 2200 ఎకరాలు మాత్రమే విమానాశ్రయ నిర్మాణానికి కేటాయించారు. మిగతా ఐదువందల ఎకరాలను గత వైసిపి ప్రభుత్వం తన వద్ద ఉంచుకొంది. ఇందులో ఐటి రంగాన్ని అభివృద్ధి చేసేందుకు వివిధ కంపెనీలు వస్తాయని అప్పట్లో ప్రచారం జరిగింది. ఇంతలో ఎన్నికలు రావడం ప్రభుత్వం మారిన విషయం తెలిసిందే. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించి, సమీక్ష నిర్వహించారు. ఈ ఐదువందలు ఎకరాలు గత ప్రభుత్వం విమానాశ్రయానికి ఇవ్వకుండా వదిలేసిందని చంద్రబాబుకు మాజీ పౌరవిమానాయశాఖ మంత్రి అశోక్ గజపతిరాజు తెలిపారు. అంతేకాక ఇందులో విమానాల మెయింటెనెన్స్ తదితర ఇతర అవసరాలకు ఉపయోగిస్తే బాగుంటుందని సూచించారు. దీనితో చంద్రబాబు దీనిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా విమానాశ్రయానికి సంబంధించి అనేక ఇతర సంస్థలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. దీనితో ఈ ప్రాంతవాసులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

యూనివర్శితో పాటు విమానాశ్రయ అనుబంధ సంస్థలు ఏర్పాటుకు నిర్ణయం

అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు ఎయిర్ కార్గో, సర్వీసెస్‌కు సంబంధించిన మౌలిక సదుపాయాలు, అనుబంధ కంపెనీలు ఈ ఐదువందల ఎకరాల్లో ఏర్పాటు కానున్నాయని విజయవాడలో నాలుగురోజులు క్రిందట జరిగిన సమావేశంలో కేంద్ర పౌరవిమానాయశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. అంతేకాక ఎయిర్ సర్వీసెస్‌కి సంబంధించిన ప్రపంచస్థాయి యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని చంద్రబాబు నిర్ణయించినట్లు వివరించారు.



స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న దళితులు

దళిత యువకులపై దాడి

- పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-కడియం

అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేటలో ముగ్గురు దళిత యువకులపై పెత్తందారులు దాడికి పాల్పడ్డారు. బాధితుల కథనం మేరకు.. మండపేట పట్టణంలో రెల్లి సామాజిక తరగతికి చెందిన బొత్స మోహన్ కిరణ్ తన కుటుంబం సభ్యులతో కలిసి పట్టణంలోని ఒక సినిమా థియేటర్‌కు వెళ్ళారు. ఈ క్రమంలో స్టాండ్‌లో ఉన్న ఒక బైక్ కిందపడిపోయింది. కొద్దిసేపటి తర్వాత మోటార్ సైకిల్ యజమాని, అతని స్నేహితులు వచ్చి బైక్‌ను కిందపడేసిన వారి కోసం థియేటర్ లోపలికి వెళ్లారు. దీంతో కిరణ్ బయటకు వచ్చి మోటార్ సైకిల్ బాగు చేయించి ఇస్తానని చెప్పినా గొడవకు దిగారు. కిరణ్ స్నేహితులైన కొల్లి చంటి, పాలపర్తి చంద్రశేఖర్‌పైనా దాడికి తెగబడ్డారు. ప్రాణభయంతో కిరణ్ అక్కడి నుండి పారిపోయారు. కిరణ్ స్నేహితులను మోటార్ సైకిల్ యజమాని తమ గ్రామమైన మండపేట మండలం ఏడిదకు తీసుకువెళ్లారు. అక్కడ వారిని చేతులు కట్టేసి కులం పేరుతో దూషిస్తూ దాడికి దిగారు. సుమారు 40 మంది దాడికి పాల్పడ్డారని బాధితులు చెబుతున్నారు. ఈ విషయం తెలియడంతో పరిసర ప్రాంతాలకు చెందిన దళితులు పెద్ద ఎత్తున పోలీసు స్టేషన్‌కు చేరుకుని ఆందోళనకు దిగారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఎనిమిది మందిపై అట్రాసిటీ కేసు

ఈ ఘటనలో ఏడిద గ్రామానికి చెందిన ఎనిమిది మందిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు మండపేట రూరల్ సిఐ పి.దొర రాజు తెలిపారు. ఈ కేసులో మరికొందరు నిందితులుగా ఉన్నారని, వారందరినీ గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

రెండు కుటుంబాల మధ్య వివాదం

ముగ్గురి దారుణ హత్య

ప్రజాశక్తి - కాజులూరు

వివాహేతర సంబంధం నేపథ్యంలో కాకినాడ జిల్లా కాజులూరు మండలంలోని శలపాక గ్రామం చిన్నపేటలో గురువారం రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు హత్యకు గురయ్యారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో బత్తుల, పొట్లకాయల కుటుంబాల మధ్య ఘర్షణ నెలకొంది. ఈ ఘర్షణలో బత్తుల రాజు (49) బత్తుల చిన్నయ్య (56) బత్తుల రమేష్ (28) హత్యకు గురయ్యారు. విషయం తెలిసిన వెంటనే ఎస్‌పి విక్రాంత్ పాటిల్ హుటాహుటిన సంఘటనా ప్రాంతానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. గ్రామంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ ఘటనకు సంబంధించి విలేకరులతో కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రఘువీర్ విష్ణు మాట్లాడుతూ.. పొట్లకాయల, బత్తుల కుటుంబాల మధ్య ఒక వివాహేతర సంబంధమే ఈ ఘర్షణకు దారి తీసిందన్నారు.

రాత్రి సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పథకం ప్రకారం పొట్లకాయల నాగేశ్వరరావు, పొట్లకాయల బేబీ, పొట్లకాయల దొరబాబు, పొట్లకాయల సుబ్రహ్మణ్యం, పొట్లకాయల వినోద్ కుమార్ కలిసి బాధితులపై దాడి చేశారు. దీంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించగా, బత్తుల శ్రీను కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుల్లో రాజు, చిన్నయ్య, గాయపడిన శ్రీనివాస్ అన్నదమ్ములు కాగా, రమేష్ చిన్నయ్య కుమారుడు. మృతదేహాలను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కాకినాడ రూరల్ సిఐ చైతన్య కృష్ణ తెలిపారు. ఐదుగురి నిందితులను అరెస్టు చేశారు.

పేలిన ఉల్లిపాయ బాంబులు

- ఒకరు మృతి
- ఎనిమిది మందికి గాయాలు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

దీపావళి పండుగ వేళ ఏలూరు నగరంలో చోటుచేసుకున్న పేలుడు తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా ఎనిమిది మందికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు వన్‌టౌన్‌కు చెందిన దుర్గాసి సుధాకర్ (30) మున్సిపల్ వాటర్ ట్యాంక్ బోర్ ఆపరేటర్‌గా పని చేస్తుంటారు. దీపావళి పండుగ కోసం గురువారం మధ్యాహ్నం పెద్ద సంఖ్యలో ఉల్లిపాయ బాంబులను కొనుగోలు చేశారు. తన స్నేహితుడైన అదే ప్రాంతానికి చెందిన తాబేలు సాయిరాంతో కలిసి స్కూటీపై ఉల్లిపాయ బాంబుల బస్తాను తీసుకెళ్తున్నారు. కొత్తగూడెం సెంటర్‌లోని గౌరీదేవి ఆలయం సమీపంలో రోడ్డుపై ఉన్న గుంతను చూసుకోకుండా వెళ్లడంతో విస్ఫోటనం చెందాయి. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న సుధాకర్ అక్కడికక్కడే మృతి చెందారు. వెనుక కూర్చున్న సాయిరామ్‌తోపాటు అక్కడే రోడ్డుపై ఉన్న మరో ఏడుగురు గాయపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తీవ్ర గాయాల పాలైన సాయిరాంతోపాటు మల్ల పెద్దిరాజు, సతీష్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రులకు తరలించారు. శశి, సురేష్, ఖాదర్, పఠాన్, శీను ప్రస్తుతం ఏలూరు సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సుధాకర్ కుటుంబ సభ్యులను మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం పరామర్శించారు. రూ.15 వేలు మట్టి ఖర్చుల నిమిత్తం అందజేశారు. మున్సిపల్ కార్పొరేషన్ తరపున రూ.2 లక్షలు, పార్టీ తరపున ఒక రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు.

టిడిపి గ్రీవెన్స్ జాబితా విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించనున్న నాయకుల జాబితా విడుదలైంది. ఈ నెల 9వ తేదీ వరకు సంబంధించిన షెడ్యూల్‌ను పార్టీ కార్యాలయంలో శుక్రవారం విడుదల చేశారు. 2వ తేది ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, ఎపిఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ గ్రీవెన్స్ నిర్వహిస్తారు. 4వ తేది మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీమంత్రి పీతల సుజాత, 5వ తేది మంత్రి ఎన్ఎండి ఫరూక్, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య నిర్వహిస్తారు. 6వ తేదిన ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, సీడ్‌ఎపి చైర్మన్ గుణపాటి దీపక్ రెడ్డి, 7వ తేది మంత్రి గుమ్మడి సంధ్యారాణి, పొలిట్ బ్యూరోసభ్యులు ఎండి షరీఫ్ పాల్గొంటారు. 8వ తేది టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, 9వ తేది మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, పల్లా శ్రీనివాస్ నిర్వహిస్తారు.

పొట్టిశ్రీరాములు త్యాగఫలమే రాష్ట్ర అవతరణ: మాల్యాద్రి

పొట్టి శ్రీరాములు త్యాగఫలమే ఆంధ్రప్రదేశ్ అవతరణ అని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టిశ్రీరాములు చిత్రపటానికి మాల్యాద్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందని చెప్పారు. పొట్టిశ్రీరాములు, ఎన్టీఆర్ వంటి మహనీయులు వల్ల ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వి సెజ్ వద్ద ధర్నా చేస్తున్న అభిజిత్ కార్మికులు

వి సెజ్ వద్ద అభిజిత్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - గాజువాక (విశాఖపట్నం)

విశాఖ అచ్యుతాపురం సెజ్‌లోని అభిజిత్ ఫెర్రో టెక్ కంపెనీ అక్రమంగా లే ఆఫ్ ప్రకటించడాన్ని నిరసిస్తూ దువ్వాడలోని వి సెజ్ కార్యాలయం ఎదుట కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. తక్షణమే ఆ కంపెనీని తెరవాలని డిమాండ్ చేశారు. తొలుత కార్మికులు కూర్మన్నపాలెం నుంచి పాదయాత్ర చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్దపెట్టున నినదించారు. ధర్నానుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ అభిజిత్ కార్మికుల సమస్యను 20 రోజుల్లో పరిష్కరించకుంటే వి సెజ్ కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహిస్తామని హెచ్చరించారు. పరిశ్రమల నిర్మాణం కోసం భూములు, ఇళ్లను త్యాగం చేసిన వారి పొట్టకొట్టొద్దని అన్నారు. కార్మికులకు కనీస సమాచారం ఇవ్వకుండా కంపెనీని మూసివేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. కంపెనీ లే ఆఫ్ ప్రకటించి 20 రోజులవుతున్నా ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, అధ్యక్షులు ఆర్.శంకరరావు, ఉపాధ్యక్షులు ఆర్.రాము పాల్గొన్నారు. ధర్నా వద్దకు లేబర్ అధికారి వచ్చి సమస్యను పరిష్కరిస్తామని, బకాయి వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే అభిజిత్ కంపెనీకి నోటీసు ఇచ్చామని తెలిపారు.

వివాహితపై సామూహిక అత్యాచారం, హత్య

ప్రజాశక్తి- కడియం

వివాహితపై సామూహిక అత్యాచారం, హత్య చేసిన ఘటన తూర్పు గోదావరి జిల్లా కడియపులంక నర్సరీల్లో సంచలనంగా మారింది. కూలి పనికి వెళ్లి ఇంటికొస్తున్న ఒంటరి మహిళపై ముగ్గురు యువకులు అత్యాచారానికి పాల్పడడంతోపాటు ఆమె మెడ విరిచి హతమార్చారు. అనంతరం మృతదేహాన్ని కాలువలో పడేశారు. పోలీసుల కథనం మేరకు.. తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం బుర్రిలంక గ్రామానికి చెందిన వివాహిత గత నెల 15న కూలి పనులకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. 16న పోలీసులకు ఆమె భర్త ఫిర్యాదు చేశారు. 17న ఆమె మృతదేహం తూర్పు డెల్టా ప్రధాన కాలువలో చొప్పెల్ల లాకుల వద్ద పోలీసులకు లభించింది. అత్యాచారానికి గురై హత్య చేయబడినట్టు పోలీసులు తమ విచారణలో గుర్తించారు. బుర్రిలంకకు చెందిన దేవర యేసు, వెలుబుడి ప్రవీణ్, లోకిన జయ ప్రసాద్, పొట్టిలంక గ్రామానికి చెందిన దాసరి సురేష్‌ను గురువారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

7 నెలల్లో రూ.48 వేలకోట్ల రుణం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఈ ఆర్థిక సంవత్సరం ఏడు నెలల కాలంలో 48 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రుణంగా తీసుకుంది. రిజర్వ్‌బ్యాంకు నిర్వహించే సెక్యూరిటీల వేలం ద్వారా ఈ రుణాలను తీసుకున్నారు. ఈ మొత్తం రుణాల్లో ఏప్రిల్ నుంచి జూన్ మధ్య కాలం వరకు గత ప్రభుత్వ హయాంలో 23 వేల కోట్లు సేకరించగా, తరువాత వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం 25 వేల కోట్లు రుణంగా తీసుకుంది. ప్రతి నెలా శుక్రవారాల్లో రిజర్వ్‌బ్యాంకు సెక్యూరిటీల వేలం ద్వారా రుణాలు అందిస్తుంది. మంగళవారం అన్ని రాష్ట్రాల నుంచి ఇండెంట్లు ఆహ్వానించడం, వాటిపై శుక్రవారం రుణాలు అందించడం జరుగుతోంది. ఇందులో భాగంగానే మొత్తం ఏడు నెలల్లో 48 వేల కోట్ల వరకు తనఖాల ద్వారా రుణాలు తీసుకున్నారు. ఈ ఏడు నెలల కాలంలో కేవలం ఆరు శుక్రవారాలు మాత్రమే రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం దూరంగా ఉండగా, మిగిలిన అన్ని వారాల్లోనూ సెక్యూరిటీలు తనఖా పెట్టడం గమనార్హం. ఏప్రిల్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఒక్కో శుక్రవారం రుణాలకు వెళ్లకపోగా, అక్టోబర్‌లో రెండు సార్లు రుణాలకు దూరంగా ప్రభుత్వం ఉంది. అలాగే మే నెల్లో అత్యధికంగా 15 వేల కోట్లు రుణాలుగా తీసుకోగా, అత్యల్పంగా సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో మూడేసి వేల కోట్ల చొప్పున రుణ సేకరణ నిర్వహించారు. అలాగే మొత్తం 48 వేల కోట్ల రుణాన్ని 50 విడివిడి రుణ దరఖాస్తులతో తీసుకున్నారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో 74 రోజుల్లో ఎనిమిది పర్యాయాలు 23 వేల కోట్లు సేకరించగా, కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత 140 రోజుల్లో మరో ఎనిమిది సార్లు రుణాలు తీసుకున్నారు.

ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు నెలవారీగా తీసుకున్న రుణాలు (రూ. కోట్లలో)

నెల	రుణం
ఏప్రిల్	6,000
మే	15,000
జూన్	9,000
జూలై	5,000
ఆగస్టు	7,000
సెప్టెంబర్	3,000
అక్టోబర్	3,000
మొత్తం	48,000

స్పెయిన్‌లో వరద బీభత్సం

- 158కి పెరిగిన మృతుల సంఖ్య

బారియో డీ లా టోరే, స్పెయిన్ : కనీవిని ఎరుగని రీతిలో స్పెయిన్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు, వరద బీభత్సంతో ఇప్పటివరకు 158మంది మరణించారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారి సంఖ్య కూడా ఎక్కువగానే వుంది. దీంతో ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం వుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరద బురదలో చిక్కుకుపోయిన కార్లలో, నానిపోయి కూలిన భవనాల్లో ఇంకా మృతదేహాలు వున్నాయేమోనని గాలిస్తున్నారు. వరదల ధాటికి తూర్పు వలెన్సియా ప్రాంతం బాగా దెబ్బతింది. అక్కడే 155 మరణాలు నమోదయ్యాయి. సునామీని గుర్తు తెచ్చేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. కార్లు ఒకదానిపైకి ఒకటి ఎక్కేసి దొంతరలా కనిపిస్తున్నాయి. కూకటి వేళ్లతో సహా కూలిపోయిన వృక్షాలు, తెగిపడిన విద్యుత్ తీగలు, చెల్లాచెదురైన ఇళ్ళల్లోని సామాగ్రి ఇవన్నీ కూడా బురదలో కూరుకుపోయి కనిపిస్తున్నాయి. మధ్యధరా సముద్రతీరంలోని బార్సిలోనా దక్షిణ ప్రాంతమైన వలెన్సియాలో వీధులన్నీ అదే రీతిలో దర్శనమిస్తున్నాయి. ఇరుకైన వీధులను ముంచెత్తిన బురదతో కూడిన వరద ప్రవాహం తీవ్ర విపత్తుకు దారి తీసింది. అకస్మాత్తుగా సంభవించిన వరదల వల్ల వంతెనలు కూలిపోయాయి. రహదారులు గుర్తు పట్టడానికి వీల్లేకుండా ధ్వంసమయ్యాయి. ముందుగా బాధితులకు సాయమందించడమే తమ ప్రధాన కర్తవ్యంగా వుందని స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ చెప్పారు.

రష్యాకు సాయం చేస్తున్నారంటూ

19 భారతీయ కంపెనీలపై అమెరికా ఆంక్షలు

- మరో ఇద్దరు వ్యక్తులపై కూడా

వాషింగ్టన్ : భారత్‌కు చెందిన 19 ప్రైవేటు సంస్థలపైన, ఇద్దరు భారతీయులపైన అమెరికా ఆంక్షలు విధించింది. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న యుద్ధానికి సహాయ సహకారాలు అందిస్తున్నారన్న నెపంతో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 400 సంస్థలు, వ్యక్తులపై అమెరికా ఆంక్షలు విధిస్తూ అగ్ర రాజ్యం ఒక జాబితా విడుదలజేసింది. అందులో భారత్‌కు చెందిన సంస్థలు 19 ఉన్నాయి. చైనా, భారత్, కజకస్తాన్, కిర్గిజ్ టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తదితర దేశాల కంపెనీలపైనా అమెరికా ఇదే విధమైన ఆంక్షలు విధించింది.

అమెరికా నిషేధం విధించిన భారతీయ కంపెనీల్లో ఫుట్రెవో, అసెండ్ యావియేషన్, టిఎస్ఎండి గ్లోబల్, మాస్క్ ట్రాన్స్ తదితర కంపెనీలు వున్నాయి. తాము నిషేధించిన రష్యన్ కంపెనీలతో వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నందునే వీటిని నిషేధ జాబితాలో పెట్టామని అమెరికా విదేశాంగ శాఖ సెలవిచ్చింది. ఈ జాబితాలో డ్రోన్‌లు, విమానాల తయారీ సంస్థలు కూడా వున్నాయి. ఉక్రెయిన్‌పై సాగించే యుద్ధానికి అవసరమైన ఆయుధ వ్యవస్థలను ఈ కంపెనీలు అందచేస్తున్నాయని ఆ ప్రకటన పేర్కొంది. సిక్కు వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూను హత్య చేయడానికి కుట్ర పన్నడంలో భారత జాతీయుని పాత్ర వుందన్న ఆరోపణలపై అమెరికాలో ఇప్పటికే దర్యాప్తు జరుపుతోంది., పరిమిత వనరులతో వ్యూహాత్మ స్వయంప్రతిపత్తిని, అంతర్జాతీయ వాణిజ్యాన్ని దిశా నిర్దేశం చేస్తున్న భారతీయ కంపెనీలకు ఈ ఆంక్షలు సవాళ్లను సృష్టిస్తాయని భారత ఎగుమతి సంస్థల సమాఖ్య డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ వ్యాఖ్యానించారు. ఈసారి గణనీయమైన సంఖ్యలో భారత కంపెనీలను లక్ష్యంగా చేసుకుని అమెరికా విదేశాంగ శాఖ తీసుక్ను నిర్ణయం భారత పరిశ్రమలను, ప్రభుత్వాన్ని భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి అప్రమత్తం చేస్తోందని సంబంధిత వర్గాలు వ్యాఖ్యానించాయి.

మతతత్వ శక్తులను తిప్పికొట్టండి

- రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున కేరళ సిఎం విజయన్ పిలుపు

తిరువనంతపురం : మత రాజకీయ శక్తులు రాష్ట్ర అభివృద్ధిని దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తున్నాయని, వాటి కుతంత్రాలను తిప్పికొట్టాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పిలుపునిచ్చారు. కేరళ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆయన ఎక్స్‌లో ఈ మేరకు పోస్ట్ చేశారు. ఇలాంటి సమయంలో కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా ప్రజలు మానవత్వాన్ని ఆదరించాలని ఆయన కోరారు. పునరుజ్జీవనం, జాతీయ ఉద్యమాల పునాదులపై రాష్ట్ర నిర్మాణం జరిగిందని, రాష్ట్ర సాంస్కృతిక చరిత్రను ప్రజలు లోతుగా పరిశోధించాలని సిఎం సూచించారు. ఆరోగ్యం, విద్యా రంగంలో రాష్ట్ర ప్రగతినిని విజయన్ నొక్కి చెప్పారు. "ఈ రోజు కేరళ ఆవిర్భావ దినోత్సవం. రాష్ట్రం ఏర్పడి 68 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ కాలంలో గణనీయమైన విజయాలు సాధించగలిగాం. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం అనే విలువలను ఎల్లవేళలా కాపాడుతూ.. ప్రజల జీవన ప్రమాణాలు, సంక్షేమంలో రాష్ట్రం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఆరోగ్య, విద్యా రంగాల్లో సాధించిన విజయాలతో కేరళ ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. జాతీయ, పునరుజ్జీవనోద్యమం వేసిన పునాది ఆధారంగానే వీటన్నిటినీ సాధించుకున్నాం. మతతత్వ రాజకీయ శక్తులు రాష్ట్ర ప్రగతిని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇలాంటి తరుణంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నది. సవాళ్లను స్వీకరించి.. కేరళ కీర్తిని ప్రకాశింపజేద్దాం. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా మానవత్వాన్ని అలవర్చుకొని అందరం ముందుకు సాగుదాం. అందరికీ కేరళ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు" అని విజయన్ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. కేరళలోని వయనాడ్ కొండచరియల బాధితుల పునరావాసం విషయంలో కేంద్రం నుంచి ఆర్థిక సాయం లేకపోవటాన్ని రాష్ట్రావతరణ దినోత్సవానికి ఒకరోజు ముందు విజయన్ తప్పుబట్టారు. మోడీ సర్కారు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రం పట్ల కేంద్రం దారుణమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల కేంద్రంతోపాటు కాంగ్రెస్ సైతం విముఖంగా ఉన్నదని ఆరోపించారు. ప్రకృతి వైపరీత్యాల బారిన పడిన ఇతర రాష్ట్రాలకు కేంద్రం సత్వరమే సహాయమందించి, దక్షిణాది రాష్ట్రమైన కేరళకు ఏమీ అందించలేదని విజయన్ పేర్కొన్నారు. దీని వెనక ఉద్దేశపూర్వక, రాజకీయ నిర్లక్ష్యం కనిపిస్తున్నదని వివరించారు.

నాగాలపై దాడి చేసిన వారిని శిక్షించండి

- మణిపూర్ ప్రభుత్వానికి పలు సంఘాల విజ్ఞప్తి

గౌహతి : మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో అక్టోబర్ 31న దాడికి గురైన ఇద్దరు నాగా వ్యక్తులకు న్యాయం చేయాలని రాష్ట్రంలోని బిరేన్ సింగ్ ప్రభుత్వాన్ని పలు సంఘాలు డిమాండ్ చేశాయి. వారిపై మెయితీ రాడికల్ గ్రూప్ అరంబయి తెంగ్గోల్ సభ్యులు దారుణంగా దాడికి పాల్పడ్డారు. సేనాపతి జిల్లాకు చెందిన వి.గ్రంగావో బ్లెసన్ పౌమై, దలా పౌమై అనే ఇద్దరు నాగా వ్యక్తులు తౌబాల్ జిల్లాలో పశువులు కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా దాడి చేశారు. ఈ దాడిని నాగా పీపుల్స్ ఆర్గనైజేషన్, సేనాపతి డిస్ట్రిక్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్, సేనాపతి డిస్ట్రిక్ట్ వుమెన్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిచాయి. తీవ్రంగా దాడి చేయడమే కాకుండా, వారి వద్ద నుంచి రూ.61,400 స్వాధీనం చేసుకున్నారని తెలిపాయి. దాడికి గురైన వ్యక్తులకు న్యాయం చేయాలని, దాడికి పాల్పడిన వారిని 48 గంటల్లో శిక్షించాలని బిరేన్ సింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైతే తమ రక్షణకు, తామే చర్యలు తీసుకుంటామని ఆయా సంఘాలు హెచ్చరించాయి. మణిపూర్‌లో మెయితీలు, కుకీలు, నాగాల మధ్య గత మే నుంచి ఇప్పటి వరకూ జరిగిన హింసాకాండలో 240 మందికి పైగా మరణించారు. 60 వేలకు ప్రజలు నిరాశ్రయులయ్యారు. అయినా హింసాకాండను నిరోధించడంలో బీరేన్‌సింగ్ ప్రభుత్వం విఫలమైంది.

'యురేనియం'పై పోరుకు జెఎసి

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వైసిపి నాయకులు దివాకర్ నాయుడుతో పాటు కప్పట్రాళ్ల, కోటకొండ, బేతపల్లి, చెల్లెల చెలిమెల, బంటుపల్లి కి చెందిన సర్పంచులు చెన్నమనాయుడు, తిమ్మక్క, మహేశ్వర్ రెడ్డి, చిన్నరామప్ప, సూర్యప్రకాష్, సిపిఎం నాయకులు కోటకొండ సూరి, యూసుఫ్ బాష తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 2017లో కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో ఎనిమిది చోట్ల తవ్వకాలు జరిపి యురేనియం నిక్షేపాలను నిర్ధారించారు. ఆ తరువాత 17 ఎకరాల్లో బోర్లు తవ్వేందుకు అటామిక్ మినరల్ డైరక్టరేట్ ఆఫ్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ రీసెర్చి సంస్థ ప్రతిపాదనలు పంపింది. దీంతో గ్రామస్తులు ఆందోళనలకు దిగారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION

'E' Procurement Notice No.27/VMC/CDB/2024-25, Dt.01-11-2024

UGD, HDPE. Pipes, Sumps, Electrical Wiring, Toilets, compound wall, ELSR, Supply of drinking water bubbles (Total 12 works)-Est. Amount 88.75 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen @ www.tender.apeprocurement.gov.in.

S/d- For COMMISSIONER

LAURUS Labs
Chemistry for Better Living

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్
కార్పొరేట్ గుర్తింపు సంఖ్య: L24239AP2005PLC047518
రిజిస్టర్డ్ ఆఫీస్: లారస్ ఎన్‌క్లేవ్, ప్లాట్ ఆఫీస్ 01, ఇ. బోనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 531 021
కార్పొరేట్ ఆఫీస్: 2వ అంతస్తు, సెరీన్ ఛాంబర్స్, రోడ్ నెం. 7, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034, తెలంగాణ.
Phone: +91 40 3980 4333; Fax: +91 040 3980 4320
Email: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

రికార్డు తేది ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 యొక్క నియమాలు మరియు ది సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా లిస్టింగ్ రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 42 మరియు 43ను అనుసరించి, అక్టోబర్ 24, 2024న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆర్థిక సం॥ 2024-25 కొరకు **ప్రతి వాటా (ముఖ విలువ రూ.2/-తో) ఒక్కింటికి రూ.0.40 పై (20%)**గా మధ్యంతర డివిడెండ్ మొత్తం చెల్లించుటకై వాటాదారుల అర్హత నిర్ధారించుటకు కొరకు "రికార్డు తేదీ"ని **నవంబర్ 06, 2024**గా నిర్ణయించబడినది మరియు డివిడెండ్ మొత్తం ప్రకటించిన 30 రోజులలోపు చెల్లించబడుతుంది.
తదుపరి, ఈ ప్రకటన కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.lauruslabs.comలో కూడా అందుబాటులో ఉంటుంది.

బోర్డు ఆదేశం మేరకు
లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ తరపున
సం/- **జి. వెంకటేశ్వర్ రెడ్డి**
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేది: నవంబర్ 01, 2024

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(MINISTRY OF Finance, Government of India)
Ground &1st Floor, 31-31-21,Narayana Bhavanam,Sai Baba Street,Daba Gardens, Visakhapatnam-530020

Paper Publication (Substituted Service)
FORM NO.14 [See regulation 33(2)]

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF THE RECOVERY OF DEBT & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT,1961)

R.P. No. 530 of 2023 in OA No. 1303 of 2018
Union Bank of India (e-Andhra Bank, Benz Circle Branch, Vijayawada,
Versus
Sri. Pasumarthy Rajesh & another

To, **(CD-1) Sri Pasumarthy Rajesh, S/o. Venkata Durga Subramanyam, D.No.4-74, Veerwally, Baplupadu, Vijayawada, Krishna District-520013.**
(CD-2)Mrs. Pasumarthy Sai Sangeetha, W/o.P. Rajesh, D.No.4-74, Veerwally, Bapulapadu Mandal, Vijayawada, Krishna District-520013.

1.This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the presiding officer, Debts Recovery Tribunal Viskhapatanam in **OA/1303/2018** an amount of **Rs.21,52,300/- (Rupees Twenty One Lakhs Fifty Two Thousand Three hundred only)** along with pendentellite and future intrest @14% p.a compounded with quarterly rests from 30-11-2018 till realization and the costs become due against you (Jointly and Severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordence with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **19-11-2024** at 10:30 a.m for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
(a) Such intrest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All Cost, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be take place for recovering the certificate amount due.
(Given under my hand and seal of this Tribunal on this date :15-10-2024)

(B.N.S.V.S.K. BANGARRAJU)
RECOVERY OFFICER

సెంట్రల్ గాజాపై దాడి

- **55మంది మృతి**
- కాల్పుల విరమణకు ఇజ్రాయిలే అడ్డంకి: లెబనాన్ ప్రధాని
- విపరీతమైన చలి, ఆకలితో అలమటిస్తున్న పాలస్తీనీయులు

గాజా/ బీరుట్ : సెంట్రల్ గాజాలోని దేర్ ఎల్ బాలాహ్, నుస్రత్ శరణార్థ శిబిరం, అజ్ జవైదా ఏరియాల్లో ఇజ్రాయిల్ బాంబుల వర్షం కురిపించడంతో 55మంది చనిపోయారు. మృతుల్లో మహిళలు, పిల్లలే ఎక్కువగా వున్నారు. 47 మృతదేహాలు ఆస్పత్రికి చేరుకున్నాయని అల్ అక్సా ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. నస్రత్ ఏరియాలో పౌర నివాస ప్రాంతంపై ఇజ్రాయిల్ క్రూరమైన దాడులకు తెగబడింది. మొదటి దాడి నుండి బతికి బయటపడి తప్పించుకుని వెళుతున్న వారిపైనే రెండోసారి దాడి జరగడంతో నష్టం ఎక్కువగా ఉన్నట్లు వఫా పేర్కొంది.

దక్షిణ గాజాలోని అల్ మావసి ఏరియాలో జరిగిన దాడిలో ముగ్గురు పాలస్తీనియన్లు మరణించారు. గాజాలో ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 43,259కి చేరింది.

మరోవైపు బీరుట్ శివారు ప్రాంతాల్లో గత 24 గంటల్లో ఓ డజను సార్లు దాడి చేసింది. తూర్పు లెబనాన్‌లోని బాల్‌బెక్ ఏరియాలో జరిగిన దాడిలో ఇద్దరు మరణించారు. ఈ ప్రాంతంలో యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రకటించిన ప్రాచీన రోమన్ అవశేషాలు వుండేవి. అవన్నీ నాశనమైపోయాయి. లెబనాన్‌పై ఇజ్రాయిల్ గత నెల రోజులుగా సాగిస్తున్న దాడుల్లో ఇంతవరకు 2,867 మంది చనిపోయారు. మరో 13,047మంది గాయపడ్డారు..

కాల్పుల విరమణకు వారు సిద్ధంగా లేరు : లెబనాన్ ప్రధాని

ఇజ్రాయిల్ దురాక్రమణ పూరిత దాడులు అంతకంతకూ విస్తరిస్తుండడం పట్ల లెబనాన్ ప్రధాని నజీబ్ మికాతి ఆందోళన వ్యక్తం చేశారు. కాల్పుల విరమణకు తాము సుముఖత చూపినా ఇజ్రాయిల్ దీనికి సిద్ధపడడం లేదని ఆయన అన్నారు.బీరుట్‌లోని దక్షిణ శివారులో జరిగిన విధ్వంసం, వినాశనానికి సంబంధించిన వీడియో చూస్తుంటే నష్టం ఏ స్థాయిలో వుందో అర్థమవుతోందని స్థానిక మీడియా పేర్కొంది.

చలి, ఆకలితో పోరాటం

తూర్పు లెబనాన్‌లో వరుస దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో చెల్లాచెదురైన వేలాదిమంది ప్రజలు తీవ్రమైన చలి, ఆకలితో పోరాడాల్సి వస్తోంది. రాత్రి వేళల్లో 6డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రత పడిపోతోంది. పట్టణాల్లో నిత్యావసర సరఫరాలు కూడా సరిగా అందడం లేదు. బాంబు దాడికి భయపడి ఇల్లు వదిలివెళుతున్నామంటే చలి, ఆకలితో చనిపోయే పరిస్థితులే కనిపిస్తున్నాయని నిర్వాసిత శిబిరంలో తల దాచుకున్న ఇద్దరు పిల్లల తల్లి వ్యాఖ్యానించారు.

ఇరాక్ గడ్డపై నుండి దాడికి సిద్ధమైన ఇరాన్

టెహరాన్ : ఇజ్రాయెల్‌పై మరోసారి దాడికి ఇరాన్ సిద్ధమవున్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. ఇరాక్ గడ్డ పైనుండి ఇరాన్ దాడులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఇజ్రాయెల్ నిఘా వర్గాలు కట్టు కథలల్లుతున్నాయి. పెద్ద ఎత్తున డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులలో ఈ దాడులు జరిపేందుకు ఇరాన్ చూస్తోందని యాక్సియోస్ రిపోర్టు పేర్కొంది. ఇరాక్‌లోని ఇరాన్ అనుకూల మిలిటెంట్ల ద్వారా ఈ దాడిని చేపట్టేందుకు ఆ దేశం సిద్ధమవుతున్నట్లు ఆ నివేదిక పేర్కొంది.

మరింత మెరుగ్గా దీపం-2

(మొదటి పేజీ తరువాయి)

ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ అనంతరం లబ్ధిదారుని ఇంట టీ తయారు చేస్తున్న సిఎం

చిన్నాభిన్నంగా ఉన్నా టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ సప్నిల్ దినకర్ పుండ్కర్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వయంగా టీ చేసిన చంద్రబాబు

ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీలో భాగంగా ఈదుపురానికి చెందిన అంబటి శాంతమ్మ అనే లబ్ధిదారుడి ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. గ్యాస్ స్టవ్ వెలిగించి, తానే స్వయంగా టీ తయారు చేసి అక్కడ ఉన్న మంత్రులకు అందించారు. అక్కడ్నుంచి మరో లబ్ధిదారు బలిజపల్లి జానకి ఇంటికి వెళ్లి ఆమెతో మాట్లాడి పింఛన్ అందించారు. అనంతరం ఉచిత గ్యాస్ సిలిండర్లతో పంపిణీకి సిద్ధం చేసిన వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు.

మీడియాపై ఆంక్షలు

ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా మీడియాపై తీవ్ర ఆంక్షలు విధించింది. పకొన్ని మీడియా ఛానళ్లకు, పత్రికలకు పాసులు కూడా మంజూరు చేయలేదు. ప్రభుత్వ కార్యక్రమానికి కొన్ని మీడియా ఛానళ్లను దూరంగా ఉంచడంపై జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

హర్యానా ఎన్నికల్లో అక్రమాలపై కోర్టుకు వెళ్తాం

- హెచ్చరించిన కాంగ్రెస్

న్యూఢిల్లీ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయనే తమ ఫిర్యాదులపై విచారణ కోసం న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తామని, కోర్టును కూడా ఆశ్రయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌ను శుక్రవారం హెచ్చరించింది. హర్యానా ఎన్నికల్లో అక్రమాలపై తమ ఫిర్యాదులను ఇసి తిరస్కరించడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. తటస్థంగా ఉంటడం అనే లక్షణాన్ని ఇసి వదులుకుందని కాంగ్రెస్ మండిపడింది. తమ ఫిర్యాదులను ఇసి తిరస్కరించడం మొత్తం ఫలితాల విశ్వసనీయతపై అనుమానం వ్యక్తమవుతుందని పేర్కొంది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఇసికి లేఖ రాసింది. ఈ లేఖపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు కెసి వేణుగోపాల్, అశోక్ గెహ్లాట్, భూపేందర్ హుడా, జైరాం రమేష్, పవన్ ఖేరా, అజయ్ మాకెన్, అభిషేక్ సింఘ్వీ, ఉదయ్ భాన్, పర్తాప్ బజ్వా సంతకాలు చేశారు. 'కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదులపై ఇసి ప్రతిస్పందననను జాగ్రత్తగా అధ్యయనం చేశాం. హర్యానా ఎన్నికలకు ఇసి క్లీన్‌చిట్ ఇచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఇసి ప్రతిస్పందనపై స్పందించాలని మేం ముందుగా అనుకోలేదు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఇసి ఉపయోగించిన భాష, కాంగ్రెస్‌పై ఇసి చేసిన ఆరోపణలు మమ్మల్ని స్పందించేవిధంగా చేశాయి' అని లేఖలో నాయకులు పేర్కొన్నారు. తమ ఫిర్యాదులపై ఇసి ఇచ్చిన ప్రత్యుత్తరం అణిచివేసే స్వరంలో ఉందని విమర్శించారు. ఇసి తటస్థత అనే లక్షణాన్ని వదిలి వేసుకుంటుందనే అభిప్రాయం కలుగుతోందని, నిర్ణయాలను తీసుకోవాల్సిన వ్యక్తులు ఫిర్యాదులు చేసే పార్టీపై దాడి చేయరని కాంగ్రెస్ నాయకులు లేఖలో పేర్కొన్నారు.

ఉక్కు ప్రైవేటీకరణ విరమించుకోకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ.. ఈ కర్మాగారాన్ని పోస్కో కంపెనీకి అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. ఆ ఒప్పందం జరగలేదని బిజెపి నాయకులు చెప్పగలరా ? అని ప్రశ్నించారు. ఉక్కుపై కుట్రలను విద్యార్థి, యువజనలోకం తిప్పికొట్టాలని కోరారు. ఎస్ఎఫ్ఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎల్‌జె.నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కన్వెన్షన్‌లో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, పిడిఎస్ఒ నాయకులు భాను, ఎఐడిఎస్ఒ నాయకులు హరీష్ కుమార్, సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు జె.అయోధ్యరాం, యు.రామస్వామి, ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కామేశ్వరి పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

వాహన స్వీయ లోడింగ్ కాంక్రీట్ మిక్చర్ అమ్మకానికి వేలం - అమ్మకానికి నోటీసు

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ పట్రా కాంక్రీట్ సొల్యూషన్స్, ప్రొ॥ శ్రీ పట్రా శివ కుమార్ కొండలు, 2వ అంతస్తు, ఫ్లాట్ నెం. 202, బొప్పనాస్ ఎస్.ఎ.ఎస్. క్లాసిక్, కొత్తపేట, గన్నవరం, ఆంధ్రప్రదేశ్-521101. **2) మెస్సర్స్ పట్రా కాంక్రీట్ సొల్యూషన్స్, ప్రొ॥ శ్రీ పట్రా శివ కుమార్ కొండలు,** డి.నెం. 7-86/1, కొత్తపేట, గన్నవరం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521101

దిగువ వివరించిన వాహనం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు హైపోథికేటెడ్/చార్జ్ చేయబడింది. దీనిని భౌతిక స్వాధీనాన్ని అధీకృత అధికారి తీసుకున్నారని సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు/హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన వాహనం క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీత మెస్సర్స్ పట్రా కాంక్రీట్ సొల్యూషన్స్, ప్రొ॥ శ్రీ పట్రా శివ కుమార్ కొండలు నుండి ది. 29-09-2022 నాటికి రావలసిన **బకాయి** మొత్తం **రూ. 55,88,633.58/-** (అక్షరాలా యాభై ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల ఆరు వందల ముప్పై మూడు రూపాయల యాభై ఎనిమిది పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 19-11-2024**న **వాహనం** విక్రయించేందుకు నిర్ణయించడమైనది.
సురక్షిత ఆస్తుల రిజర్వు ధర మరియు ఇ.యం.డి. డిపాజిట్ వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

No.	Description of Vechicle	Details
1	రిజిస్ట్రేషన్ నెంబర్	AP 16 FD 0738
2	రిజిస్టర్డ్ యజమాని	Patra Concrete Solutions
3	రిజిస్ట్రేషన్ తేది	17-04-2018, Valid up to 16-04-2033
4	వెహికల్ క్లాస్ / రంగు	Self Loading Concrete Mixture
5	ఆయిల్ వాడకం	Diesel
6	తయారీ / మోడల్ / బాడీ / టైప్	Ajax Engineering Pvt.Ltd. Ajax Agro 4000 SLCM
7	ఛాసిస్ నెంబర్	AF1ARG40CCJ005984
8	ఇంజన్ నెంబర్	4H.3306/1820371
9	తయారీ సంవత్సరం	03 / 2018
10	రవాణా శాఖ	Vijayawada
11	రోడ్డు / లైఫ్ టాక్స్	Valid up to 15-04-2030

రిజర్వు ధర / ఇయండి / బిడ్ ఇంక్రిమెంట్ :
రిజర్వు ధర : రూ. **8,50,000/- + 18% జిఎస్‌టి**
(అక్షరాలా ఎనిమిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే + 18% జిఎస్‌టి)
ఇ.యం.డి. : రూ. **85,000/-** (అక్షరాలా ఎనభై ఐదు వేల రూపాయలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ. **10,000/-** (అక్షరాలా పదివేల రూపాయలు మాత్రమే)

ఆస్తిపై బ్యాంక్‌కు ఎలాంటి భారాలు లేవు.
- వేలం మా బ్రాంచిలో మాన్యువల్ మోడ్‌లో అంటే పబ్లిక్ వేలం ద్వారా నిర్వహించబడుతుంది.
- రిజిస్ట్రేషన్ మరియు బిడ్డింగ్ నియమాలు మరియు విక్రయ నిబంధనలు మరియు షరతుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, 4వ అంతస్తు, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఎపి-520001
- పైన పేర్కొన్న విధంగా వేలం విక్రయానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులు మా శాఖలో అందుబాటులో ఉన్నాయి.

అధీకృత అధికారి, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.
ప్రదేశం : విజయవాడ, తేది : 23-10-2024

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

O.A. No.452 OF 2024

Between :
M/s. HDFC Bank Ltd, Rep, by its Authorized Officer, Office at D.No.50-96-5, Plot No.175, Opp. Old SBH, Near NRI Hospital, Seethammadhara, Visakhapatnam ... **APPLICANT**
And
1. M/s Style N Style and others ... **DEFENDANTS**

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS NO. D1 to D6 BY WAY OF PAPER PUBLICATION

D1. M/s Style N Style, (Retail Sale In Specialised Stores of Pharmaceutical And Medical Goods, Cosmetic And Toilet Articles; Textiles, Clothing, Footwear And Leather Goods Products) Rep by its Mang. Partner. Mr. Perkam Venkata Subba Rao, Door No.12-13/60, Main Road, Tarnaka, HyderabadTelangana Formerly AP-500 007
@
M/s. STYLE N STYLE, Rep by its Mang. Partner Mr. Perkam Venkata Subba Rao, Dr.No.37-1-58, Trunk Road, Ongole-523001.
D2. Mr. Perakam Venkata Subba Rao, S/o Mr. P. Chenchaiah, D.No.12-13-1157/202, Street No.11, Narayana Concept School, Tarnaka, Hyderabad, Telangana Formerly AP-500 007.
D3 Mr. Pati Bandla Sreeramulu, S/o Mr. Pari Bandala Veera Swamy, D.No.12-13-1157/202 ,Street No. 11,Narayana Concept School, Tarnaka, Hyderabad, Telangana Formerly AP-500 007.
D4 Mrs. Perakam Sree Lakshmi, W/o Mr. Perakam Venkata Subba Rao, D.No.12-13-1157/202,Street No. 11,Narayana Concept School, Tarnaka, Hyderabad, Telangana Formerly AP-500 007.
D5 Mr. Idimukkala Srikrishna Prasad, S/o Gopalakrishnaiah, D.No.48-1-35C, Marathipalem Ward-14, Ongole, Andhra Pradesh-523 001.
D6 Mr.Golla Prasad Babu, S/o Kuppuswamy, D.No.26-23-25, Gandhinagar, Vijayawada, Andhra Pradesh-520 003.
... **DEFENDANTS**

1. WHEREAS, the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m or at such time immediately thereafter according to the convenience of Tribunal on **06/11/2024.** You are directed to collect the copy of the application and annexure on your appearance before the Tribunal.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader / Advocate duly instructed.
4. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this the 1st day of November, 2024

Signature of the Officer
Authorized to Issue Summons

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
UMFB గుడివాడ బ్రాంచి - 01461
డి.నెం. 10/52-1, గౌరిశంకరపురం, గుడివాడ-521301, కృష్ణా జిల్లా, ఎపి.

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీతలు/కో-ఆబ్లిగెంట్/హామీదారులు : 1) శ్రీమతి పోలవరపు శ్రీదేవి, డి.నెం. 54-20/8-10సి, ప్లాట్ నెం. 48, రోడ్డు నెం. 3, కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి - 520008. **2) శ్రీ పోలవరపు జనార్ధన్,** తండ్రి : పోలవరపు జగదీశ్వరరావు, డి.నెం. 54-20/8-10సి, ప్లాట్ నెం. 48, రోడ్డు నెం. 3, కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి - 520008. **3) శ్రీ పొట్లూరి వేంకట అప్పారావు,** తండ్రి : సూర్యనారాయణరావు, డి.నెం. 10/154-హెచ్-5, 4వ లైన్, రాజేంద్రనగర్, గుడివాడ, కృష్ణాజిల్లా, ఎపి-521301.

నేచర్ ఆఫ్ లిమిట్	ఋణగ్రహీత పేర్లు	శాంక్షన్ అమౌంట్	బకాయి మొత్తము (రూ.)
AGRCC Loan 014613100016327	శ్రీమతి పోలవరపు శ్రీదేవి	47,00,000/-	Rs. 97,65,813.76/-

ప్రాథమిక హామీ : శ్రీ పోలవరపు శ్రీదేవి, భర్త : జనార్ధన్ గారి పేరిట తూర్పు గోదావరి జిల్లా, సామర్లకోట సబ్ రిజిస్ట్రార్, సామర్లకోట మండలం, భీమవరం గ్రామం, పాత ఆర్.ఎస్.నెం. 89, కొత్త ఆర్.ఎస్. నెం. 96/3 వద్ద ఎకరా 1.45 సెంట్లు లేదా 7018 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ భూమి. **ఐటమ్ నెం. 1 : మొత్తం ఎకరా 4.30 సెంట్ల భూమి నందు ఎకరా 2.10 సెంట్లు అందలి ఎకరా 0.60 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. హద్దులు : తూర్పు :** దొండపాడు పంట కాలువ, **దక్షిణం :** మేకా వరలక్ష్మి గారి భూమి, **పడమర :** సర్పవరం పంట కాలువ, **ఉత్తరం :** చేకూరి భారతి గారి భూమి. **ఐటమ్ నెం. 2 : మొత్తం ఎకరా 4.30 సెంట్ల భూమి నందు ఎకరా 2.10 సెంట్లు అందలి ఎకరా 0.50 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. హద్దులు : తూర్పు :** దొండపాడు పంట కాలువ, **దక్షిణం :** పోలవరపు జనార్ధన్ గారి భూమి, **పడమర :** సర్పవరం పంట కాలువ, **ఉత్తరం :** మేకా సౌజన్య గారి భూమి. **ఐటమ్ నెం. 3 : మొత్తం ఎకరా 4.30 సెంట్ల భూమి నందు ఎకరా 0.35 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. హద్దులు : తూర్పు :** దొండపాడు పంట కాలువ, **దక్షిణం :** మేకా సౌజన్య గారి భూమి, **పడమర :** సర్పవరం పంట కాలువ, **ఉత్తరం :** కల్లూరి వెంకట నరేంద్రబాబు గారి భూమి.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **AGRCC లోన్ అకౌంట్ (014613100016327)** క్రింద మా **UMFB గుడివాడ బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతా ను ది. 28-11-2019** న **నిరర్ధక ఆస్తిగా (NPA)** వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 26-09-2024 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రమే విలువైన సంపద

పంచాక్షరి అనే చిన్న గూడెంలో వీరన్న ఒక కుమ్మరి ఉన్నాడు. కుండలు, మట్టి పాత్రలు చేయడంలో అతడు చాలా సిద్ధహస్తుడు. ఒక రోజు వీరన్న ఒక పెద్ద మట్టి బెడ్డని కొట్టే పని పెట్టుకున్నాడు. కొన్ని గంటలు కష్టపడి పని చేశాడు. చాలా ఎండగా ఉండటం వల్ల అలిసిపోయి, నీడపట్టున కాసేపు విశ్రాంతి తీసుకున్నాడు. కొద్ది సేపటికి అటుగా పల్లకీలో రాజు, వెంట సైనికులు పెద్ద ఊరేగింపు కనిపించింది. వారంతా చెమటలు కక్కుతూ ఎండ తీవ్రతకి అలసిపోయి ఉన్నారు. వీరన్న వాళ్లని ఆపి దాహం తీర్చుకోండని, తన కుండలో నీళ్లను ఇచ్చాడు. పక్కనే ఉన్న తమ గూడేనికి వచ్చి కాసేపు విశ్రాంతి కూడా తీసుకోమని కోరాడు. రాజు కూడా సరేనన్నారు.

గూడెం జనం రాజు గారిని, వారి పరివారాన్ని ఎంతో సాదరంగా ఆహ్వానించారు. గూడెంలో దొరికే తాటి ముంజులు, కొబ్బరి బోండాలు, సపోటాలు వంటి ఎన్నో రకరకాల పండ్లు, ఫలహారాలతో ఆతిథ్యం ఇచ్చారు. తమ గూడెంలో తయారు చేసిన రకరకాల వస్తువుల్ని, బొమ్మల్ని కూడా చూపించారు. ఆ శ్రమజీవుల నైపుణ్యానికి రాజు ఎంతగానో ఆశ్చర్యపోయాడు. ప్రతి ఒక్కరూ వాళ్ళు తయారు చేసిన ఒక్కో అందమైన వస్తువును, బొమ్మలను రాజుకి బహుమానంగా ఇచ్చారు.

వారి ఆప్యాయతకి రాజు ఎంతో సంతోషించారు. వారికి ఏదైనా ధన సహాయం చేస్తే బాగుండు అనుకున్నారు. ఆలోచన వచ్చిందే తడవుగా పల్లకిలో ఉన్న ఓ బంగారు నాణేల మూటని తెప్పించి అక్కడ ఉన్న వారికి ఇవ్వబోయారు. అప్పుడు వీరన్న 'మహారాజా.. క్షమించండి. మేము ఇప్పుడు 'శ్రమ' అనే విలువైన ధనాన్ని కలిగి ఉన్నాం. మాకిప్పుడు ఏ లోటూ లేదు. మీరు ఏమైనా సహాయం చేయదలిస్తే మాకు ఏదైనా పని ఇప్పించండి చాలు' అన్నాడు.

రాజుకి వీరన్న మాటలు సబబుగా తోచాయి. ప్రజల నుండి పన్ను రూపంలో వసూలు చేసిన ధనాన్ని ప్రజలందరికీ ఉపయోగపడే పనులకే వినియోగించాలి తప్ప, ఉచితంగా పంచకూడదని గ్రహించాడు 'ఆ శ్రమ జీవులందరికీ కావాల్సింది చేతినిండా పని, తద్వారా వచ్చే ఆదాయం. అంతే తప్ప ఉచితంగా ఇచ్చే నాణేలు కాదు' అనుకొని తాను కట్టబోయే అతి పెద్ద కర్మాగారానికి గూడెంలోని వారందరినీ ఎవరి నైపుణ్యాన్ని తగినట్టుగా వారికి పని అప్ప జెప్పాల్సిందిగా మంత్రిని ఆజ్ఞాపించారు.

- పేలూరి వెంకట మీనాక్షి,
99126 01765.

నేను గీసిన బొమ్మ

గుంపెన మోహన వంశీ,
7వ తరగతి,
మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం స్కూల్,
మంచికలపూడి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అంతరిక్షంలో ఆమె ఆరోగ్యం..

కొందరి పేర్లకు పరిచయం అక్కర్లేదు. వాళ్లు సాధించిన ఘనత, శక్తిసామర్థ్యాలు వాళ్లని ప్రత్యేకంగా నిలబెడతాయి, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తాయి. అలాంటివారిలో ఒకరే వ్యోమగామి (ఆస్ట్రోనాట్) సునీతా విలియమ్స్. భారత సంతతికి చెందిన 58 ఏళ్ల సునీత దీర్ఘకాలంగా నాసా వ్యోమగామిగా ఉన్నారు. 8 రోజుల మిషన్ కోసం 61 ఏళ్ల బారీ బుచ్ విల్‌మోర్‌తో పాటు 2024 జూన్‌లో ఆమె అంతరిక్షయానం చేశారు. నాలుగు నెలలు గడిచినా వాళ్లు ఇప్పటివరకు భూమ్మీదకి రాలేదు. మరో 4 నెలల వరకు వచ్చే అవకాశం లేదని వార్తాకథనాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో గురుత్వాకర్షణ శక్తికి దూరంగా ఉన్న వాళ్ల ఆరోగ్యంపై అనేక కథనాలు మీడియాలో వెలువడుతున్నాయి.

పదేళ్ల క్రితం అంటే 2014లో లింగం ఆధారంగా అంతరిక్ష ప్రభావంపై నాసా ఒక అధ్యయనం చేసింది. వ్యోమగాముల ప్రవర్తన, మానసిక స్థితిపై అంతరిక్ష వాతావరణంలో ఎలాంటి ప్రభావం కనిపించలేదు. నిద్రలో తేడాలు లేవు. కానీ రోజురోజుకూ శరీరం మార్పుకు లోనైంది. ముఖ్యంగా మహిళా వ్యోమగాముల్లో జరిగే మార్పులపై నివేదిక చెప్పిన అంశాలను ఒకసారి పరిశీలిద్దాం.

ఎముకలు, కండరాల ఆరోగ్యంపై ప్రభావం..

గురుత్వాకర్షణ శక్తి లేని (మైక్రోగ్రావిటి) అంతరిక్ష వాతావరణంలో మానవ శరీరం ఎక్కువ రోజులు ఉండాల్సి వస్తే ఎముకల సాంద్రత, కండరాల నష్టం వాటిల్లుతుంది. సాధారణంగా భూమిపై గురుత్వాకర్షణ శక్తి ఉండడం వల్ల ఎముకలు, కండరాలు ఏవిధమైన ప్రభావానికి గురికావు. అయితే అంతరిక్షంలో గడుపుతున్న పురుషులు, మహిళలు ఇద్దరూ ఈ ప్రభావానికి లోనవుతారు. ముఖ్యంగా హార్మోన్ల అసమతుల్యత వల్ల మహిళలకు ఈ ప్రమాదం ఎక్కువగా కనిపిస్తుంది. స్త్రీలలో సాధారణంగా ఎముకల సాంద్రత పురుషుల కంటే తక్కువగా ఉంటుంది.

ప్లాస్మా నష్టం.. రేడియేషన్ ప్రమాదాలు..

నివేదిక ప్రకారం అంతరిక్ష యాత్రల సమయంలో పురుషుల కంటే మహిళలు ఎక్కువగా రక్తంలో ప్లాస్మాని కోల్పోతారు. ఒత్తిడి స్థాయిల్లో కూడా హెచ్చుతగ్గులు ఉంటాయి. ఈ ప్రభావం గుండె పనితీరుపై ఉంటుంది. హృదయ స్పందనల రేటు గణనీయంగా పెరుగుతుంది. పురుషుల్లో వాస్కులర్ నిరోధకతలో పెరుగుదల కనిపిస్తుంది. అయితే భూమిపైగల ఈ పరిశీలనలకు, అంతరిక్షంలో మరింత అధ్యయనం అవసరమని నివేదికలో పేర్కొన్నారు.

దీర్ఘకాల అంతరిక్ష ప్రయాణాలపై స్పేస్ రేడియేషన్ విస్తృత ప్రభావాన్ని చూపుతోంది. క్యాన్సర్ ప్రమాదాలు పొంచి ఉంటాయి. పునరుత్పత్తి కణజాలాల సున్నితత్వం వల్ల మహిళల్లో రేడియేషన్ ఎక్స్‌పోజర్ ఎక్కువగా ప్రభావం చూపుతుంది. ఫలితంగా క్యాన్సర్ ముప్పు మహిళా వ్యోమగాములకు పురుషుల కంటే ఎక్కువ.

గుండె ఆరోగ్యం..

మైక్రోగ్రావిటీలో శరీర ద్రవాలు తలవైపునకు ప్రసరిస్తాయి. ఈ ప్రభావం వల్ల ఎగువ శరీరంపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ ఒత్తిడి గుండె నాళాల పనితీరును మారుస్తుంది. ఈ కారణంగా మహిళలు పురుషుల కంటే కాస్త భిన్నమైన ప్రతిస్పందనలను అనుభవిస్తారు. ఉదాహరణకు భూమికి తిరిగి వచ్చినప్పుడు మహిళా వ్యోమగాముల్లో ఆర్థోస్టాటిక్ అసహనం(మైకం వల్ల సరిగ్గా నిలబడలేరు) కనిపిస్తుంది.

యుటిఐ ప్రమాదం.. పీరియడ్స్..

యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు అంతరిక్షంలో కూడా సంభవిస్తాయి. అయితే మహిళల్లో సర్వసాధారణంగా కనిపించే ఇవి యాంటీబయోటెక్స్‌తో విజయవంతంగా నయమయ్యాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.

అంతరిక్షంలో పీరియడ్స్ వస్తాయా? అని చాలామందికి అనుమానం ఉంటుంది. అయితే భూమి మీద ఉన్నట్లే అంతరిక్షంలో కూడా పీరియడ్స్ వస్తాయి. అయితే గురుత్వాకర్షణ లేకపోవడం వల్ల ఇవి ఎక్కువగా ప్రభావితం కావని అధ్యయనాలు, అనుభవాలు చెబుతున్నాయి.

పురుషులు, మహిళల ఇంద్రియ గ్రహణశక్తిలో మార్పులు కనిపిస్తున్నాయి. పురుషులు స్పేస్ మోషన్ సిక్‌నెస్‌కి ఎక్కువగా గురవుతున్నారు. ఈ గందరగోళాన్ని మహిళలు తరచూ అనుభవిస్తున్నారు.

స్పేస్ ఫ్లైట్-అసోసియేటెడ్ న్యూరో ఓక్యులర్ సిండ్రోమ్(ఎస్ఎఎన్ఎస్)

ఎస్ఎఎన్ఎస్ కళ్లు, మెదడుపై ప్రభావం చూపుతుంది. దృష్టిలో స్పష్టమైన మార్పు వస్తుంది. కంటి నిర్మాణాన్ని కూడా మార్చవచ్చు. మైక్రోగ్రావిటీ వల్ల తలవైపు శరీర ద్రవాలు ప్రవహించడం వల్ల ఇది సంభవిస్తుంది. ఇది ఆప్టిక్ నరాలపై ఒత్తిడిని కలిగిస్తుంది.

రోగనిరోధక శక్తి..

అంతరిక్ష ప్రయాణం రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వ్యోమగాములు అంటువ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. గాయాలు మానడం ఆలస్యమవుతుంది. పురుషులు, మహిళలు భిన్న హార్మోన్ కారకాలను కలిగిఉంటారు. దీనివల్ల రోగనిరోధక శక్తి ప్రతిస్పందనలు అంతరిక్షంలో విభిన్నంగా ఉండవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ఉదాహరణకు మహిళల్లో ఈస్ట్రోజెన్ రోగనిరోధక శక్తిని పెంచే హార్మోను. అంతరిక్షంలో ఈ హార్మోన్ల బ్యాలెన్స్‌లకు అంతరాయం ఏర్పడుతుంది. ఫలితంగా ఎక్కువకాలం అంతరిక్షంలో గడపడం వల్ల ఈ ప్రయోజనాన్ని వారు కోల్పోతారు.

పునరుత్పత్తి ఆరోగ్యం..

రేడియేషన్, మైక్రోగ్రావిటీ పునరుత్పత్తి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. స్పేస్ రేడియేషన్ అండాశయం, స్పెర్మ్ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. అయితే పునరుత్పత్తి ఆరోగ్యంపై పూర్తిస్థాయి అధ్యయనాలు ఇంకా నిర్వహించబడలేదు.

తాజాగా దీపావళి సందర్భంగా అమెరికా వైట్‌హౌస్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అంతరిక్ష కేంద్రం నుండి సునీత మాట్లాడారు. అమెరికన్లకు దీపావళి శుభాకాంక్షలు చెప్పారు. అంతకుముందు కొన్ని రోజుల ముందే, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తాను ఓటు హక్కు వినియోగించుకుంటానని కూడా ప్రకటించారు. చుట్టూ ఇన్ని ప్రతికూలతలు ఉన్నా, రోజురోజుకూ ఆరోగ్యం దెబ్బతింటున్నా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసం ఆమె ప్రతి మాటలో ధ్వనించింది.

అసలు కారణం ఇది..

వ్యోమగాములు సునీత, బారీబుచ్ బయల్దేరే బోయింగ్ స్టార్‌లైనర్ గాల్లోకి లేవడానికి ముందే దాని ప్రొపల్షన్ సంబంధిత పైపులలో లీకేజీ కనిపించింది. అయితే అది చిన్నదే అని బోయింగ్ సంస్థ, నాసా ప్రయోగాన్ని కొనసాగించాయి. కానీ మరుసటి రోజు బోయింగ్ అంతరిక్ష కేంద్రానికి చేరుకోగానే స్టార్‌లైనర్‌లో నాలుగు లీకేజీలు కనిపించాయి. ఐదు థ్రస్టర్లు విఫలమయ్యాయని గుర్తించారు. మరమ్మతులు చేసి, వాటిని పునరుద్ధరించినా ఆ ఇద్దరు వ్యోమగాములు భూమ్మీదకి రావడానికి 8 నెలల సమయం పడుతుందని చెబుతున్నారు.

రోదసీలో ఎక్కువ కాలం వున్న వాళ్లు..

అనుకున్న దానికన్నా ఎక్కువ సమయం అంతరిక్షంలో గడపాల్సి రావడం అప్పుడప్పుడూ జరుగుతూనే ఉంటుంది. ఇప్పటివరకు అంతరిక్షంలో ఎక్కువ కాలం గడిపిన రికార్డు రష్యాకు చెందిన వాలెరి పాలియకోవ్ పేరిట ఉంది. పాలియకోవ్ 1990లలో మిర్ అంతరిక్ష కేంద్రంలో 437 రోజులు గడిపారు. దీన్ని బట్టి చూస్తే... వ్యోమగాములు ఎక్కువ రోజులు అంతరిక్షంలో గడపడం పెద్ద సమస్యేమీ కాదని అంతరిక్ష నిపుణుల అభిప్రాయపడుతున్నారు. ఇక సునీతా విలియమ్స్ అయితే, ఒకసారి 195 రోజులు, మరోసారి 127 రోజులు అంతరిక్షంలో ఉన్నారు. కాబట్టి దీర్ఘకాలం స్పేస్‌లో ఉండటం ఆమెకు అంత ఇబ్బంది కాదు' అని ప్లానెటరీ సొసైటీ ఇండియా వ్యవస్థాపక కార్యదర్శి, డైరెక్టర్ ఎన్.శ్రీ రఘునందన్ కుమార్ అంటున్నారు.

పుష్ప, శ్రీవల్లి న్యూ పోస్టర్

అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కుతున్న 'పుష్ప-2' నుండి కొత్త పోస్టర్ విడుదలైంది. దీపావళి పండగ సందర్భంగా రష్మిక, అల్లు అర్జున్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదలచేశారు. డిసెంబర్ 5న ఈ మూవీ విడుదలకానుంది. ఈ మూవీని ఆరు భాషల్లో కలిపి 11,500 స్క్రీన్స్‌లో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఓవర్సీస్‌లో 5వేల స్క్రీన్స్, భారత్‌లో 6500 స్క్రీన్స్‌లో విడుదల చేయనున్నారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, ఒడియా భాషలో ఒకేసారి విడుదలవుతోంది.

తుది షెడ్యూల్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం'

వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం'. తుది షెడ్యూల్ కొనసాగుతోంది. డబ్బింగ్ పనులు కూడా ప్రారంభించామని మేకర్లు ప్రకటించారు. సంక్రాంతి బరిలో నిలిచిన ఈ సినిమా మిగతా పనులు కూడా త్వరగా పూర్తిచేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దిల్‌రాజు నిర్మాత. సంక్రాంతికి విడుదల చేస్తామని గతంలోనే ఆయన ప్రకటించారు. రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న 'గేమ్ ఛేంజర్' మూవీ కూడా సంక్రాంతి బరిలో నిలిచిన విషయం తెలిసిందే. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో వెంకటేష్ హీరోగానూ, ఆయన భార్యగా ఐశ్వర్యా రాజేష్, ప్రియురాలిగా మీనాక్షి చౌదరి నటించారు. భీమ్స్ సంగీతాన్ని అందించారు.

బాలీవుడ్‌లోనే పోటీ ఎక్కువ : రెజీనా

'దక్షిణాది నుంచి సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఎంతోమంది భాషాపరమైన సమస్యలు ఎదుర్కొన్న వారే. భాష విషయంలో స్పష్టంగా లేకపోతే..తమ ప్రాజెక్టుల్లోకి తీసుకోవడానికి ఆసక్తి చూపించరు. దక్షిణాదిలో అలా ఉండదు. హిందీ సినిమాల్లో నటించాలని నిర్ణయించుకున్నప్పుడు..ముంబయిలోనే ఉండాలనీ, మీటింగ్స్‌లో పాల్గొనాలని చెప్పేవారు. పెద్దగా నచ్చకపోయినప్పటికీ అదే ఇక్కడ ముఖ్యమని అర్థమైంది. నాకోసం ఒక టీమ్ ఉంటుంది. అవకాశాల విషయంలో వాళ్లు నాకు సాయం చేస్తారు. నేను కేవలం ఆడిషన్లలో పాల్గొంటా' అని చెప్పారు హీరోయిన్ రెజీనా. 2019లో విడుదలైన 'ఏక్ లడ్కీ కో దేఖా తో ఐసా లగా'తో బాలీవుడ్‌లోకి ఆమె అడుగు పెట్టారు. ప్రస్తుతం ఆమె దక్షిణాదితోపాటు హిందీలోనూ పలు చిత్రాలు చేస్తున్నారు. తాజాగా మీడియాతో మాట్లాడిన రెజీనా బాలీవుడ్ గురించి పై వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్‌లో అడుగుపెట్టే నటీనటులకు ఎదురయ్యే సవాళ్ల గురించి మాట్లాడారు.

15న 'కుబేర' టీజర్

ధనుష్, నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న 'కుబేర' చిత్రం నుండి కొత్త అప్‌డేట్ ఒకటి బయటికి వచ్చింది. తాజా సమాచారం ప్రకారం ఈనెల 15న ఈ సినిమా టీజర్ విడుదల చేయనున్నారు. ఈ మేరకు చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమాని శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో, సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో ఇదివరకెన్నడూ చేయని ఓ సరికొత్తపాత్రలో ధనుష్ కనిపించనున్నారు. బాలీవుడ్ నటుడు జిమ్‌సర్భ్ కీలకపాత్రలో నటిస్తోన్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

ఆస్పత్రిలో చారుహాసన్

కమల్‌హాసన్ సోదరుడు, సీనియర్ నటుడు, దర్శకుడు చారుహాసన్ (93) అస్వస్థతకు గురయ్యారు. గురువారం రాత్రి ఆయన అనారోగ్యానికి గురవడంతో కుటుంబసభ్యులు చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. ఈ విషయాన్ని ఆయన కుమార్తె, నటి సుహాసిని మణిరత్నం సామాజిక మాధ్యమాల్లో వెల్లడించారు. 'దీపావళికి ముందు మా తండ్రి అస్వస్థతకు గురయ్యారు. మా పండుగ ఎమర్జెన్సీ వార్డులో గడిచిపోయింది. ప్రస్తుతం ఆయన సర్జరీకి సిద్ధమవుతున్నారు' అని ఆమె తెలిపారు. చారుహాసన్ తమిళంతో పాటు పలు తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ చిత్రాల్లో నటించారు. కన్నడ హిట్ మూవీ 'తబరన కథ' సినిమాకు గానూ ఉత్తమ నటుడిగా ఆయన జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ ఏడాది ఆరంభంలో విడుదలైన 'హర' అనే తమిళ చిత్రంలో కన్పించారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు సుహాసిని, సుభాషిణి, నందిని ఉన్నారు.

తిప్పేసిన స్పిన్నర్లు

తొలి రోజే 14 వికెట్లు పతనం • జడేజాకు ఐదు వికెట్లు

న్యూజిలాండ్ 235/10, భారత్ 86/4

జడేజా(5/65)

వాంఖడేలో తొలి రోజు నుంచే స్పిన్ మాయ మొదలైంది. ఇటు రవీంద్ర జడేజా (5/65), వాషింగ్టన్ సుందర్ (4/81).. అటు అజాజ్ పటేల్ (2/33) మ్యాజిక్‌తో మెరవటంతో మూడో టెస్టు తొలి రోజు ఆటలోనే ఏకంగా 14 వికెట్లు కుప్పకూలాయి. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 235 పరుగులకు ఆలౌట్ కాగా.. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 86 పరుగులకు 4వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

ముంబయి : స్పిన్ మాయకు బ్యాటర్లు విలవిల్లాడారు. వాంఖడే ఎర్రమట్టి పిచ్‌పై తొలి రోజు ఆటలోనే స్పిన్నర్లు వికెట్లు కూల్చడంలో సఫలమయ్యారు. భారత స్పిన్ ద్వయం రవీంద్ర జడేజా (5/65), వాషింగ్టన్ సుందర్ (4/81) మాయ చేయగా న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 235 పరుగులకే చేతులెత్తేసింది. డార్లీ మిచెల్ (82, 129 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), విల్ యంగ్ (71, 138 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో కదం తొక్కారు. యువ బ్యాటర్లు యశస్వి జైస్వాల్ (30, 52 బంతుల్లో 4 ఫోర్లు), శుభ్‌మన్ గిల్ (31 నాటౌట్, 38 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 19 ఓవర్లలో 86 పరుగులకు 4వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. విరాట్ కోహ్లి (4), మహ్మద్ సిరాజ్ (0), రోహిత్ శర్మ (18) నిరాశపరిచారు. న్యూజిలాండ్ స్పిన్నర్ అజాజ్ పటేల్ (2/33) రెండు వికెట్లతో మెరిశాడు. తొలి రోజు ఆట ముగిసేసరికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో మరో 149 పరుగుల వెనుకంజలో నిలిచింది.

మిచెల్, యంగ్ జోరు...

టాస్ నెగ్గిన న్యూజిలాండ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ ఆ జట్టుకు ఆశించిన ఆరంభం దక్కలేదు. డెవాన్ కాన్వే (4) ఆరంభంలోనే నిష్క్రమించాడు. విల్ యంగ్ (71), టామ్ లాథమ్ (28) రెండో వికెట్‌కు మంచి భాగస్వామ్యం నమోదు చేశారు. రచిన్ రవీంద్ర (5)ను సుందర్ అవుట్ చేసినా.. విల్ యంగ్, డార్లీ మిచెల్ (82) జోడీ భారత బౌలర్లను విసిగించింది. అర్ధ సెంచరీలు బాదిన యంగ్, మిచెల్ న్యూజిలాండ్‌ను భారీ స్కోరు దిశగా నడిపించారు. కానీ రెండు సార్లు ఒకే ఓవర్లో రెండేసి వికెట్లు పడగొట్టిన రవీంద్ర జడేజా.. కివీస్ ఇన్నింగ్స్‌ను శాసించాడు. ఈ ఇద్దరు మినహా కివీస్ నుంచి ఎవరూ భారత బౌలర్లను ఎదుర్కొలేక పోయారు. 65.4 ఓవర్లలో న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో ఆలౌట్ అయ్యింది.

ఆ ఇద్దరు మెరిసినా...

తొలి రోజు 19 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన భారత్ ఆఖర్లో ఇక్కట్లో పడింది. రోహిత్ శర్మ (18, 18 బంతుల్లో 3 ఫోర్లు) దూకుడుగా ఆడుతూ వికెట్ కోల్పోయినా.. యువ బ్యాటర్లు యశస్వి జైస్వాల్ (30), శుభ్‌మన్ గిల్ (31 నాటౌట్) రెండో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నిర్మించారు. మరో రెండు ఓవర్లలో తొలి రోజు ఆట ముగియనుండగా.. భారత్ ఏకంగా మూడు వికెట్లు చేజార్చుకుంది. యశస్వి జైస్వాల్‌ను అజాజ్ పటేల్ అవుట్ చేయగా.. అదే ఓవర్లో నైట్‌వాచ్‌మన్‌గా వచ్చిన మహ్మద్ సిరాజ్ (0) సైతం నిష్క్రమించాడు. విరాట్ కోహ్లి (4) లేని పరుగు కోసం ప్రయత్నించి చేజేతులా రనౌట్ అయ్యాడు. వికెట్ నష్టానికి 78పరుగులతో పటిష్టంగా ఉన్న టీమిండియా.. చివర్లో వరుసగా మూడు వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో పడింది. గిల్‌కు తోడుగా రిషబ్ పంత్ (1 నాటౌట్) క్రీజులో ఉన్నాడు. న్యూజిలాండ్ బౌలర్లలో అజాజ్ పటేల్ (2/33) రెండు వికెట్లు ఖాతాలో వేసుకోగా.. మాట్ హెన్రీ (1/15) ఓ వికెట్ పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ మరో 149 పరుగుల వెనుకంజలో ఉంది.

స్కోరు వివరాలు..

న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ : టామ్ లేథమ్ (బి) వాషింగ్టన్ సుందర్ 28, డెవాన్ కాన్వే (ఎల్బీ) ఆకాశ్ దీప్ 4, విల్ యంగ్ (సి) రోహిత్ (బి) జడేజా 71, రచిన్ రవీంద్ర (బి) వాషింగ్టన్ సుందర్ 5, డార్లీ మిచెల్ (సి) రోహిత్ (బి) వాషింగ్టన్ 82, టామ్ బ్లండెల్ (బి) జడేజా 0, గ్లెన్ ఫిలిప్స్ (బి) జడేజా 17, ఇశ్ సోధి (ఎల్బీ) జడేజా 7, మాట్ హెన్రీ (బి) జడేజా 0, అజాజ్ పటేల్ (ఎల్బీ) వాషింగ్టన్ 7, విలియం ఓరౌర్క్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 13, మొత్తం : (65.4 ఓవర్లలో ఆలౌట్) 235. **వికెట్ల పతనం :** 1-15, 2-59, 3-72, 4-159, 5-159, 6-187, 7-210, 8-210, 9-228, 10-235. **బౌలింగ్ :** మహ్మద్ సిరాజ్ 6-0-16-0, ఆకాశ్ దీప్ 5-0-22-1, రవిచంద్రన్ అశ్విన్ 14-0-47-0, వాషింగ్టన్ సుందర్ 18.4-2-81-4, రవీంద్ర జడేజా 22-1-65-5.

భారత్ తొలి ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ (బి) అజాజ్ 30, రోహిత్ శర్మ (సి) లేథమ్ (బి) హెన్రీ 18, శుభ్‌మన్ గిల్ నాటౌట్ 31, మహ్మద్ సిరాజ్ (ఎల్బీ) అజాజ్ 0, విరాట్ కోహ్లి (రనౌట్) 4, రిషబ్ పంత్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 2, మొత్తం : (19 ఓవర్లలో 4 వికెట్లకు) 86. **వికెట్ల పతనం :** 1-25, 2-78, 3-78, 4-84. **బౌలింగ్ :** మాట్ హెన్రీ 5-1-15-1, విలియం ఓరౌర్క్ 2-1-5-0, అజాజ్ పటేల్ 7-1-33-2, గ్లెన ఫిలిప్స్ 4-0-25-0, రచిన్ రవీంద్ర 1-0-8-0.

మురిసిన యు ముంబా

39-37తో జైపూర్‌పై గెలుపు

హైదరాబాద్: మాజీ చాంపియన్ల పోరులో యు ముంబా పైచేయి సాధించింది. 39-37తో జైపూర్ పింక్ పాంథర్స్‌పై రెండు పాయింట్ల తేడాతో యు ముంబా మెరుపు విజయం సాధించింది. గురువారం గచ్చిబౌలిలోని జిఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్ లీగ్ దశ మ్యాచ్‌లో యు ముంబా రెయిడర్ అజిత్ చౌహాన్ (14 పాయింట్లు) సూపర్ టెన్ షోతో అదరగొట్టడంతో ఆ జట్టు పీకెఎల్ 11వ సీజన్లో రెండో విజయం సాధించింది. జైపూర్ పింక్ పాంథర్స్ తరఫున నీరజ్ నర్వాల్ (12 పాయింట్లు) సూపర్ టెన్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. జైపూర్ పింక్ పాంథర్స్‌కు ఐదు మ్యాచుల్లో ఇది రెండో ఓటమి. మరో మ్యాచ్‌లో దబంగ్ ఢిల్లీపై పట్నా పైరేట్స్ 44-30తో ఏకపక్ష విజయం సాధించింది. దేవాంక్ (12 పాయింట్లు), అయాన్ (12 పాయింట్లు) కూతలో అదరగొట్టారు. 14 పాయింట్ల తేడాతో పట్నా పైరేట్స్ తిరుగులేని విజయం నమోదు చేసింది. ప్రొ కబడ్డీ లీగ్‌లో నేడు బెంగళూర్ బుల్స్‌తో తెలుగు టైటాన్స్ తలపడనుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68